f t i /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

అమరావతి | ఆదివారం • 12-2-2023 • సంపుటి:7 • సంచిక:38 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

మాఘమాసం, ఆదివారం, తిథి: సప్తమి, ఉ.9.46 నుంచి రేపు ఉ.9.46 వరకు, నక్షత్రం: స్వాతి, ఉ.1.40 నుంచి రేపు ఉ.2.27 వరకు, వర్జ్యం: ఉ.8.05-9.42 వరకు, దుర్ముహూర్తం: మ.12.07-12.53 వరకు, రాహుకాలం: సా.4.47-6.12 వరకు



## భూకంప విధ్వంసం..

రెండు దేశాల్లో 25 వేలకు పైగా మృతి

ముమ్మరంగా కొనసాగుతున్న సహాయక చర్యలు

శిథిలాల్లో భారతీయుడి మృతదేహం లభ్యం

2

## అంగారకుడిపై నీటి ఆనవాళ్లు..

క్యూరియాసిటీ రోవర్ అద్భుత ఆవిష్కరణ..

2



# మీరే తేల్చుకోండి..?



ఎప్పుడైనా ముందస్తు రావొచ్చు

నేతలంతా సిద్ధంగా వుండాలి

టికెట్ ఎవరికిచ్చినా గెలవాల్సిందే

అధిష్టానాన్ని ధిక్కరిస్తే ఊరుకోం

పార్టీ నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం

### చంద్రబాబు అంచనా

**ఈ ఏడాది ఏప్రిల్, మేలోకానీ, లేదంటే నవంబరు, డిసెంబరులోకానీ ముందస్తు ఎన్నికలు జరిగే అవకాశం ఉందని చంద్రబాబునాయుడు అంచనా వేస్తున్నారు. తాను ఏ నెలలో జరుగుతాయో కూడా చెప్పానని, దాన్నిబట్టి ప్రభుత్వం ఎంత సంసిద్ధంగా ఉందో అర్థం చేసుకోవచ్చని, టీడీపీ శ్రేణులు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ప్రధానంగా మూడు అంశాలు ముందస్తుకు కారణమవుతాయనేది చంద్రబాబునాయుడి అంచనా. వివేకానందరెడ్డి హత్య కేసు, రాష్ట్రానికి అప్పులు పెరగడం, ఆర్థిక పరిస్థితి దిగజారడంవల్లే ముందస్తు వస్తుందని చెబుతున్నారు.**

### శ్రేణులు సిద్ధంగా వుండాలి..

ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఎదుర్కొనేందుకు శ్రేణులను సిద్ధం చేసేలా ఈనెల 21వ తేదీ నుంచి 5 రోజులపాటు పోల్ మేనేజ్ మెంట్ పై కీలక సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో ముందస్తు ఎన్నికల అంశాన్ని పార్టీ సీనియర్ నేతలతో చంద్రబాబు చర్చించారు. ముందస్తు ఎన్నికలకు దారితీసే పరిణామాలను విశ్లేషించారు.

**అమరావతి, ఫిబ్రవరి 11 (మనం న్యూస్):** వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయాలనే పట్టుదలతో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఉన్నారు. ముందస్తు ఎన్నికలు జరిగే అవకాశం ఉందని పార్టీ నాయకులను, కార్యకర్తలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. చేసిన అప్పులు తీర్చే మార్గం కనపడక పోవడంతో ముఖ్యమంత్రి ఏ క్షణంలోనైనా ముందస్తుకు వెళ్లవచ్చని చంద్రబాబు అభిప్రాయపడుతున్నారు. బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ పేరుతో జిల్లాల పర్యటనలకు వెళ్లిన సమయంలోనే ముందస్తు ఎన్నికలను ఎదుర్కోవడానికి శ్రేణులను సిద్ధంగా ఉండాలంటూ హెచ్చరించేవారు.

**ఎంత సీనియర్ అయినా సరే..**

సాధారణ ఎన్నికలు వచ్చేలోగా వివేకానందరెడ్డి హత్యకేసులో నిందితులెవరనేది తేలుతుందని, మార్చి తర్వాత కేంద్ర ప్రభుత్వం కొత్త అప్పులకు అంగీకారం తెలిపితే రెండు నెలల సమయంలోనే ముందస్తు ఎన్నికలకు వెళ్లాలనే యోచనలో జగన్ ఉన్నారని చంద్రబాబు విశ్లేషించారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని, టికెట్లతో సంబంధం లేకుండా ఎవరికి టికెటిచ్చినా పార్టీ కోసమే పనిచేయాలని ..మిగతా 2లో



## తుర్కియే లాంటి విపత్తుల వేళ.. ఫిజియో ఓ ఆశాకిరణం

ప్రధాని నరేంద్ర మోదీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** తుర్కియే, సిరియా భూప్రళయం వంటి విపత్తులు సంభవించిన వేళ.. బాధితులు కొత్త జీవితాన్ని తిరిగి ప్రారంభించడంలో ఫిజియోథెరపిస్టుల పాత్ర కీలకమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అలాంటి క్లిష్ట సమయాల్లో ఫిజియోలు ఆశాకిరణంగా మారుతారని తెలిపారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపిస్ట్ జాతీయ సదస్సులో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఈ జాతీయ సదస్సులో ప్రధాని మోదీ వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ..మిగతా 2లో



## జమ్మూలో భారీగా లిథియం నిల్వలు..

మన భవిష్యత్ మార్చేస్తుందా?

**శ్రీనగర్, ఫిబ్రవరి 11:** జమ్మూ కాశ్మీర్ రియాసి జిల్లాలో చాలా విలువైన లిథియం ఖనిజం భారీ నిల్వలు ఉన్నట్లు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా గుర్తించింది. ఏకంగా 60 లక్షల టన్నుల ఖనిజం ఉన్నట్లు తెలిపింది. ప్రస్తుతం ఈ లిథియం భారతదేశ భవితను మార్చబోతుందా..? అంటే ఔననే సమాధానం వస్తుంది. కాస్మిక్ మెటల్‌గా పేరొందిన లిథియంకు ప్రస్తుతం మార్కెట్‌లో భారీగా డిమాండ్ ఉంది. రాబోయే కాలం ఎలక్ట్రానిక్స్, ఈవీ రంగంలో లిథియం బ్యాటరీల వినియోగం పెరగనుంది. ఈ నేపథ్యంలో భారత్‌లో భారీగా లిథియం నిల్వలు బయటపడటం శుభసూచకంగా కనిపిస్తోంది. కర్ణాటక మాండ్యా జిల్లాలో 1600 టన్నుల లిథియం నిల్వలు ఉన్నప్పటికీ.. ఇది వాణిజ్యపరంగా అంత లాభదాయకంగా లేదు. ప్రస్తుతం ప్రపంచంలో ఆస్ట్రేలియా, చిలీ, చైనా దేశాలు అతిపెద్ద లిథియం ఉత్పత్తి, ఎగుమతిదారులుగా ఉన్నాయి. ప్రపంచానికి కావాల్సిన మెజారిటీ లిథియాన్ని ఈ మూడు దేశాలు సప్లై చేస్తున్నాయి.

**అసలేంటీ లిథియం.. ఎలా ఏర్పడుతుంది..?**

ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉన్న ఖనిజాల్లో లిథియం ఒకటి. దీన్ని మొదటిసారిగా 1817లో జోహాన్ ఆగస్ట్ ఆర్ఫ్వెడ్సన్‌చే కనుకొనబడింది. లిథియం ..మిగతా 2లో



## దేశంలో వాక్ స్వాతంత్ర్యం లేదు..

బీజేపీపై ఖర్గే మండిపాటు

**రాంచీ, ఫిబ్రవరి 11:** కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శనివారం మండిపడ్డారు. దేశంలో వాక్ స్వాతంత్ర్యం లేదని ఆరోపించారు. జార్ఖండ్‌లోని సాహెబ్ గంజ్ జిల్లాలో జరిగిన ర్యాలీలో ప్రసంగిస్తూ.. పార్లమెంటులో తన ప్రసంగంలోని కొన్ని భాగాలను తొలగించారని పేర్కొంటూ ఖర్గే ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు లోపల కానీ, బయట కానీ వాక్ స్వాతంత్ర్యం లేదని.. మాట్లాడే ధైర్యం ఉన్న వారిని కటకటాల వెనక్కి నెట్టారని ఆయన ఆరోపించారు.. ..మిగతా 2లో

# వివాదాల జోలికెళ్లను..



రాజధానిపై వెంకయ్య పరోక్ష వ్యాఖ్యలు

**అమరావతి, ఫిబ్రవరి 11 (మనం న్యూస్):** ఏపీలో రాజధాని ఏదన్న దానిపై వివాదాలు ముసురుకుంటున్న వేళ.. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఇవాళ దీనిపై కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో పర్యటిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు.. ఎస్.ఆర్.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల 43వ వార్షికోత్సవంలో పాల్గొన్నారు. అక్కడ విద్యార్థులు ఏపీ రాజధానిపై తనను అడిగిన ప్రశ్నకు ఆయన చాలా లౌక్యంగా సమాధానం ..మిగతా 2లో

# గెలిస్తే ఎంత.. ఓడిపోతే ఎంత..



నేను ఓడిపోతే కొంప ఏమీ మునిగిపోదు..!

మంత్రి ధర్మాన ప్రసాదరావు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 11 (మనం న్యూస్):** ఎన్నికల్లో గెలుపు, ఓటముల పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు మంత్రి ధర్మాన ప్రసాదరావు. శ్రీకాకుళం పట్టణానికి చెందిన యువనేతలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ధర్మాన ప్రసాదరావు.. సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. ధర్మాన ప్రసాద్ ఓడిపోతే కొంప ఏమీ మునిగిపోదు గెలిస్తే ఎంత..? ఓడిపోతే ఎంత..? అంటూ హాట్ కామెంట్లు చేశారు.. సమాజంలో ప్రభుత్వం వలన వస్తున్న మార్పులను యువకులు ..మిగతా 2లో



## భారత్ ముస్లింలకు మొదటి మాతృభూమి..

మోదీ, మోహన్ భగవత్ లాగే మాకు హక్కుంది

జమాతే చీఫ్ మహమూద్ మదానీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ లాగే భారతదేశం తమకు చెందినదని జమియత్-ఉలమా-ఇ-హింద్ అధ్యక్షుడు మహమూద్ మదానీ అన్నారు. ఢిల్లీలో ప్రారంభమైన జమియత్ ఉలామా-ఇ-హింద్ ప్రారంభోత్సవ ప్లీనరీ సమావేశంలో మౌలానా మదానీ ఈ వ్యాఖ్యలు చేశారు. మోదీ, భగవత్‌లకు ఈ దేశంపై ఎంత హక్కు ఉందో ..మిగతా 2లో

# జీవితకాల స్వప్నం జగన్‌తో సాకారం

1998 డీఎస్సీ అభ్యర్థుల జీవితాల్లో వెలుగులు : ఎంపీ విజయసాయి రెడ్డి

**విజయవాడ, ఫిబ్రవరి 11, మనం బ్యూరో:** పాతికేళ్లుగా ఉద్యోగం కోసం నిరీక్షిస్తున్న 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శుభవార్త అందించారని రాజ్యసభ సభ్యులు, వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా శనివారం పలు అంశాలు వెల్లడించారు. ముఖ్యమంత్రి నిర్ణయంతో 4534 మంది అభ్యర్థులకు ఉద్యోగాలు రావడంతో వారి కుటుంబాల్లో వెలుగులు నిండాయి. వారంతా టీచర్లుగా రాణించాలని ఉత్తమ విద్యార్థులను తయారు చేయాలని కోరు



కుంటున్నానన్నారు. సీఎం జగన్ చెప్పారంటే చేస్తారంతే ఈ విషయం రాష్ట్రంలో ఏ ఇంటి తలుపు తట్టి అడిగినా చెబుతారని ..మిగతా 2లో

# ఎంపీ మాగుంట కుమారుడికి 10 రోజుల ఈడీ కస్టడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన ఢిల్లీ మద్యం కుంభకోణం మనీ లాండరింగ్ కేసులో అరెస్టు చేసిన ఒంగోలు వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి కుమారుడు మాగుంట రాఘవకు రౌస్ అవెన్యూ కోర్టు కస్టడీ విధించింది. ఈడీ కోరిన 10 రోజుల కస్టడీకి కోర్టు అనుమతిచ్చింది. సౌత్ గ్రూప్ తరఫున చెల్లించిన రూ.100 కోట్ల ముడుపుల వ్యవహారంలో రాఘవ పాత్ర ఉందని, ఇప్పటికే ఈ కేసులో అరెస్ట్ అయిన నిందితులతో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఈడీ వాదనలు వినిపించింది. కేసు దర్యాప్తు పురోగతిలో ఉందని.. తదుపరి విచారణ కోసం రాఘవను కస్టడీకి ఇవ్వాలని కోరింది. ఈడీ వాదనలను పరిగణనలోకి తీసుకు



న్న రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు 10 రోజుల ఈడీ కస్టడీకి అనుమతిచ్చింది. మాగుంట రాఘవకు తయారీ, హోల్‌సేల్ వ్యాపారం, 2 రిటైల్ జోన్స్ కూడా ఉన్నాయని విచారణ సందర్భంగా ఈడీ కోర్టుకు వివరించింది. రూ.వంద కోట్ల ముడుపుల్లో రాఘవ కీలకంగా ..మిగతా 2లో



## కోడి గుడ్డును పెట్టగలదు.. కోడిని పెట్టలేదుగా?

మంత్రి అమర్నాథ్ ఆసక్తికర వ్యాఖ్యలు

2



## శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఘనంగా ధ్వజారోహణం

భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశాం

దేవస్థానం చైర్మన్ చక్రపాణిరెడ్డి

2



2

## విద్యే ప్రాధాన్యం

ప్రభుత్వ పాఠశాలలను ప్రపంచంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దుతాం..

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్

### మంచిమాట

ప్రతి అనుభవం జీవితంలో ఎక్కడో ఒకచోట ఉపయోగ పడుతుంది. ఎందుకంటే, ఏ అనుభవం సులువుగా రాదు, అనుభవిస్తే తప్ప..

శుభోదయం



# సమస్యలు వింటూ... నేనున్నానని భరోసా ఇస్తూ...

200 కిలోమీటర్లు పూర్తిచేసుకున్న లోకేశ్ పాదయాత్ర

కత్తెరపల్లి జంక్షన్‌లో శిలాఫలకం ఆవిష్కరణ

వివిధ వర్గాలతో భేటీ

అభివృద్ధికి తమ వద్ద పక్కా ప్రణాళిక ఉందని వెల్లడి

**అమరావతి, ఫిబ్రవరి 11 (మనం న్యూస్):** టీడీపీ యువనేత నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర శనివారం సాయంత్రం నాటికి ..మిగతా 2లో

# జనసేనతో కలిసే ఎన్నికలకు వెళ్తాం

అధికారమిస్తే ఐదేళ్లలో రాజధాని కట్టి చూపిస్తాం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

**అమరావతి, ఫిబ్రవరి 11 (మనం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో పొత్తులపై అప్పుడే చర్చ హాట్ హాట్‌గా సాగుతోంది.. ఇప్పటికే పొత్తులో ఉన్న బీజేపీ, జనసేన.. కలిసి నడవాలని భావిస్తున్నాయి.. అయితే, ఇదే సమయంలో టీడీపీ పొత్తు విషయంపై మాత్రం ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. ఈ విషయంలో.. జనసేన స్టాండ్ ఒకలా ఉంటే.. బీజేపీ స్టెప్పు మరోలా కనిపిస్తోంది.. ఈ సమయంలో పొత్తుల విషయంలో మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు. రాజమండ్రిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల



లో పోటీ చేస్తున్నాం.. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే అంశం ఆలోచిస్తున్నాం అన్నారు. ఇక, జనసేనతోనే బీజేపీ పొత్తులో ఉంది.. జనసేనతో కలిసే ఎన్నికలకు వెళ్తామని ప్రకటించారు సోము వీర్రాజు.. ఇక, ముందు నుంచి చెబుతున్నాం.. కుటుంబ పార్టీలకు బీజేపీ ..మిగతా 2లో

# భూకంప విధ్వంసం..

అంకారా, ఫిబ్రవరి 11: తుర్కియే, సిరియాల్లో భూకంపం మిగిల్చిన విధ్వంసం అంతాఇంతా కాదు! రెండు దేశాల్లో కలిపి ఇప్పటికే దాదాపు 25 వేలకుపైగా పౌరులు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు.. శిథిలాల కుప్పలనుంచి మృతదేహాలు బయటపడుతూనే ఉన్నాయి. తాజాగా తుర్కియేలోని మాలత్య నగరంలో భూకంప ప్రభావిత ప్రాంతంనుంచి ఓ భారతీయుడి మృతదేహాన్ని వెలికితీశారు. తుర్కియేలోని భారత రాయబార కార్యాలయం ఈ విషయాన్ని ధ్రువీకరించింది. మృతుడిని ఉత్తరాఖండ్‌కి చెందిన విజయ్ కుమార్‌గా గుర్తించింది. ఆయనో వ్యాపారవేత్త అని, బిజినెస్ ట్రిప్ మీద మాలత్యకు వచ్చినట్లు తెలిపింది. భూకంప ఘటన నాటి నుంచి ఆచూకీ లేకుండా పోయారని, తాజాగా ఇక్కడి ఓ హోటల్ శిథిలాల్లో ఆయన మృతదేహం బయటపడినట్లు వెల్లడించింది. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ.. భౌతికకాయాన్ని వీలైనంత త్వరగా భారత్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది. ఇదిలా ఉండగా. ఫిబ్రవరి 6న సంభవించిన భూకంపం తుర్కియే, సిరియాలను కుదిపేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. అయితే, ఇప్పటికే 5 రోజులు దాటడంతో శిథిలాల కింది చిక్కుకుపోయినవారిలో ఎంతమంది ప్రాణాలతో ఉన్నారో తెలియని పరిస్థితి. అతిశీతల వాతావరణ పరిస్థితులు ఉండటంతో ఆశలు సన్నగిల్లిపోతున్నాయి. మరోవైపు ఈ రెండు దేశాలకు భారత్ సహా ప్రపంచ దేశాలు తమ ఆపన్నహస్తం అందిస్తున్నాయి.

# అంగారకుడిపై నీటి ఆనవాళ్లు..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: సౌరవ్యవస్థలో భూమి తరువాత మానవుడు నివసించే అవకాశాలున్న గ్రహంగా అంగారకుడిని భావిస్తున్నారు. ఇప్పటికే అక్కడ పరిశోధనలు చేయడానికి నాసాతో పాటు మరికొన్ని దేశాల స్పేస్ ఏజెన్సీలు అరుణగ్రహంపై రోవర్లను పంపించాయి. వీటిలో గ్రహ ఉపరితలం, నీటి ఆనవాళ్ల గురించి పరిశోధనలు జరుపుతున్నాయి. ఇప్పటికే పలు అధ్యయనాలు మార్స్‌పై ఒకప్పుడు విస్తారంగా నీరు ఉండేదని తేలింది. అయితే తాజాగా నాసాకు చెందిన క్యూరియాసిటీ రోవర్ మరో అద్భుత ఆవిష్కరణ చేసింది. ఒకప్పుడు అంగారకుడిపై సరస్సులు ఉండేవనే ఆధారాలను కనుగొంది. క్యూరియాసిటీ అలల వంటి రాతి నమూనాలను కనుగొంది. ప్రస్తుతం క్యూరియాసిటీ రోవర్ అంగారకుడిపై గేల్ బిలంలో ఉన్న మౌంట్ షార్ప్ ప్రాంతంలో ఉంది. ఇక్కడే మిలియన్ సంవత్సరా క్రితం సరస్సు ఉండేదని అందుకు అధారంగా కాలక్రమేణా సరస్సు మిగిల్చిన గ్రానైట్ ఆలల అల్లికలను కనుగొంది. నాసా దాదాపుగా దశాబ్దం కింద క్యూరియాసిటీ రోవర్‌ను పంపింది. రెండేళ్ల క్రితం పర్సువరెన్స్ అనే మరో రోవర్‌ను విజయవంతంగా మార్స్ పైకి చేర్చింది నాసా. ఒకప్పుడు నదులు, సముద్రాలతో అంగారక గ్రహం, భూమిని పోలి ఉండేది. ఇప్పటికే అక్కడ ధృవాల వద్ద గడ్డకట్టిన స్థితిలో నీరు ఉందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అయితే భూమితో పోలిస్తే అంగారకుడి పరిమాణం చిన్నగా ఉండటంతో పాటు శక్తివంతమైన అయస్కాంత క్షేత్రం లేకపోవడం వల్ల సూర్యుడి నుంచి వచ్చే రేడియేషన్ కారణంగా నీరు అంతరించిపోయినట్లు శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అంగారకుడి అంతర్భాగంలో కోర్ కాలక్రమంలో మాగ్నిటిక్ ఫీల్డ్‌ను జనరేట్ చేయకపోవడం వల్లే ఇదంతా జరిగిందని సైంటిస్టులు భావిస్తున్నారు.

## తుర్కియే లాంటి విపత్తుల వేళ.. ఫిజియో ఓ ఆశాకిరణం

(మొదటిపేజీ తరువాయి)

తుర్కియే -సిరియా భూకంప విపత్తును ప్రస్తావించిన ప్రధాని.. 'విపత్కర పరిస్థితుల్లో ఫిజియోథెరపిస్టులు బాధితులకు ఆశాకిరణంగా నిలుస్తున్నారు. ప్రమాదాలు, విపత్తుల్లో గాయపడినప్పుడు.. వారికి కేవలం శారీరక బాధ మాత్రమే కాదు.. మానసికంగానూ సవాళ్లు ఎదురవుతాయి. అలాంటి సమయంలో బాధితులకు ఫిజియో వైద్యం అందించి శక్తినివ్వడమేగాక.. కొత్త జీవితంపై ఆశను చిగురింపజేయగలరు'' అని మోదీ తెలిపారు. ఇక, ఇలాంటి విపత్తుల తర్వాత అధిక సంఖ్యలో ఫిజియోథెరపిస్టుల అవసరం ఉంటుందని ప్రధాని అన్నారు. బాధితులకు మరింత విస్తృతంగా సేవలు అందించేందుకు వీలుగా ఫిజియోలు 'టెలీ-మెడిసిన్' సదుపాయాన్ని వినియోగించుకోవాలని మోదీ ఈ సందర్భంగా సూచించారు.

# భారత్ ముస్లింలకు మొదటి మాతృభూమి..

(మొదటిపేజీ తరువాయి)

మహమూద్ మదానీకి కూడా అంతే హక్కు ఉందని అన్నారు. వారికన్నా తాను దేశం కోసం ఒక్క అంగుళం ముందే ఉంటానని వెల్లడించారు. ఈ దేశంలో ఇస్లాం మతం అతి ప్రాచీనమైనదని, భారత్ ముస్లింలకు మొదటి మాతృభూమి అని స్పష్టం చేశారు. ఇస్లాం బయట నుంచి వచ్చిందని చెప్పడం వాస్తవం కాదని.. ఇస్లాం అన్ని మతాలలో పురాతన మతమని, హిందీ ముస్లింలకు భారత్ ఉత్తమ దేశం అని ఆయన వెల్లడించారు. తాను బీజేపీ-ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకం కాదని, కానీ హిందుత్వను తప్పుగా చూపిస్తున్నారని, ఇటీవల కాలంలో ఇది వ్యాప్తి చెందుతుందని అన్నారు. ఇది భారత స్ఫూర్తికి వ్యతిరేకం అని వెల్లడించారు. బలవంతపు మత మార్పిడులకు తాము వ్యతిరేకమని, నేడు స్వచ్ఛందంగా మతం మారుతున్న వారిని కూడా తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్నారని మదానీ చెప్పారు. మతస్వేచ్ఛ ప్రాథమిక హక్కు, బలవంతంగా, మోసం, దురాశతో మత మార్పిడికి కూడా మేము వ్యతిరేకమని స్పష్టం చేశారు. నమాజ్ పై నిషేధం అంటూ కొన్ని సంస్థలు ముస్లింలను టార్గెట్ చేశాయని అన్నారు. యూనిఫాం సివిల్ కోడ్, మత స్వేచ్ఛ, ముస్లిం వ్యక్తిగత చట్టాలు, మదర్సాల ప్రతిపత్తి వంటి అంశాలపై సమావేశంలో చర్చిస్తామని తెలిపారు. సామాజిక-ఆర్థికంగా వెనుకబడిన ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించే ప్రతిపాదనను తీసుకురావచ్చని పేర్కొన్నారు. జమియత్ ఉలమా-ఇ-హింద్ దశాబ్దాల క్రితం ఏర్పడిన సంస్థ. ముస్లింల పౌర, మత, సాంస్కృతిక మరియు విద్యా హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తుంది. ఈ సంస్థ దేశంలోనే అతిపెద్ద ముస్లిం సంస్థగా ఉంది. జమియత్ ఇస్లాం యొక్క దేవబంది భావజాలాన్ని విశ్వసిస్తుంది. ముస్లింల సామాజిక-రాజకీయ మరియు మతపరమైన అంశాలను చర్చిస్తుంది.

## దేశంలో వాక్ స్వాతంత్ర్యం లేదు..

(మొదటిపేజీ తరువాయి)

2014లో ద్రవ్యోల్బణాన్ని నిలువరిస్తామనే హామీతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిత్యావసర వస్తువుల ధరలు, పేదరికం పెరుగుతున్నాయన్నారు. దేశంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసి భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడింది కాంగ్రెస్సేనని ఖర్గే అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 60 రోజుల 'హాత్ సే హాత్ జోడో' కార్యక్రమాన్ని ప్రారంభించిన తర్వాత కాంగ్రెస్ అధ్యక్షుడు పాకూర్‌లోని గుమాని గ్రౌండ్‌లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కేంద్రం అనుసరిస్తున్న విధానాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అవినాష్ పాండే, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ ఠాకూర్, రాష్ట్ర మంత్రి అలంగీర్ ఆలం తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు వింటూ... నేనున్నానని భరోసా ఇస్తూ...

(మొదటిపేజీ తరువాయి)

200 కిలోమీటర్ల మైలురాయిని అందుకుంది. జీడీ నెల్లూరు నియోజకవర్గం కార్వేటినగరం మండలం కత్తెరపల్లి జంక్షన్‌లో యువనేత పాదయాత్ర 200 కిలోమీటర్లు చేరుకోగానే... కార్యకర్తలు లోకేష్‌పై పూలవర్షం కురిపించారు. పెద్దఎత్తున బాణాసంచా కాలుస్తూ జయజయధ్వానాలు పలికారు. జయహో లోకేశ్... జయహో తెలుగుదేశం నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగిపోయింది. యువగళం జైత్రయాత్ర 200 కిలోమీటర్లు చేరుకున్నందుకు గుర్తుగా టీడీపీ శ్రేణులు ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని లోకేశ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ జీడీ నెల్లూరులో మహిళా డిగ్రీ కాలేజి లేదని, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఇక్కడ కళాశాల ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

### ప్రజాచైతన్యమే లక్ష్యంగా వేగంగా అడుగులు

400 రోజుల్లో 4 వేల కిలోమీటర్లు పూర్తి చేయాలన్నది లక్ష్యం కాగా, నిర్ణీత టార్గెట్ కంటే ముందుగానే లోకేశ్ వడివడిగా అడుగులు వేస్తున్నారు. రోజుకు సగటున 10 కిలోమీటర్లు నడవాలన్నది లక్ష్యం కాగా, గత 16 రోజుల్లో సగటున 12.5 కిలోమీటర్లు నడిచారు. లోకేశ్ నేడు అత్యధికంగా 17.7 కిలోమీటర్లు నడిచారు.

### బెంగుళూరు వ్యాపారులతో లోకేష్ భేటీ

ఎస్ఆర్ పురం హనుమాన్ టెంపుల్ విడిది కేంద్రంలో బెంగుళూరులో స్థిరపడిన జీడీ నెల్లూరు వ్యాపారులతో లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైకో పోయి, సైకిల్ వచ్చిన వెంటనే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు రాబోతున్నాయని స్పష్టం చేశారు. 'పెట్టుబడులు పెట్టడానికి అంతా సిద్ధంగా ఉన్నారు. ఉన్న వనరుల ఆధారంగా ఏ జిల్లాకు ఏ పరిశ్రమలు అవసరమో మా దగ్గర పక్కా ప్రణాళిక ఉంది. స్థానిక అవసరాలకు తగ్గట్టుగా పరిశ్రమలు తీసుకొచ్చి స్థానిక యువతకు స్థానికంగా ఉద్యోగాలు కల్పించడమే టార్గెట్‌గా పెట్టుకున్నాం. టీడీపీ అధికారంలోకి రాగానే రీబిల్డ్ ఏపీ పేరుతో రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తాం. పరిశ్రమలు, వ్యాపారాలు చేసే వారికి టీడీపీ పాలనలో ఎటువంటి వేధింపులు లేకుండా అన్ని అనుమతులు లభిస్తాయి. చిన్న, మధ్య తరగతి పరిశ్రమలకు సమయానికి సబ్సిడీలు అందిస్తాం' అని వివరించారు. అనంతరం యాదవ సామాజిక వర్గీయులతో లోకేశ్ భేటీ అయ్యారు. టీడీపీ హయాంలో యాదవులకు పెద్దపీట వేశామని వెల్లడించారు. జగన్ రెడ్డిది ఫ్యాక్షన్ మనస్తత్వం అని, యాదవులు ఆర్థికంగా బలపడితే తన మాట వినరు అనే ఆలోచనతోనే మీకు తీరని అన్యాయం చేశాడు అని వెల్లడించారు.

### లోకేశ్‌ను కలిసిన సామాజిక వర్గీయులు

యువగళం పాదయాత్ర సందర్భంగా ఎస్.ఆర్.పురం మండలం మెదవాడ పంచాయతీ ఎస్టీ కాలనీ వాసులు లోకేశ్‌ను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. తమకు స్థిర నివాసాలు లేవని, వాటిని ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్టీ కార్పొరేషన్ నుండి ఎటువంటి లోన్లు అందడం లేదని, ఎస్టీ విద్యార్థులకు ఎటువంటి ఆర్థిక సాయం అందడం లేదు. టీచర్ ట్రైనింగ్ చేయకున్నా టీచర్ ఉద్యోగాలు ఇచ్చే విధానం నిలిపేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

అందుకు లోకేశ్ స్పందిస్తూ... ఎస్టీలకు జగన్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను మళ్లించి ద్రోహం చేసిందని మండిపడ్డారు. విదేశీవిద్య పథకాన్ని నిలిపివేసి పేద ఎస్టీ విద్యార్థులకు అన్యాయం చేశారని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఎస్టీ కార్పొరేషన్‌కు నిధులిచ్చి బలోపేతం చేస్తామని, ఎస్టీ సంక్షేమానికి పార్టీ కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు.

### మైక్ లాగేసుకున్న పోలీసులు... లోకేశ్ ఫైర్

జీడీ నెల్లూరు నియోజకవర్గంలో పుల్లూరు క్రాస్ రోడ్డు వద్ద లోకేశ్ నుంచి పోలీసులు మైక్ లాక్కున్నారు. ఈ సందర్భంగా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ప్రజాస్వామ్యబద్ధంగా గాంధేయమార్గంలో పాదయాత్ర చేస్తున్నాను.. ప్రజలసొమ్ము తిని నేను జైలుకెళ్లి రాలేదు.. నా పాదయాత్రను ఎందుకు అడ్డుకుంటున్నారు? జగన్ పాదయాత్రలని మేము ఏనాడూ అడ్డుకోలేదు' అంటూ వ్యాఖ్యానించారు. అనంతరం ప్రజల్ని సైలెంట్‌గా ఉండమని చెబుతూ, లోకేశ్ మైక్ లేకుండానే స్టూల్ పై నిలబడి మాట్లాడారు. 'ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడటానికి ప్రజల్లోకి వచ్చాను. ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి నియోజకవర్గంలో అభివృద్ధి నిల్లు...అవినీతి ఫుల్లు. నా మైక్ లాక్కోవడానికి వస్తున్న 1000 మంది పోలీసులు మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు అడ్డుకోవాలి. ప్యాలస్ పిల్లి పనైపోయింది. నన్ను అడ్డుకోవడానికి వెయ్యి మంది పోలీసులు, 6 డీఎస్పీలు ఎందుకు? మహిళలకు రక్షణ కల్పించాల్సిన దిశ డీఎస్పీ కూడా నా వెంట తిరుగుతున్నారు. పోలీసు అధికారి రఘురామిరెడ్డి జైలుకి వెళ్ళడం ఖాయం. గతంలో ఐఎఎస్‌లను మాత్రమే జైలుకి తీసుకెళ్ళాడు జగన్ ... ఇప్పుడు ఐపీఎస్ లను కూడా జైలుకి తీసుకుపోతాడు. పోలీసులు రాజారెడ్డి రాజ్యాంగం అమలు చెయ్యడం ఆపి అంబేద్కర్ రాజ్యాంగం అమలు చెయ్యాలి. వైసీపీ వాళ్ళకి అమలు కానీ జీఓ నెం.1 ఒక్క లోకేశ్ కే ఎందుకు అమలు చేస్తున్నారు?' అంటూ లోకేశ్ నిప్పులు చెరిగారు.

# ఎంపీ మాగుంట కుమారుడికి 10 రోజుల ఈడీ కస్టడీ

(మొదటిపేజీ తరువాయి)

వ్యవహరించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. ఈ కేసులో ఇప్పటికే శరత్ చంద్రారెడ్డి, విజయ్‌నాయర్, అభిషేక్, సమీర్, అమిత్ అరోరా, బినోయ్ అరెస్టు అయ్యారని పేర్కొంది. శరత్ రెడ్డితో రాఘవకు మంచి సంబంధాలు ఉన్నాయని తెలిపింది. ముడుపుల సమీకరణలో సమీర్ మహేంద్రు కీలకంగా వ్యవహరించారని పేర్కొంది. ఇండో స్పిరిట్ కంపెనీలో రాఘవకూ భాగస్వామ్యం ఉందని.. దీన్నుంచి ఆయనకు వాటా వెళ్తోందని పేర్కొంది. మద్యం విధానంతో లబ్ధి పొందేందుకు ముడుపులు ఇచ్చారని.. ఈ ముడుపులను హవాలా మార్గంలో చెల్లించారని కోర్టుకు వివరించింది. ఇప్పటికే దాఖలు చేసిన చార్జ్‌షీట్లలో వివరాలు పొందుపరిచామని కోర్టుకు తెలిపింది. సుమారు 30 మంది సాక్షుల వాంగ్మూలం కూడా నమోదు చేశామని వివరించింది. ఇంకా రూ.30 కోట్లకు సంబంధించిన వివరాలు తీసుకోవాల్సి ఉందని న్యాయస్థానానికి తెలిపింది. ఈ కేసులో రాబట్టాల్సిన ఆధారాలు, వివరాలు చాలా ఉన్నాయని ఈడీ అధికారులు కోర్టుకు తెలిపారు.

### ఈడీకి అరెస్టు చేసే అధికారం లేదు: రాఘవ తరపు న్యాయవాది

మాగుంట రాఘవ తరపు న్యాయవాది కూడా వాదనలు వినిపించారు. ఈడీ ఏర్పడిన ప్రత్యేక చట్ట ప్రకారం అరెస్టుకు ముందస్తు సమాచారం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అరెస్టు చేస్తూ కనీసం దాఖలు చేసిన అప్లికేషన్ ఇవ్వలేదని, రిమాండ్ అప్లికేషన్ కూడా ఇవ్వలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే, దీనిపై అభ్యంతరం తెలిపిన ఈడీ తరపు న్యాయవాది అరెస్టు చేస్తున్నట్లు నిందితుడికి ముందుగానే చెప్పినట్లు పేర్కొన్నారు. నిందితుడి సంతకాలు తీసుకున్న తర్వాతే.. కస్టడీలోకి తీసుకున్నట్లు వివరించారు. దీనికి అభ్యంతరం తెలిపిన రాఘవ తరపు న్యాయవాది.. అదేమీ ఒకటి, రెండు పదాలు కాదు.. కొన్ని పేజీలు ఉందన్నారు. అంత పెద్ద డాక్యుమెంట్ ఎలా గుర్తుంచుకుంటారని ప్రశ్నించారు. అరెస్టు చేసింది పోలీసులు కానప్పుడు.. పోలీస్ కస్టడీ కుదరదని వాదనలు వినిపించారు. ఈడీలో పోలీసు కస్టడీ లేకపోవడంతో సీఆర్పీ చట్టం అమలవుతుందని తెలిపారు. అరెస్టు చేసే అధికారం లేనప్పుడు ఈడీ ఎలా అరెస్టు చేస్తుందన్నారు. కస్టమ్స్ చట్టం ప్రకారం అరెస్టు చేసే అధికారం ఉన్నా.. ఇక్కడ ఆ సెక్షన్లు లేవని పేర్కొన్నారు. ఇలాంటి సందర్భంలో మెజిస్ట్రేట్ తన కస్టడీలోకి తీసుకోవచ్చు లేదా జ్యుడిషియల్ కస్టడీకి పంపాలని రాఘవ తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు.

''జీఎస్టీ చట్టం తరహాలోనే.. ఈడీ చట్టం కూడా ఉంది. ఒకవేళ అరెస్టు చేస్తే.. 24 గంటల్లో మేజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టాలి. మేజిస్ట్రేట్ అయితే తన కస్టడీలో ఉంచాలి లేదా జ్యుడిషియల్ కస్టడీకి పంపాలి. అంతే కానీ, ఈడీ కస్టడీకి తీసుకునే అధికారం లేదు. తాతలు, తండ్రుల నుంచి జరుగుతున్న వ్యాపారం కొనసాగించడంలో తప్పు ఏముంది? అదే సందర్భంలో.. కుటుంబంలో మరొకరు రిటైల్ వ్యాపారం చేయకూడదా? ఇప్పటికిప్పుడు ఈడీ విచారణ మొదలు పెట్టలేదు. జరుగుతున్న విచారణలో అరెస్టు చేసే అధికారం ఈడీకి లేదు. తప్పు అంశాలను ఈడీ రుద్దుతోంది'' అని రాఘవ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. గతంలో పలు కేసుల సందర్భంగా.. అధికారులు నిందితుడిని కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించే అధికారం ఉందని ఈడీ తరపు న్యాయవాది తెలిపారు. తగిన పత్రాలు, ఆధారాలు ఉన్నప్పుడు ఇతర అంశాల్లో సమాచారం రాబట్టాల్సి ఉన్నప్పుడు నిందితుడిని కనీసం 9 రోజులు కస్టడీకి తీసుకోవచ్చని ఒక జడ్జిమెంట్ ఉందని పేర్కొన్నారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి.. ఈడీ వాదనలను పరిగణనలోకి తీసుకుని రాఘవను 10 రోజుల కస్టడీకి అనుమతిచ్చింది.

## కోడి గుడ్డును పెట్టగలదు.. కోడిని పెట్టలేదుగా?

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): నగరంలో ఫార్ములా ఈ కార్ రేస్ నిర్వహణ గర్వకారణమని ఏపీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. తెలుగు ప్రజలంతా కలిసి నిర్మించిన హైదరాబాద్ నగరానికి ఫార్ములా ఈ రేస్ ద్వారా అంతర్జాతీయ గుర్తింపు రావడం సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ ఈ స్థాయికి చేరడానికి తెలంగాణతో పాటు తెలుగు ప్రజల కృషి కూడా ఉందన్నారు. ఈ రేస్ను మంత్రి అమర్నాథ్ తిలకించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి రేస్లు ఎప్పుడు నిర్వహిస్తారా? అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు.. మంత్రి విచిత్రమైన సమాధానమిచ్చారు. 'కోడి గుడ్డు పెట్టగలదు. కానీ, కోడి.. కోడిని పెట్టలేదుగా? కోడి గుడ్డు పెట్టాలి, పొదగాలి, పిల్లలు పెట్టాలి, పెరిగి పెద్దవ్వాలి. ఇప్పుడే ఆంధ్రప్రదేశ్‌లో కోడి గుడ్డు పెట్టింది. పెట్ట కింద మార్చడానికి టైమ్ పడుతుంది'' అంటూ విచిత్రమైన పోలికతో జవాబు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ కూడా ఫార్ములా ఈ కార్ రేస్ నిర్వహించే స్థాయికి చేరుతుందని ధీమా వ్యక్తం చేశారు.

# పేదలందరికీ మెరుగైన వైద్యం అందాలి

## స్పీకర్ తమ్మినేని సీతారాం

శ్రీకాకుళం, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): పేదలందరికీ మెరుగైన వైద్యం అందుబాటులోకి రావాలన్నారు ఏపీ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక వంశధార కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఆమదాలవలస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి పనులను పరిశీలన చేశారు స్పీకర్ తమ్మినేని సీతారాం. ఆమదాలవలస మూడు కిలోమీటర్ల దూరం జొన్నవలస గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి ఉంది. ఊరుకి దూరంగా ఈ ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి ఉండటంతో రోగులు ఎవరు వెళ్ళకపోవటం ప్రాథమిక ఆసుపత్రి నిరుపయోగంగా ఉండడంతో జొన్న వలసలో ఉన్న ఆసుపత్రిని ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని వంశధార డిపార్ట్మెంట్ కొత్తగా నిర్మించిన భవనాలలోకి తరలించారు. ఆ పాత భవనాన్ని జొన్నవలసలో ఉన్న ఆసుపత్రి వంశధార భవనాలలోకి కొనసాగించాలని ప్రభుత్వం నుండి అనుమతులు తెప్పించాం అని తెప్పిన స్పీకర్ తమ్మినేని తెలిపారు. ఆసుపత్రులు నాడు నేడు పనులు భాగంగా ఆమదాలవలస ఆసుపత్రి కి రెండు వందల కోట్లు మంజూరు చేసామన్నారు. అందులోని భాగంగా జొన్నవలసలో ఉన్న ప్రాథమిక ఆసుపత్రి మున్సిపాలిటీ పరిధిలోని వంశధార భవనాలలో నిర్వహిస్తామని అన్నారు స్పీకర్ తమ్మినేని సీతారాం. వంశధార పాత భవనాలు పరిశీలన చేశారు. అధికారులకు పలు సూచనలు చేసి ఆసుపత్రి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యే ప్రాధాన్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: ఆప్ నేతృత్వంలోని ప్రభుత్వాలకు విద్యే ప్రాధాన్యమని.. ఢిల్లీ, పంజాబ్‌లలోని ప్రభుత్వ పాఠశాలలను ప్రపంచంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఆప్ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ప్రస్తుతం ఢిల్లీ, పంజాబ్లలో ఆప్ అధికారంలో ఉంది. కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ సమక్షంలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. ఢిల్లీలో విద్యా వ్యవస్థను మెరుగుపరచడం కోసం ఆప్ సర్కారు కృషి చేస్తోందని, ప్రస్తుతం ప్రభుత్వం ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడంపై దృష్టి సారించిందని అరవింద్ కేజ్రీవాల్ వెల్లడించారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు చైతన్యవంతులయ్యే వరకు దీని ప్రభావం కనిపించదని అన్నారు. ఢిల్లీ, పంజాబ్‌లలోని ప్రభుత్వ పాఠశాలలను ప్రపంచంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దుతామని కేజ్రీవాల్ అన్నారు. పంజాబ్ కూడా ప్రయోగాలు చేస్తుందని, ఢిల్లీ దాని నుంచి నేర్చుకుంటోందని ఆప్ అధినేత అన్నారు. ఫిబ్రవరి 6 నుండి 10 వరకు సింగపూర్‌లో వృత్తిపరమైన శిక్షణ పొందిన పంజాబ్ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల బృందం ఈ కార్యక్రమంలో తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ విద్యాశాఖ మంత్రి హర్జోత్ సింగ్ బైన్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో, విద్యా శాఖను కూడా కలిగి ఉన్న ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా మాట్లాడుతూ.. పంజాబ్, ఢిల్లీ రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, విద్యా మంత్రులు రెండు వైపుల ప్రిన్సిపాళ్లతో కలిసి ఇలాంటి అభిప్రాయాన్ని పొందడం బహుశా ఇదే మొదటిసారి అని అన్నారు. పంజాబ్ ముఖ్యమంత్రి మాన్ ఫిబ్రవరి 4న సింగపూర్‌లో ప్రొఫెషనల్ టీచర్ ట్రైనింగ్ సెమినార్‌లో పాల్గొనేందుకు 36 రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల ప్రిన్సిపాల్స్‌తో కూడిన మొదటి బ్యాచ్‌ను పంపించారు.

## శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

శ్రీశైలం, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): ఈ నెల 18న మహా శివరాత్రి పర్వదినం నేపథ్యంలో, ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ చక్రపాణిరెడ్డి, ఈవో లవన్న, వేదపండితులు శాస్త్రోక్తంగా యాగశాల ప్రవేశం చేసి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ ఈ రాత్రి 7 గంటలకు భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయ ప్రధాన ధ్వజస్తంభంపై ధ్వజపటాన్ని ఆవిష్కరించనున్నారు. దేవస్థానం చైర్మన్ చక్రపాణిరెడ్డి స్పందిస్తూ, బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు వెల్లడించారు. భక్తులకు తాగునీరు, పారిశుధ్య సౌకర్యాలు, అన్నదాన వసతి కోసం అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు. భక్తులు భారీగా తరలి వచ్చే నేపథ్యంలో ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఈవో లవన్న మీడియాతో మాట్లాడుతూ... 11 రోజుల పాటు బ్రహ్మోత్సవాలు జరుగుతాయని తెలిపారు.

## జమ్ములో భారీగా లిథియం నిల్వలు..

(మొదటిపేజీ తరువాయి)

అనేది లిథోస్ అనే గ్రీక్ పదం నుంచి వచ్చింది. దీని అర్థం 'రాయి' అని. అత్యల్ప సాంద్రత ఉన్న లిథియం నీటితో తీవ్రంగా ప్రతిస్పందిస్తుంది. విషపూరితం. అయితే లిథియం అనేది భూమిపై సహజంగా ఏర్పడలేదు. సూపర్ నోవా అనే నక్షత్ర విస్ఫోటనం సమయంలో ఈ మూలకం ఏర్పడుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు. నక్షత్ర పేలుళ్ల సమయంలో అణు ప్రతిచర్యలలో ఎక్కువ భాగం లిథియం ఉత్పత్తి అవుతుందని.. ఇది విశ్వం అంతటికి ప్రసరిస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

### లిథియం అయాన్ బ్యాటరీల వినియోగంలో..

ప్రస్తుతం ఎలక్ట్రానిక్, కంప్యూటింగ్, డిజిటలైజేషన్‌లో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. చాలా ఎలక్ట్రానిక్ వస్తువుల్లో లిథియం అయాన్ బ్యాటరీలను వాడుతున్నారు. ఇది ప్రపంచాన్ని క్లీన్ ఎనర్జీ వైపు నడిపిస్తోంది. ప్రస్తుతం ఉన్న అన్ని బ్యాటరీల్లో లిథియం బ్యాటరీలు శక్తివంతమైనవి. ప్రస్తుతం మొబైళ్లలో, ఎలక్ట్రిక్ వాహనాల్లో లిథియం అయాన్ బ్యాటరీని విరివిగా వాడుతున్నాం. లిథియం-అయాన్ బ్యాటరీపై చేసిన కృషికి స్టాన్లీ విట్టింగ్‌హామ్, జాన్ గూడెనఫ్ మరియు అకిరా యోషినోలకు 2019 సంవత్సరపు రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది.

### ప్రపంచానికి చాలా అవసరం..

ప్రపంచానికి ప్రస్తుతం లిథియం చాలా అవసరం. ప్రస్తుతం 200 కోట్ల ఈవీలు అవసరం అవుతాయని అంచనా వేసింది వరల్డ్ ఎకనామిక్ ఫోరం. దీని ప్రకారం 2025 నాటికి లిథియం కొరత ఏర్పడవచ్చని తెలిపింది. ఈ నేపథ్యంలో ఇండియాలో వెలుగులోకి వచ్చిన లిథియం నిల్వలు దేశానికి కొత్త ఆశల్ని రేకెత్తిస్తోంది. ప్రస్తుతం దొరికిన నిల్వల్లో లిథియం ప్యూర్ ఫాంలో ఉంది. అత్యంత నాణ్యమైనదిగా ఉంది. ఈ ఖనిజం కోసం ఇతర దేశాలపై ఇండియా ఆధారపడటాన్ని తగ్గిస్తుంది.

## మీరే తేల్చుకోండి..?

(మొదటిపేజీ తరువాయి)

సూచించారు. పార్టీ గెలిస్తే అధికారం అందరికీ వస్తుంది.. ఇప్పుడు ఉన్న ఇబ్బందులు అందరూ చూస్తూనే ఉన్నారు కాబట్టి మీరే తేల్చుకోండని ఘాటుగానే నాయకులను హెచ్చరించినట్లు తెలుస్తోంది. అధిష్టానాన్ని ధిక్కరిస్తే ఎంత సీనియర్ నేతనైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## వివాదాల జోలికెళ్లను..

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చారు. భీమవరంలో వెంకయ్యనాయుడు పర్యటన సందర్భంగా ఆయన్ను ఇంజనీరింగ్ విద్యార్థులు కలిశారు. వారితో వెంకయ్య కాసేపు చిట్ చాట్ చేసారు. ఈ సందర్భంగా ఏపీ రాజధానిపై వెంకయ్య నాయుడుని విద్యార్థులు ప్రశ్నించారు. ఏపీ రాజధానిగా అమరావతిని చూడాలా.. వైజాగ్‌ని చూడాలా.. మీరు క్లారిటీ ఇవ్వండి సార్ అంటూ వెంకయ్య నాయుడుని విద్యార్థినిలు అడిగారు. దీంతో ఆయన స్పందించారు. ఉపరాష్ట్రపతి పదవుల్లోకి వెళ్లిన తర్వాత, పదవీ విరమణ చేసిన తరువాత రాజకీయాల్లో వివాదాస్పద అంశాల జోలికి వెళ్ళకూడదంటూ ముందు వెంకయ్య వారిని వారించారు. ప్రజా అభిప్రాయం ప్రకారం పోవాలంటూ వ్యాఖ్యానించారు. నేను రాజకీయాల్లో లేను కాబట్టి, రాజకీయాలపై వివాదంగా వ్యాఖ్యానిస్తే పెద్ద సమస్యగా మారుతుందన్నారు. అమరావతిపై నా అభిప్రాయం ముందే తెలియపరిచానన్నారు. తాను కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిగా ఉన్నప్పుడు ప్రధానమంత్రితో కలిసి అమరావతి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నానని, పట్టణాభివృద్ధి మంత్రిగా నిధులు కూడా మంజూరు చేశానని వెంకయ్య తెలిపారు. ఇప్పటికే మీకు అర్థమై ఉంటుంది... అంటూ విద్యార్థులతో వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. తద్వారా ఏపీ రాజధాని అమరావతే అని ఆయన చెప్పకనే చెప్పారు. కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐడియా ల్యాబ్‌ను ప్రారంభించిన వెంకయ్య నాయుడు.. ఐడియా ల్యాబ్ లోని పలు విభాగాలను పరిశీలించారు. అనంతరం సృజనవాటిక చిరుధాన్యాల వంటలను ప్రదర్శనను పరిశీలించారు.

## గెలిస్తే ఎంత.. ఓడిపోతే ఎంత..

(మొదటిపేజీ తరువాయి)

గుర్తించాలని సూచించిన ఆయన.. సమాజాన్ని నడిపించేందుకు శక్తి, బలం ఉన్న యువకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కొందరికి వైసీపీ అంటే అవగాహన లేదు.. చాలా మంది వైశ్యులు బ్యాక్ వర్డ్ క్లాస్‌లో కలపమని అడిగారు. నేను కేబినెట్ మినిష్టర్‌గా కమిషన్ రికమెండేషన్‌లో పెట్టించాను.. తర్వాత ప్రభుత్వం బీసీలలో కలిపిందని గుర్తుచేశారు.. కానీ, ప్రయోజనం చేసిన వారికి నష్టంచేసే పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా విధానం రాష్ట్రంలో అద్భుతంగా అమలు అవుతోందని తెలిపారు మంత్రి ధర్మాన. కానీ, స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నాళ్ల తర్వాత అక్షరం ముక్కరాని వ్యక్తులు ఉన్నారు. అయితే, ఇప్పుడు విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం, పౌష్టికాహారం వంటివి ఇవ్వడం ఓట్లకోసం మాత్రం కాదని స్పష్టం చేశారు.. ఆర్థిక అసమానతలు తగ్గించే పని ప్రభుత్వాలు చేయాలి..

ఆపనినే నేడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి సర్కార్ చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క వ్యాపార సంస్థ మీద దాడిచేసేందుకు ప్రభుత్వం ఒప్పుకోవడంలేదన్నారు.. కానీ, బిజినెస్ కమ్యూనిటీ వ్యతిరేకంగా ఉంది ఎందుచేత..? వ్యాపారులు గుండెల మీద చెయ్యి వేసుకోని చెప్పాలన్నారు. తమ ప్రభుత్వంలో లంచాలు లేవు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలలో ప్రజల్లోకి తీసుకువెల్లడమే రాజకీయానేతల పని అని.. సమాజంలో ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పులను గుర్తించాలని పిలుపునిచ్చారు మంత్రి ధర్మాన ప్రసాదరావు.

## జీవితకాల స్వప్నం జగన్‌తో సాకారం

(మొదటిపేజీ తరువాయి)

ఆయన అన్నారు. తిరుపతి శ్రీ పద్మావతి చిన్నపిల్లల గుండె చికిత్సాలయంలో వైద్యులు ఓ బాలుడికి గుండె మార్పిడి చికిత్స విజయవంతంగా నిర్వాహించారని, బాలుడికి పునర్జన్మనిచ్చిన వైద్యులకు అభినందనలు తెలియజేస్తున్నానని విజయసాయి రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద 10 లక్షలు విడుదల చేసి నిరుపేద గుండెకు ఊపిరి పోసిందని అన్నారు.

### జగనన్న గోరుముద్దలో రాగిజావ

మార్చి నుంచి జగనన్న గోరుముద్దలో అదనంగా రాగిజావ అందించనున్నారని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సత్యసాయి ట్రస్టు తో ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. 6వ తరగతి, ఆపై తరగతి గదుల్లో ఇంటరాక్షన్ ఫ్లాట్ ప్యానల్లు ఏర్పాటు చేయనున్నారని, 6వ తరగతి లోపు తరగతి గదుల్లో స్మార్ట్ టీవీలు ఏర్పాటు చేయనున్నారని అన్నారు. ఈ ఏడాది జూన్ నాటికి 30,230 తరగతి గదుల్లో ఈ సౌకర్యాలు కల్పించనున్నారని అన్నారు. నాడు-నేడు తొలిదశలోని సుమారు 15,000 స్కూళ్లలో ఈ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## జనసేనతో కలిసే ఎన్నికలకు వెళ్తాం..

(మొదటిపేజీ తరువాయి)

వ్యతిరేకం అన్నారు సోము వీర్రాజు.. భారతీయ జనతా పార్టీకి రాష్ట్రంలో అధికారమిస్తే ఐదేళ్లలో రాజధాని కట్టి చూపిస్తామని హామీ ఇచ్చారు.. ఇప్పటికే అమరావతి రాజధాని కోసం నిధులు ఇచ్చాం.. రుణాలు ఇప్పించామని గుర్తుచేశారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతోనే ప్రజల్లోకి వెళ్తామని.. కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తన సొంత పథకాలుగా ప్రచారం చేసుకుంటుందని మండిపడ్డారు. విశాఖను అభివృద్ధి చేశాం.. అమరావతి రాజధానికి బీజేపీ కట్టుబడి ఉందని మరోసారి స్పష్టం చేశారు.. మరోవైపు.. పార్టీ సీనియర్ నేత కన్నా లక్ష్మీనారాయణ.. బీజేపీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావుపై చేసిన వ్యాఖ్యల విషయంలో నో కామెంట్ అంటూ దాటవేశారు బీజేపీ ఏపీ అధ్యక్షుడు సోము వీర్రాజు.

## అల్లూరి చిరస్మరీయుడు

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు



భీమవరం, ఫిబ్రవరి 11, మనం బ్యూరో: మన్యం ప్రజలను సంఘటితం చేసి స్వతంత్ర పోరాటం వైపు నడిపించిన యోధుడు అల్లూరి మన్యం ప్రజల హక్కుల కోసం ఆయన పోరాడారని ,స్వాతంత్ర్యోద్యమంలో అసువులు బాసిన త్యాగ జీవి అల్లూరి సీతారరామరాజు అని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు. వెంకయ్యా నాయుడు అన్నారు. శనివారం భీమవరం అల్లూరి విగ్రహం వద్దకు చేసుకున్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలర్పించిన వెంకయ్యానా యుడు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన వెంకయ్య నాయుడు మన్యం ప్రజలను సంఘటితం చేసి స్వతంత్ర పోరాటం వైపు నడిపించిన యోధుడు అల్లూరి అన్నారు.మన్యం ప్రజల హక్కుల కోసం ఆయన పోరాడారని తెలిపారు.స్వాతంత్ర్యోద్యమంలో అసువులు బాసిన త్యాగ జీవి అల్లూరి సీతారామరాజు అని అన్నారు.అల్లూరి స్ఫూర్తితో విద్యార్థులు సేవాభావాన్ని అలవరుచుకోవాలని, విద్యార్థులు ఆయన జీవితాన్ని ప్రేరణగా తీసుకోవాలన్నారు.భీమవరంలోని విగ్రహాన్ని విద్యార్థులు, యువత దర్శించి అవినీతి, అరాచక, అత్యాచార, అక్రమాల నిర్మూలనకు నడుం కట్టాలన్నారు ఆయన జీవితాన్ని పాఠ్య పుస్తకాల్లో పొందు పరచాలన్నారు.అనంతరం భీమవరం ఎస్ఆర్కేర్ ఇంజనీరింగ్ కళాశాలకు చేరుకున్న వెంకయ్యానాయుడు . కళాశాల 43వ వార్షికోత్సవం లో వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా హాజరైన వెంకయ్య నాయుడు.కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐడియా ల్యాబ్ ను ప్రారంభించిన వెంకయ్య నాయుడు.ఐడియా ల్యాబ్ లోని పలు విభాగాలను పరిశీలించిన వెంకయ్య నాయుడు.అనంతరం సృజనవాటిక చిరుధాన్యల వంటలను ప్రదర్శనను పరిశీలించారు.

## ఘనంగా సదాశివమూర్తికి సత్కారం

పాలకొల్లు, జనవరి 11, మనం ప్రతినిధి: స్థానిక ఛాంబర్ డిగ్రీ కళాశాల లో జే.సి.ఐ. పాలకొల్లు రైజింగ్ సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల ప్రైడ్ ఆఫ్ ఇండియా అవార్డు గ్రహీత మరియు ప్రతిష్టాత్మకమైన కామన్వెల్త్ యూని వర్సిటీ కింగ్డాంగ్ ఆఫ్ టోంగా వారు ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో పి.హెచ్.డి పట్టా ను అందుకున్న సందర్భంగా వేదాంతం సదాశివ మూర్తి కి అభినందన సత్కారం చేసారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షులు గా జే.సి.ఐ సంస్థ ప్రెసిడెంట్ డా.కావలి మౌని వ్యవహరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జే.సి.ఐ ప్రతినిధులు రాహుల్, మనోజ్ విష్ణు, మీనా మణి దీప్తి, చాంబర్ ఆఫ్ కామర్స్ కే వీ వి నర్సింహ రావు, చాంబర్ పూర్వ జూనియర్ కాలేజి ప్రిన్సి పాల్ సి.వి.వి.సత్యనారాయణ మూర్తి, . తదితరులు వేదికను అలంకరించారు. ఈ సందర్భంగా వేదాంతం సదాశివ మూర్తి, వీరి ధర్మపత్ని సత్య స్వరాజ్య సుందరి గార్లను దుశ్శాలువులతో జే.సి.ఐ ప్రతినిధులు, ఛాంబర్ కాలేజ్ ప్రెసిడెంట్, ప్రిన్సిపాల్ మరియు సదాశివ మూర్తి గారి స్నేహితులు చేగొండి సూరిబాబు, బోణం రాంబాబు, కారుమూరి శ్రీరాములు, చల్ల ఉమాశర్మ, చల్లా మాధుర్ తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ సమావేశం లో జేసిఐ ప్రతినిధులు గంటా అనూష, కారుమూరి సబిత, కారుమూరి సింధు, ఎల్.బి.కె.మూర్తిరాజు, సూరిబాబు, కె.పవన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత సదాశివ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు అనేక టిప్స్ అందించారు, తనలాగే అవయవాలు పోగొట్టుకున్న వారికి మనోధైర్యాని ఇస్తూ , తను కృత్రిమ అవయవాలు అందించే కేంద్రాన్ని స్వయంగా నడుపుతూ సేవలు చేస్తున్నట్లు తెలియజేసారు.

## మహిళా అభ్యున్నతే ధ్యేయంగా జగన్ పాలన : ఎమ్మెల్యే మొండితోక



కంచికచర్ల, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): మహిళా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ సాగిస్తున్నారని నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు చెప్పారు.మండలంలోని పరిటాల గ్రామంలో శనివారం 'గడపగడపకు- మన ప్రభుత్వం కార్యక్రమం' ఎమ్మెల్యే స్థానిక పార్టీ నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మహిళల సంక్షేమానికి పెద్దపీట వేశారని, మహిళలకు రాజ్యాంగబద్ధ పదవులలో, నామినేటెడ్ పోస్టులలో 50 శాతం అమలు చేస్తూ వారి ఉన్నతకి కృషి చేస్తున్నారని తెలిపారు, జగన్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు 95 శాతం మందికి అందుతున్నాయని, ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత గతంలో లేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ద్వారా ఇది సాధ్యమైందని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యద్దనపూడి జోష్ణ, జెడ్పిటిసి వేల్పుల ప్రశాంతి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మార్త రజిని శ్రీనివాసరావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కంచర్ల పద్మ, నాయకులు చింతా రవీంద్ర, పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , వాలంటీర్లు పాల్గొన్నారు.

## ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు ఓదార్పు

### అరకు ఎంపీ గొడ్డేటి మాధవి



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): పాడేరు నియోజకవర్గం, జీ కే వీధి మండలం ,కట్టుపల్లి గ్రామస్టుడు జి వి ఎం సి ఉద్యోగి అరకు ఆనందరావు శనివారం కే జీ హెచ్ లో మృతి చెందిన విషయం తెలుసుకున్న అరకు పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి గొడ్డేటీ మాధవి వెంటనే ఆసుపత్రికి వెళ్ళి, మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం ఎం పి మాధవి అంబులెన్స్ ఏర్పాటు, మృతదేహాన్ని వారి స్వగ్రామానికి తరలించే ప్రక్రియ దగ్గరుండి చూసుకున్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ఎప్పుడూ ఈ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కన్నీటి పర్యంతమవుతున్న మృతుని సోదరుడు చింతపల్లి మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ అరుకు ఇర్మియా ను ఓదార్చారు.

# గిరిజన విద్యార్థిని మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

### గిరిజన సంఘం డిమాండ్



దేవీపట్నం, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): మునినిగుంట గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని కె ఈశ్వరి దేవి మృతిపై ఉన్నతాధి కారులు సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులను కఠినంగా శిక్షించాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు శనివారం డిమాండ్ చేశారు,శనివారం గిరిజన సంఘం నాయకులు మృతి చెందిన గిరిజన విద్యార్థిని చదువుతున్న పాఠశాలను సందర్శించి విద్యార్థి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు, అలాగే విద్యార్థిని తల్లిదండ్రులను పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షు లు లోతా రామారావు, మండల అధ్యక్షులు సాధల విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ, పాఠశాలలో రెగ్యులర్ గా హెల్త్ చెకప్ లు నిర్వహించకపోవడం వలన ఈశ్వరి దేవికి కేవలం 2 పాయింట్లు మాత్రమే బ్లడ్ ఉందని సమయానికి తెలియలేదని తెలిపారు, ప్రతి నెల చెయ్యాల్సిన హెల్త్ చెకప్ లు మూడు నెలలకో సారి చేయడం వలన,పాఠశాల సిబ్బందిబీ నిర్లక్ష్యం వలన ఇటువంటి పరిస్థితి నెలకొందని విద్యార్థిని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారని తెలిపారు, తమ అమ్మాయికి సీరియస్ అయ్యేవరకు తమకి ఒక మాట కూడా చెప్పలేదని,ఐదు రోజులు నుండి అనారోగ్యం తో ఉంటే మూడు రోజుల నుండి బాగోలేదని సిబ్బంది సిబ్బంది తెలపడం అన్యాయం మృతి చెందిన బాలిక తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారని తెలిపారు, గిరిజన విద్యార్థుల మరణాలు అరికట్టడంతో ప్రభుత్వం,అధికారులు పూర్తిగా విఫలమ య్యారని విమర్శించారు, గిరిజనులకు, గిరిజనప్రాంత అభివృద్ధికి విద్య, వైద్యం,వంటి మౌలిక వసతులకు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం, ఐటీడీఏ నుంచి, గిరిజన విద్యార్థుల చదువుతున్న హాస్టల్ లో హెల్త్ వాలంటీర్లను కూడా నియమించలేని దుస్థితి నెలకొందని విమర్శించారు,ముసిడిగుంట ఆశ్రమ పాఠశాల లో సుమారు 258మంది విద్యార్థినిలు చదువు తున్నారని వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు,గతంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వర్కర్లు ఉండేవారని వారిని ప్రభుత్వం అర్ధాంతరంగా తొలగించారని దీంతో విద్యార్థులకు రెగ్యులర్ గా వైద్య సేవలు అందడం లేదని దీంతో మరణాలుసంభవిస్తున్నాయనితెలిపారు, తక్షణం ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పం దించి గిరి జన విద్యార్థుల మరణాలు అరిక ట్టాలని, గిరిజన పాఠశాలల వసతి గృహాల్లో హెల్త్ వాలం టరీలను నియమించాలని విద్యార్థి సంఘాలు, గిరిజన సంఘాలు,అనేకమార్లు అడి గిన, శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై అక్రమ అరెస్టులకు పాల్పడుతున్న ప్రభు త్వం, ఈ విద్యార్థిని మరణానికి ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు,మృతి చెందినబాలిక కుటుం బానికి న్యాయం చేయాలని,25 లక్షల ఎక్స్గ్రేషి యా చెల్లించాలని డిమాండ్ చేశారు,లేని పక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

# సంక్షేమం, అభివృద్ధి ఆగకుండా చూసే బాధ్యత ప్రజలదే

- మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు
- సర్పంచ్ సువర్ణ రాజు అధ్యక్షతన పోడూరులో గడపగడపకు మన ప్రభుత్వం
- పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా
- తూతూ మంత్రంగా గ్రామంలో తిరగడానికి రాలేదు
- సమస్యలు ఏమైనా ఉంటే చెప్పండి ఇక్కడే పరిష్కరిస్తా



పోడూరు, ఫిబ్రవరి 11, మనం న్యూస్ : మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే పశ్చిమగోదావరి జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు. గురువారం పోడూరు గ్రామంలో ఆయన 126 వ రోజు గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సర్పంచ్ చెట్టు బత్తుల సువర్ణ రాజు అధ్యక్షతన, వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు నాయకులతో కలిసి పూజారి వారి గురువు, కొత్తపేట, పోడూరు బాల సంఘం ఏరియాలో, నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నది లేనిది నేరుగా ప్రజ లని అడిగి తెలుసుకుంటున్ననని సమ స్యలు ఏమైనా ఉంటే తనకు చెప్పమని ఇక్కడికిక్కడే వాటిని పరిష్కరిస్తానని, అంతేకానీ అర్హత ఉండి ఏ సంక్షేమ పథకమైన అందకపోతే అధికారుల ను ఉపేక్షించేది లేదన్నారు నేను ఈరోజు ప్రజల మధ్యన తిరుగుతున్నాను అంటే ప్రజల సమ స్యలను నేరుగా తెలుసుకునేందుకు వచ్చానే తప్ప తూతూ మంత్రంగా గ్రామంలో తిరిగి వెళ్లిపోవడానికి కాదనే విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. చంద్రబాబు పాలనలో ప్రజల సంక్షేమాన్ని విస్మరించారని, చంద్రబాబు నాయుడు లా కాకుండా జగన్ మోహన్ రెడ్డికి పేదల సంక్షేమమే ముఖ్యమన్నారు.ఈ రెండు ప్రభుత్వాల పాలనలో ఎవరు సమర్ధవంతంగా పనిచేశారో ప్రజలు కూడా గమనించి 2024 లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మళ్ళీ మరొ కసారి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి అవకా శం ఇచ్చి ఈ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఆగకుండా చూసే బాధ్యత ప్రజలదే అన్నారు. ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, మండల పార్టీ కన్వీనర్ పిల్లి నాగన్న,ఏపీ సీడ్ కార్పొరేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రారావు, ఏఎంసీ చైర్మన్ చిల్లే లావ ణ్య, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ చేకూరి సూరి బాబు, వైయస్సార్సీపి నాయకులు రుద్రరాజు శివాజీ రాజు, దేవస్థానం చైర్మన్ పోడూరి సాయిబాబా, ఏఎంసీ వైస్ చైర్మన్ గుబ్బల వీరబ్రహ్మం, సర్ప ంచ్ రామన వీర్రాజు, సర్పంచ్ గొట్టు ముక్కలు సోనియా రమేష్, సొసైటీ చైర్మన్ గెద్దాడ ఏకలవ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మూర్తి రాజు, హౌసింగ్ ఏఈ ఎస్ వెంకట రాజు, స్థానిక వార్డు మెంబర్ గంటా భాస్కర రావు,పుచ్చకాయల ప్రసాద్, గంటా నాగరాజు, పితాని పండు,పాల ఏడుకొండలు, ఏఎంసి డైరెక్టర్ గంటాగిరిబాబు,పేరెంట్స్ కమిటీ చైర్మన్ బండి సుబ్బరా జు,తాసిల్దార్అర్వి కృష్ణారావు, అర్ ఐ రాంబా బు, వీఆర్ఓ కుమార్, వీఆర్వో శ్రీనివాస్ వర్మ, ఏఎస్ఐ జిజె విక్టర్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పార్టీ నాయకులు సచి వాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమ్రితసాయి విద్యార్థుల వినూత్న ఆవిష్కరణ

### సౌర శక్తితో నడిచే వాహనాన్ని రూపొందించిన బీటెక్ విద్యార్థులు



కంచికచర్ల, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల ఈఈఈ బ్రాంచ్ విద్యార్థులు సౌర శక్తి తో నడిచే వాహనాన్ని తయారు చేసారని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కె. రామ్మోహనరావు తెలిపారు.బి.టెక్ ఈఈఈ నాల్గవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఒక కొత్త ఆవిష్కర ణకు రూపుదిద్దారన్నారు. ఫైనల్ ఇయర్ ప్రాజెక్ట్ వర్క్ లో భాగంగా ఈఈఈ విభాగాధిపతులు సి.హెచ్ వీరయ్య ,టి. సుహాసిని సలహాలతో, విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యంతో సౌరశక్తితో నడిచే వాహనాన్ని తయారు చేసార న్నారు.ప్రస్తుతం ఆటోమొబైల్ రంగంలో అందుబాటులో ఉన్న వెహికల్స్ తో పోల్చుకుంటే , తక్కువ ఖర్చు తో( కేవలం అరవై ఐదువేల రూపాయలతో), ఇంధన అవసరం లేకుండా , కాలుష్య సమస్య లేకుండా పర్యావరణానికి అనుకూలంగా విద్యార్థులు ఈ వాహనాన్ని తీర్చిదిద్దారన్నారు .ఈ హైబ్రిడ్ వాహనాన్ని సౌరశక్తి తో పాటు, విద్యుత్ శక్తి ద్వారా కూడా నడపవచ్చన్నారు. ఒకసారి ఛార్జింగ్ చేయడం ద్వారా 120 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయవచ్చన్నారు. ఇవి తక్కువ శక్తి ని వినియోగి ంచుకోవటం తో పాటు ఎక్కువ శక్తి సామర్థ్యాలు కలిగిఉంటా యన్నారు. 200 కిలోల బరువుకల ఈ వాహ నాన్ని 600 కిలోల లోడ్ ను లాగే విధంగా , ఒకేసారి 6 గురు ప్రయాణం చేసేలా డిజైన్ చేసారన్నారు.ఈ సందర్భంగా రామ్మోహనరావు మాట్లాడుతూ ,పట్టుదల, కృషి ఉంటే అద్భు తాలు చేయవచ్చని, ఇంజనీరింగ్ విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యం తో సమాజానికి ,దేశానికీ ఉపయోగ పడేలా నూతన ఆవిష్కర ణలపై దృష్టి సారించాలని కోరారు. వాహనాన్ని రూపొందించిన విద్యార్థులను ఆయన అభినం దించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం శశిధర్, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి చిరంజీవి అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

# ముసళ్లకుంట ఆశ్రమ పాఠశాల విద్యార్థి మృతిపై అధికారుల విచారణ

- పూర్తి విచారణ అనంతరం చర్యలు తప్పవంటున్న అధికారులు



దేవీపట్నం, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచో నియోజ కవర్గము దేవీపట్నం మండలం ముసళ్ళకుంట ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికొన్నతో పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కానేం ఈశ్వరి దేవి అనారోగ్యంతో చికిత్స పొందుతూ కాకినాడ జిజిహెచ్ లో మరణించిన సంగతి విధితమే ఈ విషయమే తల్లిదండ్రులు ఆశ్రమ పాఠశాల సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని గట్టిగా డిమాండ్ చేశారు ఆశ్రమ పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యం వల్లే తమ పాప ప్రాణాలు కోల్పోయిందని వాపోయారు ఈ విషయం తెలిసిన వెంటనే ప్రతిపక్ష పార్టీ అయిన తెలుగుదేశం పార్టీ రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి హుటాహుటిన వారి స్వగ్రామమైన కచ్చులూరు గ్రామం చేరుకొని తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి ఆశ్రమం పాఠశాల పై వెంటనే చర్యలు తీసుకో నీలాగా చేస్తానని అలాగే ప్రభుత్వం ద్వారా రావలసిన నష్టపరిహారం ఇప్పించాలని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే విచారణ కు ప్రభుత్వ అధికారులు ముసళ్ళకుంట ఆశ్రమం పాఠశాల విచ్చేశారు ఆశ్రమం పాఠశాల మొత్తం తిరిగి ప్రతి విద్యార్థి నుంచి వివరాలు సేకరించి జరిగిన సంఘటనపై పూర్తి వివరాలు తెలుసుకుని ప్రాజెక్ట్ ఆఫీసర్ పిఒ కు సమర్పిస్తామని తెలియజేశారుఅలాగే డిడి మాట్లాడుతూ ఆరోజు జరిగిన సంఘటనపై క్లాస్ రూమ్ లో ఉన్న విద్యార్థులను పూర్తి విచారణ చేసి అలాగే ప్రతి టీచర్ను విచారణ చేసి మెడికల్ సంబంధించిన ఫైలు అలాగే పాఠశాల కు సంబంధించి ఫైలు ప్రాజెక్ట్ ఆఫీస్ కి సమర్పిస్తామని అనంతరంచర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో ఏపిఓడిడి సిహెచ్ శ్రీనివాసరావు అడిషనల్ డీఎంహెచ్వో ఇన్చార్జ్ రాధిక ఎంక్వైరీ ఆఫీసర్ రంపచోడవరం ఎంఈఓ కారం సత్యనారాయణ దొర పాల్గొన్నారు.

## గ్రీన్ అంబాసిడర్‌లకు బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలి



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): గ్రీన్అంబాసి డర్లకు బకాయి పడ్డ ఏడు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అయన జీ కే వీధి మండలం, రింతాడ పంచాయతీకి చెందిన పంచాయితీ గ్రీన్ అంబాసిడర్ కార్మికులతో శనివారం మాట్లాడారు ఈ సందర్భంగా వారికి వేతనాలు సరిగా అందటం లేదని తెలుసుకున్నారు. దీనిపై స్పందిస్తూ ఆయన పెద్ద పంచాయతీ అయితే ఆరుగురు ,చిన్న పంచాయతీ అయితే ముగ్గురు చొప్పున పంచాయితీ శుభ్రతకు ప్రభుత్వం నియమించిందని అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల 7 నెలల నుంచి ర వాల్సిన జీతాలు అందక ఇబ్బందు లు పడుతూనే విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. తక్షణమే జీతాలు విడుదల చేయకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ గ్రీన్ అంబసీడర్ల నాయకులు బాలు, రమేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి కోదండ రామచంద్ర స్వామి ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవాలు

కలిదిండి, ఫిబ్రవరి 11, మనం న్యూస్: ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం కొండంగి గ్రామంలో కొలువైయున్న శ్రీ శ్రీ శ్రీ కోదండ రామ చంద్ర స్వామి ఆలయ పునః ప్రతిష్టా మహోత్సవాలు ఈనెల 12వ తేదీ నుండి 16వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించబ డుతున్నాయని ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు శనివారంతెలిపారు. ఈనెల 16వ తేదీ గురువారం ఉదయం10.50లకు మూలా నక్షత్ర యుక్త మేష లగ్న పుష్కరాంశ యందు శ్రీ సీత, లక్ష్మణ, హనుమత్ సమేత్ శ్రీ కోదండ రామచంద్రస్వామి, ద్వారకపాలక విగ్రహ, జీవ ధజ్వ, యంత్ర, శిఖర ప్రతిష్టా మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని వారు కోరారు.

## నిత్య అన్నదానం ట్రస్టుకు 50,116 విరాళం



అంతర్వేది, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): సఖినేటిపల్లి మండలం, అంతర్వేది గ్రామంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీనరసింహస్వామివారి దేవ స్థానము నందు నిర్వహించు శ్రీ స్వామి వారి శాశ్వత నిత్య అన్నదానము ట్రస్ట్ నకు భీమవరం వాస్తవ్యులు బోడపాటి రవిశంకర్ భార్గవి దంపతులు 50,116 రూపాయలు విరాళంగా ఇచ్చియున్నారు వీరికి ఆలయ రికార్డ్ అసిస్టెంట్ సత్యమూర్తి, శ్రీను శ్రీ స్వామి వారి చిత్రపటాన్ని మరియు ప్రసాదాన్ని అందజేసినట్లు వారు తెలిపారు.

## డా.జయదేవ్‌ను సత్కరిస్తున్న మాడా రాము



అమలాపురం, ఫిబ్రవరి 11 (మనం న్యూస్ ): ప్రఖ్యాత తెలుగు కార్టూనిస్ట్ సజ్జా జయదేవ్ బాబు అభిమానులు రచి ంచిన మళ్ళా జ్యోతి ర్మయి సంపాద కురా లు గా వ్యవహరించిన 'జర్నీ విత్ జయదేవ్' పుస్తకావిష్కరణ సభ శనివారం విజయవాడ బాలోత్సవ భవన్ లో ఘనంగా జరిగింది. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన డబ్బై మంది వ్యంగ్య చిత్రకారులు ఈ కార్యక్ర మంలో పాల్గొని జయదేవ్ పట్ల తమకున్న అభిమానాన్ని వ్యక్తపరిచారు. ప్రముఖ కార్టూనిస్ట్ లు శంకు, ఎ వి ఎమ్, బాచి, కళాసాగర్, మాడా రాము, గుత్తుల శ్రీనివాసరావు, సునీల్, కృష్ణ, పద్మ, నాగిశెట్టి, రావెళ్ల, అర్జున్, కొమ్మినేని ప్రసాద్, ఆంథోటి ప్రభాకర్, అంబటి చంటిబాబు, రంగరాజు, జయకృష్ణ,శరత్ బాబు, వందనం శ్రీనివాసరావు, కళ్యాణం శ్రీనివాస్, పిస్కా,షేక్ సుభాని, కాజా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బస్ స్టేషన్‌ల అభివృద్ధి విషయమై ఆసక్తిగల వ్యాపారవేత్తలతో అవగాహన సదస్సు



అమలాపురం, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): ప్రస్తుతం ఉన్న పాత బస్ స్టేషన్ ల స్తానే పి పి పి మోడల్ క్రింద అన్ని సదుపాయాలుతో కొత్త బస్ స్టేషన్లను నిర్మించి ఖాళీగా ఉన్న స్థలం ను వ్యాపార అభివృద్ధి కి ఉపయోగిం చుకొనునట్లు 33 సంవత్సరాలకు లీజ్ కు ఇచ్చు రీతిలో అమలాపురం,రాజమండ్రి, కాకినాడ బస్ స్టేషన్ లను ఎంపిక చేయడం జరిగిందని డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజా రవాణా అధికారి అర్ వి ఎస్ నాగేశ్వరావు శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. సదరు స్కీం లో భాగంగా ఆశక్తి కలిగిన పారిశ్రామిక వేత్తలతో రాజమండ్రి బస్ స్టేషన్ లో ఉన్న శిక్షణా కళాశాల నందు ఈ నెల 14 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.సదరు సమావేశానికి యావన్మానంది ఔత్సాహిక వ్యాపార వేత్తలు హాజరు కావలసినదిగా ఆయన కోరారు.

## ఈ పంట నమోదు, ఈ కేవైసీ ప్రక్రియ పరిశీలన



ముమ్మిడివరం, ఫిబ్రవరి 11 (మనం న్యూస్ ): ముమ్మిడి వరం మండలంలో జరుగుతున్న ఈ పంట నమోదు ప్రక్రియను పర్యవేక్షించుటకు గాను ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కమిషనరేట్ అడిషనల్ డైరెక్టర్ జి వినయ్ చంద్ , జిల్లా వ్యవసాయ అధికారి కె నాగేశ్వర రావు , సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం వి రామారావు , వ్యవసాయ అధికారి ఎస్ మధు మోహన్ గ, (కమిషన్ వారి కార్యాలయం) నుండి శనివారం విచ్చేసి ఉన్నారు, ఈ పంట నమోదు ప్రక్రియ ను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఈ పంట నమోదు మరియు ఈ కే వై సి ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించి వున్నారు . మండల వ్యవసాయధికారి ఎస్ ప్రశాంత కుమార్ , సాంకేతిక వ్యవసాయ అధికారి మురళీ వ్యవసాయ విస్తరణ అధికారి పీ కృష్ణయ్య , బోండాయికొడుతుము వార్డ్ రెవెన్యూ అధికారి శాంతి శ్రీ , పల్లిపాలెం వార్డ్ రెవెన్యూ అధికారి భవ్య శ్రీ , స్థానిక రైతులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లపై 14న సమావేశం



రాజంపేట, ఫిబ్రవరి 11, మనం న్యూస్ : మహాశివరాత్రి పర్వదినాలని పురస్కరించుకుని దక్షిణ గయగా పేర్కొంటున్న హత్యరాలే పుణ్యక్షేత్రం దర్శించు భక్తాదులకు ఏర్పాటు చేయనున్న సహాయక చర్యలు, సౌకర్యాలు, పారిశుద్ధ పనులు, వైద్య సహాయక చర్యలు, భక్తులకు దేవస్థానము లోపల, వెలుపల క్యూ లైన్లో సందర్శన ఏర్పాట్లు తదితర అంశాలపై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో ఈనెల 14న రాజంపేట సబ్ -కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి, పోలీస్, మున్సిపల్, వైద్య, ఎన్సీసీ వాలంటీర్ కళాశాల విద్యార్థులు, ఆర్టీసీ, అగ్నిమాపక, అటవీ శాఖ.. ప్రభుత్వ శాఖల ప్రతినిధులు పాత్రికేయులు సమావేశంలో పాల్గొనాలని కోరారు.

# బ్రహ్మంగారి కాలజ్ఞాన తత్వాలు సత్య నిజాలు

### వీరబ్రహ్మేంద్ర స్వామివార్ల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు గావించిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి, ఫిబ్రవరి 11, మనం న్యూస్: పోతులూరి వీరబ్రహ్మం గారి కాలజ్ఞాన తత్వాలు సత్య నిజాలని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణం సుద్దలవాండ్ల పల్లె రహదారి నందున్న బ్రహ్మంగారి గుట్టనందు శనివారం జరిగిన ఆలయ నాలవ వార్షికోత్సవం సందర్భంగా







నిర్వహించిన శ్రీ గోవిందమాంబ, శ్రీ వీరభద్ర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఆలయానికి విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డి కి కార్యక్రమ నిర్వాహకులు పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామి,అమ్మవార్లకు ప్రత్యేక పూజలు గావింప చేశారు. అత్యంత వైభవంగా,కనులపండువగా జరిగిన కళ్యాణోత్సవాన్ని ఆయన తిలకించారు. ఈ సంధర్బంగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సాక్షాత్ దైవ స్వరూపుడైన పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి కాలజ్ఞాన తత్వాలు బోధించిన గొప్ప యోగి, సంఘ సంస్కర్త అని ఆయన తెలిపారు. బ్రహ్మగారి జీవన శైలి ,ఆధ్యాత్మిక చింతనలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకాలన్నారు. జరగబోయే వాస్తవాలను ముందుగా చెప్పిన గొప్ప కాలజ్ఞాని అని ఆయన తెలిపారు. ఆలయ అభివృద్ధికి, రహదారి నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. అత్యంత వైభవోపేతంగా వార్షికోత్సవ వేడుకలను నిర్వాహకులు, భక్తులు నిర్వహించడం అభినందనీయమన్నారు. పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం పీఠాధిపతి ,ఈశ్వరి మఠం పీఠాధిపతుల ఆశీస్సులును శ్రీకాంత్ రెడ్డి పొందారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, ఆలయ చైర్మన్ దువ్వూరి నరసింహాచారి,సర్పంచ్ నాగార్జున ఆచారి, హనుమంతు రావు,గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వంలో శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు



రైల్వేకోడూరు, ఫిబ్రవరి 11, మనం న్యూస్: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మధ్యాహ్నం రైల్వే కోడూరు మండలం శెట్టిగుంట-1గ్రామ సచివాలయ పరిధిలోని ఎస్టీ కాలనీ నందు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివ రిస్తూ, ప్రజల నుంచి వస్తున్న వినతులను,సమస్యలను అప్పటికప్పుడు సంబంధిత అధికారులతో పరిష్కార దశగా చర్చిస్తూ, పాఠశాలలో జరుగు తున్న నాడు నేడు పనులను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమారెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్ రాజు,జెడ్పీటీసీ రత్నమ్మ, స్థానిక నాయకులు అంబటి మురళి, ఎంపిటిసి షఫీ, వెంకటరెడ్డి, హిదాయత్,జాకీర్, అల్తాఫ్, వెంకటరామయ్య, పత్తి పెంచలయ్య, ఎంపిటిసిలు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# జీవితకాల స్వప్నం జగన్‌తో సాకారం

### 1998 డీఎస్సీ అబ్యర్థుల జీవితాల్లో వెలుగులు

### ఎంపీ విజయసాయి రెడ్డి

విజయవాడ, ఫిబ్రవరి 11: మనం బ్యూరో: పాతికేళ్లుగా ఉద్యోగం కోసం నిరీక్షిస్తున్న 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శుభవార్త అందించారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా శనివారం పలు అంశాలు వెల్లడించారు. ముఖ్యమంత్రి నిర్ణయంతో 4534 మంది అభ్యర్థులకు ఉద్యోగాలు రానుండడంతో వారి కుటుంబాల్లో వెలుగులు నిండాయి. వారంతా టీచర్లుగా రాణించాలని ఉత్తమ విద్యార్థులను తయారు చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. సీఎం జగన్ చెప్పారంటే చేస్తారంతే ఈ విషయం రాష్ట్రంలో ఏ ఇంటి తలుపు తట్టి అడిగినా చెబుతారని ఆయన అన్నారు.

**ఆరోగ్యశ్రీతో బాలుడికి పునర్జన్మ**

తిరుపతి శ్రీ పద్మావతి చిన్నపిల్లల గుండె చికిత్సాలయంలో వైద్యులు ఓ బాలుడికి గుండె మార్పిడి చికిత్స విజయవంతంగా నిర్వాహించారని, బాలుడికి పునర్జన్మనిచ్చిన వైద్యులకు అభినందనలు తెలియజేస్తున్నానని విజయసాయి రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద 10 లక్షలు విడుదల చేసి నిరుపేద గుండెకు ఊపిరి పోసిందని అన్నారు.

**జగనన్న గోరుముద్దలో రాగిజావ**

మార్చి నుంచి జగనన్న గోరుముద్దలో అదనంగా రాగిజావ అందించనున్నారని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సత్యసాయి ట్రస్టు తో ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. 6వ తరగతి, ఆపై తరగతి గదుల్లో



ఇంటరాక్షన్ ఫ్లాట్ ప్యానల్లు ఏర్పాటు చేయనున్నారని, 6వ తరగతి లోపు తరగతి గదుల్లో స్మార్ట్ టీవీలు ఏర్పాటు చేయనున్నారని అన్నారు. ఈ ఏడాది జూన్ నాటికి 30,230 తరగతి గదుల్లో ఈ సౌకర్యాలు కల్పించనున్నారని అన్నారు. నాడు-నేడు తొలిదశలోని సుమారు 15,000 స్కూళ్లలో ఈ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## వెన్నపూస రవీంద్ర రెడ్డికి అత్యధిక మెజార్టీ రావాలి



రాజంపేట, ఫిబ్రవరి 11, మనం న్యూస్ : స్థానిక ఆకేపాడు ఎస్టేట్ నందు త్వరలో జరగనున్న పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ప్రచార కార్యక్రమానికి పార్టీ నియమించిన పట్టభద్రుల నియోజక వర్గం లోని 6 మండలాలు,రాజంపేట మున్సిపాలిటీ, అలాగే ప్రతి మండలనికి ఇద్దరు చొప్పున నియమించిన వారికి దిశా నిర్దేశం చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి, మీడియాతో మాట్లాడుతూ మన ప్రియతమ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వెన్నపూస రవీంద్ర రెడ్డి గారిని నియమించిన విషయం అందరికి తెలిసిన విషయం కాబట్టి మనమందరం కలిసి ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో రవీంద్ర రెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి కానుకగా ఇవ్వాలని, అందుకు మనమందరం కలిసి కస్టపడి పని చేయాలనీ ఆయన చెప్పడం జరిగింది.రాజంపేట నియోజక వర్గం లో పట్టభద్రుల రాజంపేట నియోజకవర్గ 6 మండలానికి ఇద్దరు చొప్పున బాధ్యత ఇవ్వడం జరిగింది ప్రతి మండలంలో ప్రతి ఓటమి కలిసి వెన్నపూస గోపాల్ రెడ్డి కుమారుడు వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని రాష్ట్ర ముఖ్య మంత్రి యస్జగన్మోహన్ రెడ్డి గారికి తోడుగా అండగా ఉండాలని తెలియజేయాలని వారికి వివరించడం జరిగింది.వారికి ఓటర్ లిస్టు, ప్రసార సామాగ్రిని ఇవ్వడం జరిగింది.ఈ సమావేశంలో రాజంపేట, నందలూరు, సుండుపల్లి, వీరబల్లి, ఒంటిమిట్ట, సిద్దవటం మండలాల నుండి వచ్చిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెళ్లి ఇంట విషాదం

### అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి





నందలూరు, ఫిబ్రవరి 11, మనం న్యూస్: మండలంలోని నల్లతిమ్మయ్యగారిపల్లెలో శనివారం విషాదం చోటుచేసుకుంది. ఈ నెల 23న పెళ్లి చేసుకోనున్న రామిశెట్టి వెంకట సుబ్బయ్య (24),అనుమానాస్పద స్థితిలో మృతిచెందగా, మృతుని రెండు చేతులు వీపు వైపుకు కట్టి ఉండడంతో స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.సంఘటనా స్థలానికి మన్నూరు సీఐ పుల్లయ్య, ఎస్సై భక్తవత్సలం తోపాటు స్థానిక ఏఎస్ఐ సుబ్బ రాయుడు, పోలీసులు చేరుకుని పరిసరాలను పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై అనుమానాస్పద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని సీఐ పుల్లయ్య తెలిపారు.

# భవిష్యత్తు కాలజ్ఞాని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి

### టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి, ఫిబ్రవరి 11, మనం న్యూస్ రూరల్ : భవిష్యత్తు కాలజ్ఞాని శ్రీశ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అని టిటిడి పాలక మండలి మాజీ సభ్యులు,రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు గారు అన్నారు.శనివారం అయన రాయచోటి పట్టణ పరిధిలోని సుద్దలవాండ్లపల్లె రోడ్డులో గల బ్రహ్మంగారి గుట్టపై వెలసిన శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ చతుర్ధ వార్షికోత్సవ వేడుకల్లో శ్రీగోవిందమాంబ సమేత శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణోత్సవం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ దువ్వూరి నరసింహచారి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు గారికి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఆయన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్ర హ్మేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,కొబ్బరికాయలు





కొట్టి మొక్కలు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ప్రసాద్ బాబును గజమాల,శాలువాతో సన్మానించి,తీర్ధ ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలన్నారు.పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి భవిష్యత్తును చెప్పిన కాలజ్ఞాని అని,ఆయన వ్రాసిన గ్రంథాలు నేటికీ అక్షరసత్యాలుగా జరుగుతున్నాయన్నారు.రాయచోటి పట్టణంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాన్ని నిర్మించి,ఇలా ప్రతి ఏడాది వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నరసింహ ఆచారి,సర్పంచ్ నాగార్జున ఆచారి,ఆలయ కమిటీ సభ్యులు రెడ్డి ప్రతాప్ ఆచారి,సోమాచారి, నటరాజచారి టీడీపీ నాయకులు సుగవాసి శ్రీనివాసులు,మన్నేరు రామాంజనేయులు, మన్నూరూ రాజశేఖర్,బడిశెట్టి రవి,కొండ్రెడ్డి సహాదేవా, గుదే నాగార్జున,గిరి,ల్యాబ్ శివ అచారి, తదితరులు పాల్గొన్నారుతదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ చెల్లమ్మ కుమారుడి మృతదేహానికి నివాళులు



డుంబ్రిగుడ, ఫిబ్రవరి 11, మనం న్యూస్: అనారోగ్యంతో మరణించిన కించుమండ సర్పంచ్ హరిబరికి చెల్లమ్మా పెద్ద కుమారుడి భౌతిక కాయానికి అరుకు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కిల్లో రాజా రమేష్ బోస్ నివాళులు అర్పించారు. డుంబ్రిగుడ మండలం కించుమండ గ్రామ పంచాయతీ చెందిన హరిబరికి లక్ష్మయ్య గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉంటూ గుండెపోటుతో మరణించారు. మరణించిన సమాచా రము తెలుసుకున్న అరకు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆ గ్రామమంలోని వారి స్వగృహమునకు వెళ్లి పార్థివదేహానికి పంచె కప్పి నమస్కరించుకొని నివాళులర్పించి కుటుంబ సభ్యులందరికి ధైర్యాన్ని ఇచ్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియపరచారు. ఈయనతో పాటు కించుమండ సర్పంచ్, ఎంపిటిసి గుజ్జుల విజయ, సీనియర్ నాయకులు ఛతారి క్రిష్ణ రావు, బాకా సింహాచలం, బాబురావు, చరంజీవి, మండల కన్వీనర్ గణపతి, బాలు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు .

## ఆయిల్ ట్యాంకర్ ప్రమాద మృతుల బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



డుంబ్రిగుడ (పాడేరు), ఫిబ్రవరి 11, మనం న్యూస్: కాకినాడ జిల్లా సామర్లకోట మండలం పెద్దాపురం సమీపంలో ఆర్ రాగంపేటలో ఆయిల్ ట్యాంకర్ ప్రమాదంలో మృతి చెందిన బాధితుల కుటుంబాలను పాడేరు ఎమ్మెల్యే, అల్లూరి సీతారామరాజు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొటగుళ్లి భాగ్యలక్ష్మి శనివారం తెల్లవారుజామున పరామర్శించారు. పెదబయలు మండలం పర్రేడ పంచాయితీ పరిధిలోగల బాధితుల గ్రామాలకు అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ పాల్గుణ, కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి సంయుక్తంగా వెళ్లి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి కారణాలను గురించి ఆరా తీశారు. బాధితులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన వెచ్చంగి కృష్ణ, వెచ్చంగి సాగర్, వెచ్చంగి నరసింహ, సంపాపుట్టుకు చెందిన కుర్రా రామకృష్ణ కుటుంబాలను ఇద్దరు ఎమ్మెల్యేలు పరామర్శించారు. ప్రభుత్వం నుంచి ప్రకటించిన సాయం త్వరత గతిన అందేలా కృషి చేస్తామని చెప్పారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమ పథకాలు వచ్చేలా చూస్తామని ప్రకటించారు.

# విద్యార్థులు ఇష్టపడి చదవాలి

### సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ అంబవరం ప్రభాకర్

రెడ్డిసిద్దవటం, ఫిబ్రవరి 11, మనం న్యూస్: ప్రతి విద్యార్థికి ఏకాగ్రత, లక్ష్యం తప్పనిసరి అని లక్ష్యాసాధనకు విద్యార్థులు ఇష్టపడి చదవాలని సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం స్థానిక శ్రీనలంద ఉన్నత పాఠశాలలో శనివారం విద్య, వైజ్ఞానిక వినోదాల సమ్మేళనం కార్యక్రమం



జరిగింది. ఈ కార్యక్రమాన్ని సిద్దవటం జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావితరాల పౌరులని, ప్రతి ఒక్కరూ అబ్దుల్ కలాం ఆశయ సాధనతో విద్యార్థులు ముందుకు సాగాలని అబ్దుల్ కలాం దేశానికి ఎంతో ఆదర్శమన్నారు. అనంతరం జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ పిఓ ప్రభాకర్ రెడ్డి విద్యార్థులను ఉద్యేశించి మాట్లాడుతూ విద్యార్థులు వారి జీవితాల్లో ఎన్ని అవరోధాలు ఎదురైనా ఏకాగ్రతతో లక్ష్యాసాధనకు





పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునన్నారు. విద్యనభ్యసించేటప్పుడు విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, తల్లితండ్రుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని చదివితే సమాజములో మంచి ప్రయోజకులవుతారనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీఓ ప్రభాకర్ రెడ్డి, ఎంఈఓ శంకరయ్యను పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకట సుబ్బయ్య శాలువతో ఘనంగా సత్కరించారు. తదనంతరం నలుగురు మేజీషియన్లు అందరి దృష్టిని ఆకట్టుకునేలా పలు మ్యాజిక్ షోలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వెంకట్రామిరెడ్డి, పీ.వీ కృష్ణారెడ్డి, మ్యాస్ట్రో మేజిషియన్ డైరెక్టర్ రాక్ ఈవెంట్స్ సుజన్ కుమార్, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు బాలబయన్న, సుధీర్ కుమార్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, మైను, జన విజ్ఞాన వేదిక జిల్లా సమత అధ్యక్షురాలు పద్మావతి, క్రాఫ్ట్ మాస్టర్ రంగనాయకులు, జన విజ్ఞాన వేదిక కార్యదర్శి నిరోళ్ల రామ్మోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష నాయకులతో డిప్యూటీ తహసీల్దార్ శివయ్య



బుచ్చినాయుడు కండ్రిగ, ఫిబ్రవరి 11, మనం న్యూస్: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ప్రకటించిన నేపథ్యంలో అఖిలపక్షం నాయకులతో శనివారం డిప్యూటీ తహశీల్దార్ శివయ్య భేటి అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఫిబ్రవరి 9 నుండి మార్చి 30 వరకు అమల్లో నేపథ్యంలో రాజకీయ పార్టీ వారు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని అఖిలపక్షం నాయకులు సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో 2 పోలింగ్ బూత్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టబద్రులు ఓటర్లు 995మంది ఉపాధ్యాయులు 38 మంది ఉన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించిన ఓటరు నమోదు మార్చి 13 వరకు ఆవకాశం ఉన్నదిన్నారు. పూర్తి స్థాయి ఓటురు లిస్టు ప్రకటిస్తామని చెప్పారు.ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రలోభాలకు గురిచేసినట్లు దృష్టికి వస్తే చర్యలుకు ఉపక్రమస్తామని, ఎన్నికల కోడ్ ని అతిక్రమిస్తే న్యాయపరమైన పోలీసుల సాయంతో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు విద్యానాథ రెడ్డి వైయస్సార్సీపి జిల్లా ప్రధాన కార్యదర్శి గురునాథం. ముని రాజా, మండల టిడిపి అధ్యక్షులు సుధాకర్ నాయుడు, బిజెపి అధ్యక్షులు హరిబాబు రెడ్డి, సిపిఎం కార్యదర్శి రమణయ్య, సిపిఐ చంద్రమ్మ, జనసేన పార్టీ భాష, మండల అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## నాడు నేడు పనులు పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ శేఖర్



చంద్రగిరి, ఫిబ్రవరి 11, మనం న్యూస్ : నాడు నేడు పనులు నిర్మాణ దశలో ఉన్న పాఠశాల భవనంను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి. శేఖర్ పరిశీలించారు. శనివారం చంద్రగిరి మండలంలోని పాకాల వారి పల్లి నందు నిర్మాణ దశలో ఉన్న పాఠశాల భవనం తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ శేఖర్, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ రామచంద్రారెడ్డి తో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి గారు పాఠశాల తల్లిదండ్రుల కమిటీ సభ్యులతో మాట్లాడుతూ పాఠశాల భవనం ను నాణ్యత ప్రమాణాల ప్రకారం నిర్మించాలని, పాఠశాల నిర్మాణంలో త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల విద్యాశాఖ అధికారిణి ఎస్ .లలిత కుమారి గారు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పాకాల వారి పల్లి తండ్రుల కమిటీ చైర్మన్ గౌతమి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ , సి. ఆర్. పి. మరియు తల్లిదండ్రుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి బంగారు విభూదిపట్టి విరాళం



కాణిపాకం, ఫిబ్రవరి 11, మనం న్యూస్. శ్రీ స్వామి వారికి బంగారు విభూదిపట్టి విరాళం సుమారు బరువు 44 గ్రాములు, సుమారు విలువ - 2,50,000/- రూపాయలు, దాత - కాశీనాధన్ గారు, చిత్తూరు వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసిన దేవస్థానం కార్యనిర్వహణాధికారి వెంకటేశు , స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసిన ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, సూపరెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు తదితరులు ఉన్నారు.

## బినామీలకు ఇవ్వడానికే , మాపై టార్చర్

- ఆధారాలతో మీడియా ముందు కాంట్రాక్టర్ తేజ్ దీప్



తిరుపతి ప్రెస్ క్లబ్, ఫిబ్రవరి 11, మనం న్యూస్: ఇంజనీరింగ్ చదివి బ్రతుకుతెరువు కోసం కాంట్రాక్టు పనులు చేసుకుంటుంటే.. ఎస్వీరంగా యూనివర్సిటీ అధికారులు సొంత వారికి ఈ కాంట్రాక్టును అప్పజెప్పాలనే .. కుట్రతో తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని , సివిల్ కాంట్రాక్టర్ తేజ్ దీప్ , తోటి కాంట్రాక్టర్లు జయన్న , జీవన్ లు ఆధారాలతో సహ మీడియాకు సమర్పించి ..స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం వాళ్ళు ఆవేదనతో మాట్లాడుతూ .. ఎస్వీరంగా యూనివర్సిటీలో గ్రానైట్ , పెయింటింగ్ కాంట్రాక్టు పనులలో భాగంగా తాము గుంటూరులో చేసుకున్న అగ్రిమెంటు ప్రకారం 80 శాతం వరకు పనులు పూర్తి చేశామని , లేబర్ కు సంబంధించి కేవలం 15% మాత్రమే బ్యాలెన్స్ ఉన్నదని దీనిని కూడా పూర్తి చేస్తుంటే... పనిని చేయకుండా కాంట్రాక్టు లో లేని పనులను ఎక్స్ట్రాగా, ఉచితంగా చేయాలని ఆఫీసర్లు హెచ్చరిస్తూ .. పనికి ఆటంకం కలిగిస్తున్నారన్నారు. 90 రోజుల్లో చేయాల్సిన పనిని నాలుగు రోజులలో పూర్తిచేయాలని ... హుకుమ్ జారీ చేస్తున్నారన్నారు.. ఈ అరాస్మెంట్ కు తాము భయపడి తప్పుకుంటే ... వారి బినామీ కాంట్రాక్టర్ల చే ఈ పనులను చేసుకోవచ్చని కుట్ర వీరిలో ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు .. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి తాము నష్టపోకుండా న్యాయం చేయాలని కోరారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నాం

- గ్రాడ్యుయేట్లకు 25, టీచర్లకు 4 పోలింగ్ కేంద్రాలు
- కమిషనర్ అనుపమ అంజలి



తిరుపతి (టీటీడీ), ఫిబ్రవరి 11, మనం న్యూస్: తిరుపతి నియోజకవర్గ పరిధిలో నిర్వహించనున్న శాసనమండలి ఎన్నికల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్, శాసనమండలి ఎన్నికల నిర్వహణాధికారి అనుపమ అంజలి అన్నారు. నగరంలోని పోలింగ్ కేంద్రాల వద్ద జరుగుతున్న ఏర్పాట్లను శనివారం అధికారులు, సిబ్బందితో కలిసి కమిషనర్ అనుపమ అంజలి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎం.ఎల్.సి. ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల అయ్యిందన్నారు. అందులో భాగంగానే అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కూడా కలెక్టర్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్నారన్నారు. తిరుపతి నియోజకవర్గ పరిధిలో గ్రాడ్యుయేట్ ఓటర్లకు 25, టీచర్లకు 4 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికల నిర్వహణకు తగినన్ని బ్యాలెట్ బాక్సులు ఉన్నాయని, వాటిల్లో కొన్నింటికి చిన్న చిన్న మరమ్మత్తులు కూడా పూర్తి చేయిస్తున్నామన్నారు. శాసనమండలి ఎన్నికల సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు బాగా చేస్తున్నామన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఇప్పటికే సమావేశం నిర్వహించామని, వారి వద్ద నుండి కూడా మరింత సమాచారం తీసుకున్నామన్నారు. ఇప్పటికే 200 డబుల్ ఎంట్రీ ఓట్లను గుర్తించామన్నారు. ఈ జాబితాను బి ఎల్ ఓ లకు ఇచ్చి ఫీల్ వెరిఫికేషన్ చేసి తొలగిస్తామన్నారు. కమిషనర్ వెంట ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, తహసీల్దార్ వెంకటరమణ, డెప్యూటీ తహశీల్దార్ జీవన్ తదితరులు ఉన్నారు.

# మంచి అలవాట్లతోనే మంచి ఆరోగ్యం

- అనారోగ్య లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దు
- ఉద్యోగుల అవగాహన కార్యక్రమంలో టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి




తిరుపతి(టీటీడీ), ఫిబ్రవరి 11, మనం న్యూస్: జీవన విధానంలో ఎదురయ్యే ఆరోగ్య ఇబ్బందులను గుర్తించి వాటిపట్ల అవగాహన కల్పించుకుంటేనే జబ్బుల నుండి రక్షణ కల్పించుకోవచ్చని టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి తెలిపారు. శ్వేత ఆధ్వర్యంలో టీటీడీ పురుష ఉద్యోగులకు మూడు రోజుల పాటు నిర్వహించే జీవనశైలి రుగ్మతలపై అవగాహన కార్యక్రమం శనివారం మహతి ఆడిటోరియంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈవో ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు. స్థూల కాయం వల్ల షుగర్, గుండె సమస్యలు ఎక్కువగా వస్తున్నాయన్నారు. రోజుకు 8 గంటల నిద్ర, ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం, యోగా, ధ్యానం లాంటి అలవాట్లతో ఇలాంటి వ్యాధులు రాకుండా నివారించవచ్చునన్నారు. ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థకు కూడా మంచి సేవలు అందించగలుగుతారని ఈవో చెప్పారు. ఉద్యోగులకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన చెప్పారు. జబ్బుల లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు. శ్వేత ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని జేఈవో, శ్వేత డైరెక్టర్‌ను అభినందించారు. జేఈవో శ్రీమతి సదా భార్గవి మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రజలు అనేక వ్యాధులతో బాధ పడుతున్నారని అన్నారు. వీటిపట్ల అవగాహన కల్పించడం కోసమే ఉద్యోగులకు మూడురోజుల కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆమె చెప్పారు. వివిధ వ్యాధులకు వైద్యం అందించే ప్రముఖ నిపుణులతో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. దీనివల్ల ఉద్యోగులకు ఎంతో ఉపయోగం లభిస్తుందని ఆమె అభిప్రాయ పడ్డారు. ఉద్యోగులు వ్యాధుల పట్ల అవగాహన కల్పించుకుని జీవన విధానంలో మార్పులు చేసుకుని ఆరోగ్యంగా జీవించాలని ఆమె పిలుపు నిచ్చారు. స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ మాట్లాడుతూ, 15 సంవత్సరాల వయసు దాటినప్పటి నుండే వ్యాధుల పట్ల అవగాహన కల్పించుకోవాల్సి ఉందన్నారు. మంచి నిద్ర, ఆహారం,వ్యాయామం వల్ల అనేక వ్యాధులను దూరంగా ఉంచుకోవచ్చన్నారు. గురక వల్ల గుండె, మెదడుకు సంబంధించిన వ్యాధులు వస్తున్నాయన్నారు. వీటిపై అవగాహన కల్పించుకుని ఆచరిస్తే ఆరోగ్యంగా జీవించవచ్చునని ఆమె తెలిపారు.పద్మావతి చిన్నపిల్లల ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమం ద్వారా ఉద్యోగులు అనేక విషయాలపై అవగాహన చేసుకోవచ్చని అన్నారు.ముందుజాగ్రత్త, సరైన సమయంలో చికిత్స తీసుకోవడం వల్ల అనారోగ్యం బారిన పడకుండా రక్షించుకోవచ్చని ఆయన చెప్పారు. శ్వేత డైరెక్టర్ ప్రశాంతి శ్వేత కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా జీవన శైలి రుగ్మతలపై ముద్రించిన పాకెట్ పుస్తకాన్ని వీరు ఆవిష్కరించారు. అత్యధిక షుగర్ లెవల్స్ తో బాధపడుతున్న ఉద్యోగులకు కిట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అధికారులు ,ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాళ్ళబుదుగురు సబ్ స్టేషన్ నందు విద్యుత్ షాక్‌కు గురైన యువకుడు





శాంతిపురం, ఫిబ్రవరి 11, మనం న్యూస్: మండలంలోని రాళ్ళబూదుగురు సబ్ స్టేషన్ నందు ఆపరేటర్ నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ షాక్ కు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్న యువకుడు. స్థానికుల కథనం మేరకు రాళ్ళబూదుగురు సబ్ స్టేషన్‌లో ఆపరేటర్‌గా పని చేస్తున్నటువంటి ఉపేంద్ర స్టేషన్‌లోని ట్రాన్స్ ఫార్మర్‌కు ఫ్యూజ్ మార్చడానికి స్థానికంగా ఉన్నటువంటి గొల్లపల్లి గ్రామానికి చెందిన ఆర్ మురుగేష్ యువకున్ని సబ్ స్టేషన్ లోని కి పిలిచి బలవంతంగా ట్రాన్స్ఫార్మర్ కు ఫ్యూజ్ మార్చడానికి ఎలాంటి భద్రతా చర్యలను పాటించకుండా పవర్ సప్లై ఉన్నటువంటి విషయాన్ని కూడా గమనించకుండా ట్రాన్స్‌ఫా ర్మర్ లోనికి ఎక్కించిన మురుగేష్ అనే వ్యక్తికి షాక్ తగిలిన వెంటనే స్పదించకుండా అక్కడి నుండి పరారయ్యాడు. సంఘటన గమనించిన స్థానికంగా రాతి పనులు చేసుకున్నటువంటి గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకుని ట్రాన్స్‌ఫార్మర్ లో విద్యుత్ షాక్ వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్నటువంటి వ్యక్తిని కిందకు దించి 108 అంబులెన్స్ ద్వారా అతనిని పిఈఎస్ మెడికల్ కాలేజ్ తరలించారు. హాస్పిటల్లో అతని పరిస్థితి ప్రస్తుతం కిష్టం గానే ఉందని 24 గంటల వైద్యం అందిం చిన తర్వాతే ఏదో ఒకటి చెప్పగలమని వైద్యులు తెలిపారు. ఈ సంఘ టనపై మురుగేశ్ తల్లి మునెమ్మ రాళ్ళబూదుగురు పోలీస్ స్టేషన్ నందు సంబంధిత ఆపరేటర్ ఉపేంద్ర పై ఫిర్యాదు చేశారు,మా కుటుంబానికి జీవనాధారమైన నా కుమారుడిని బలవంతంగా ట్రాన్స్‌ఫార్మర్ ఎకి ్కంచి నా కుమారుడిని ఈ విధంగా జరగడానికి కారణమయ్యారని తెలిపారు. గొల్లపల్లి, శెట్టిగాని కురుబూరు గ్రామస్తులందరూ సబ్ స్టేషన్ ముందు బైఠాయించి ఈ విధంగా అవటానికి కారణమైన వారిపై కఠిన చర్య తీసుకోవాలని సబ్ స్టేషన్ నందు పనిచేస్తున్న ఆపరేటర్లందరూ ఎప్పుడు మద్యం సేవించి వారి యొక్క విధులను సక్రమంగా నిర్వహించడం లేదని గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటనపై రాళ్ళబూదుగురు సబ్ స్టేషన్ చెందిన ఇంచార్జ్ ఏ ఈ వి నాగరాజు ను వివరణ కోరగా ఈ సంఘటనకు కారణమైనటువంటి వ్యక్తి కాంట్రాక్ట్ పద్ధతి ద్వారా పనిచేస్తున్నాడని సంబంధిత కాంట్రాక్టర్కు కూడా విషయం పై తెలియపరచామని ఈ సంఘటన కారణమైనటువంటి ఉపేంద్ర ను విధుల నుంచి తొలగించి, విద్యుత్ షాక్ కు గురి అయినటువంటి మురుగేష్ కు విద్యుత్ శాఖ ద్వారా ఆదుకుంటామని పత్రికా ముఖంగా తెలియజేశారు.

## కన్వీనర్లు, గృహ సారధులు గెలుపు రధసారధులు కావాలి

- ఇరగం సుబ్బారెడ్డి



కురబలకోట, ఫిబ్రవరి 11, మనం న్యూస్: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు అంకిత భావంతో పనిచేయాలని నియోజక వర్గ వైకాపా పార్టీ పరిశీలకులు ఇరగం సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. మండలానికి సంబంధించి శనివారం కనసానివారిపల్లె గ్రామ సర్పంచ్ ఆర్కే కృష్ణారెడ్డి ఇంటి వద్ద జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామ వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అర్హులం దరికీ పథకాలు అందేలా చూడాలన్నారు. పెద్దమండ్యం రెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధి మరెక్కడా జరగలేదన్నారు. ప్రజలు అడిగినవి అడగనివి కూడా ఎమ్మెల్యే నెరవేర్చార న్నారు. రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. జడ్పీటీసీ బైసాని జ్యోతి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వంలో చేపట్టని విధంగా సీఎం జగన్ పథకాల వర్షం కురిపించాడన్నారు. లబ్ధిపొందని కుటుంబం లేదని చెప్పవచ్చన్నారు. ఎంపీపీ బి. దస్తగిరి మాట్లాడుతూ సీఎం జగన్ లా పథకాలు అమలు చేసిన సీఎం దేశంలో మరొకరు లేరన్నారు. ఇది రాష్ట్ర ప్రజల అదృష్టమన్నారు. జగన్ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఎన్వి రమణారెడ్డి మాట్లాడుతూ జగన్ లా ఏ సీఎం పీఎం కూడా పథకాలు అమలు చేయడం లేదన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఈ ప్రభుత్వంకు గల తేడాను ప్రజలకు వివరించాలన్నారు. ఏ పథకాల ద్వారా లబ్ధిపొందింది లబ్ధిదారుల ఇంటికి వెళ్లి చెప్పాలన్నారు. ఇచ్చిన హామీలన్నీ జగనన్న నెరవేర్చాడన్నారు. సర్పంచ్ ఆర్కే కృష్ణారెడ్డి మాట్లాడుతు చంద్రబాబు పబ్లిసిటీకి పచ్చ పత్రికలు ఉన్నాయని సీఎం జగన్ ను సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులే పబ్లిసిటీగా చురుగ్గా పనిచేయాలన్నారు.డీఆర్, ఉమాపతిరెడ్డి, కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ ఎని. రమణారెడ్డి, ఆర్ కృష్ణారెడ్డి, ఆర్సీ ఈశ్వర్రెడ్డి, గంట్ల సురేంద్ర, కోళ్ల వాసుదేవరెడ్డి, వసంతరెడ్డి, ప్రభాకర్రెడ్డి, సురేంద్ర రెడ్డి, బండపల్లె కృష్ణారెడ్డి, శివశంకర్, రెడ్డి, ఈశ్వర్, నాగరత్న, పీఆర్ కులదీప్ రెడ్డి, లోకేష్, రాజశేఖర్, మోహన్, మొలక గోపాల్ రెడ్డి, వేణుగోపాలరెడ్డి, సిద్దల ఉదయ్, జాకీర్ హుస్సేన్, ఇస్మాయిల్, ఆమాన్, శెట్టి బానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ తరఫున ఉచిత వైద్య శిబిరం



కుప్పం, ఫిబ్రవరి 11, మనం న్యూస్: : కుప్పం లయన్స్ క్లబ్ వారి సేవా కార్యక్రమాలు పేదవారికి మరింత చేరువ అవుతున్న తరుణంలో పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా మారుమూల పేద ప్రజలకు కూడా సేవలు అందాలనే ఉద్దేశ్యంతో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగానే ప్రతి రెండవ శనివారం నాడు లయన్స్ క్లబ్ వారు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ వైద్య శిబిరానికి మానవతా దృక్పథంతో ముందుకొచ్చి మానవ సేవే మాధవ సేవగా భావించిన కుప్పం స్థానిక పి.ఇ.ఎస్ ఆస్పత్రి వారు ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న పేదవారికి ఉచిత వైద్య సేవలతో పాటు కంటి శాస్త్ర చికిత్సలు కూడా చేస్తునట్టు లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా. ఎ.మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా. ఎ. మహేష్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరానికి మేము సైతం అంటూ ముందుకొచ్చిన కుప్పం ప్రాంత స్థానిక పి. ఇ .ఎస్ . ఆసుపత్రి వారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఉచిత వైద్య శిబిరంలో దాదాపు వందకు పైగా పాల్గొని వైద్య సేవలను పొందినట్టు ఆయన తెలిపారు. అందులో 30 మందిని వైద్యులు శస్త్ర చికిత్సకు సిఫార్సు చేసినట్లు ఆయన తెలిపారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి మధ్యాహ్నం భోజన సదుపాయాలను స్థానిక బి. ఆర్.డి ఆసుపత్రుల అధినేత డా.సురేష్ ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్పం లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ రవీంద్రనాథ్, ట్రెజరర్ సెంథిల్, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ సెల్వం, క్లబ్ డైరెక్టర్స్ డా.సురేష్, శివ, నితిన్,ప్రసాద్, పి.ఇ.ఎస్. ఆసుపత్రి వైద్యులు మరియు విద్యార్థులు, కుప్పం ఇంజనీరింగ్ కళాశాల మరియు డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థిని, విద్యార్థులు, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లాలోకి యువగళం పాదయాత్ర

- జిల్లా ఎస్పీకి వివరాలతో పత్రం అందజేసిన టీడీపీ నాయకులు



తిరుపతి, ఫిబ్రవరి 11, మనం న్యూస్: తిరుపతి జిల్లాలోనికి యువగళం పాదయాత్ర ప్రవేశించనున్న సందర్భంగా తిరుపతి టిడిపి ఇన్చార్జి మున్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో పాదయాత్ర కు సంబంధించిన వివరాల పత్రమును ఎస్పీకి అందజేశారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ కలిసి ఎస్పీ కార్యాలయం వద్ద తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జిమన్నారు సుగుణమ్మ ఆధ్వర్యంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర మన తిరుపతి జిల్లా లో ప్రవేశించు సంధర్భంగా తిరుపతి జిల్లా ఎస్పికి పాదయాత్ర సంభందించి వివరములు సంబంధించిన పత్రము ఎస్పీ అందుబాటులో లేనందువలన అడ్మిన్ ఎస్. పి. వెంకట్రావు కి అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ ,రాష్ట్ర నాయకులు సూరా సుధాకరరెడ్డి, తిరుపతి పట్టణ అధ్యక్షులు వట్టికుంట చినబాబు , వూకా విజైకుమార్ , ,కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ , మహేష్ యాదవ్, నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## దళిత హరిజనవాడ స్మశాన వాటిక దారి ఆక్రమణ



చంద్రగిరి, ఫిబ్రవరి 11, మనం న్యూస్ : మండల పరిధి. మామండూరు దళిత హరిజనవాడ స్మశాన వాటిక దారి ఆక్రమణ చేశారు. శనివారం అఖిలభారత అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతమాకుల పుణ్యమూర్తి మామండూరు హరిజనవాడను సందర్శించారు. స్మశాన వాటిక దారిని అదే గ్రామానికి చెందిన దామోదర్ నాయుడు ఆక్రమించుకొని దారి అడ్డంగా గోడ నిర్మించారని ఆయనకు గ్రామస్తులు వెల్లడించారు. ఈ విషయాన్ని చంద్రగిరి పోలీసులకు ఫిర్యాదు చేయగా వాళ్ళు ఘటన చేరుకుని, పరిశీలించారు. అంబేద్కర్ ఆశయ పోరాట సమితి నాయకులు దామోదర్ నాయుడు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, చంద్రగిరి తహశీల్దార్ శిరీష కు సోమవారం చేస్తామని నాయకులు వెల్లడించారు. సర్వే చేసి న్యాయం చేస్తారని ఆశిద్దాం... లేని పక్షంలో ప్రభుత్వ జీవోల ప్రకారం సమస్యని పరిష్కరించుకుందాం... అని చింతమాకుల పుణ్యమూర్తి అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ పోరాట సమితి అధ్యక్షులు బాదురు ఎల్లయ్య, నాగరాజ, బాలయ్య, కృష్ణయ్య, నవీన్, హరిజనవాడ గ్రామస్తులు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఎఫెక్ట్

- వాల్మీకి కమ్యూనిటీ భవన నిర్మాణ భూమిపూజ వాయిదా
- బసినికొండ వాల్మీకి సంఘం నాయకులు వెల్లడి



మదనపల్లి, ఫిబ్రవరి 11, మనం న్యూస్: ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో గత రెండురోజుల నుంచీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో వాల్మీకిసంఘం పెద్దలు డాక్టర్ శివ, దొడ్డిపల్లి ఆనంద ఆధ్వర్యంలో ఆదివారం జరగాల్సిన మహర్షి వాల్మీకి కమ్యూనిటీ భవన నిర్మాణ భూమిపూజ వాయిదా పడినట్లు వాల్మీకిసంఘం నాయకులు తెట్టు చిన్నరెడ్డి, రాధాకృష్ణ, పెదరాయుడు నరసింహులు, బసినికొండ చలపతి, పాకాలహరి వెల్లడించారు. భూమిపూజకు రాష్ట్ర పంచాయతీ రాజ్, భూగర్భగనులు శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పార్లమెంట్ ప్యానెల్ స్పీకర్, రాజంపేట ఎంపీ మిథున్రెడ్డి, మదనపల్లె ఎమ్మెల్యే నవాజ్బాష, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాధరెడ్డి, చిత్తూరు ఎంపి రెడ్డెప్ప, ఎంపీ తలారి రంగయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరు కానున్న నేపథ్యంలో.. శాసనమండలి ఎన్నికల ప్రకటనతో కోడ్ అమలులోకి వచ్చింది. మదనపల్లెలోని బసినికొండ పంచాయితీ డ్రైవర్స్ కాలనీ సమీపంలో ఈనెల12న ఆదివారం జరగాల్సిన వాల్మీకి మహర్షి కమ్యూనిటీ భవన నిర్మాణ భూమిపూజ కార్యక్రమం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా పడినట్లు వాల్మీకిసంఘం నాయకులు వెల్లడించారు. దీంతో మహర్షి వాల్మీకి కమ్యూనిటీ భవన నిర్మాణ భూమిపూజ వాయిదా వేయడం జరిగింది. తదుపరి కార్యక్రమం ఎమ్మెల్సీ ఎన్నికల అనంతరం తేదీలు ఖరారు చేసి.. పత్రిక ప్రకటనల ద్వారా తెలియజేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో వాల్మీకిసంఘం నాయకులు తెట్టు చిన్నరెడ్డి, పాకాల హరి, రాధాకృష్ణ, కట్టుబావి చలపతి, బసినికొండ చలపతి, శివరాజ్, వెంకటస్వామి, కనుగొండ శ్రీనివాస్, టి.వెంకటరమణ, కానుమాకుల గణేష్, కె.గంగులు, పి.రమేష్, నిమ్మనపల్లె, కృష్ణప్ప, కె.కార్తీక్, ఎం.సూరి, టీవీ శీన తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీపై చర్యలు తీసుకోవాలి

### ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మనోహర్‌ని పరామర్శించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు



గోరంట్ల, ఫిబ్రవరి 11, మనం న్యూస్: గోరంట్ల మండలంలో ఉన్నటువంటి బెస్ట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ యాజమాన్యం అధిక ఫీజుల పేరుతో విద్యార్థులను వేధింపులకు గురిచేస్తున్నారనీ, అందుకే 4వ సంవత్సరం చదువుతున్నటువంటి మనోహర్ అనే విద్యార్థి ఆత్మహత్య యత్నానకు పాల్పడినట్లు ఏఐఎస్ఎఫ్ నాయకులు తెలిపారు, అయితే ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మనోహర్ ని ఏఐఎస్ఎఫ్, సీపీఐ నాయకులు హిందూపురం ప్రభుత్వాసుపత్రికి వెళ్లి పరామర్శించి విద్యార్థికి విద్యార్థి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బెస్ట్ యూనివర్సిటీ యాజమాన్యం అక్రమంగా అధిక ఫీజులు వసూలు చేయడం విద్యార్థులు యాజమాన్యంపై ప్రశ్నించిన వారిని సస్పెండ్ చేయడం, సెమిస్టర్ ఫీజులు అధికంగా పెంచడం, 50 రూపాయల కట్టకపోయినా 5000 రూపాయలు ఫైన్ వేయడం లాంటి నిర్ణయాలు యాజమాన్యం తీసుకోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురికావడం జరుగుతోందని అన్నారు. ఇప్పుడు ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థి కూడా అగ్రికల్చర్ నాలుగో సంవత్సరం కావడంతో ప్రశ్నిస్తే ఎక్కడ సస్పెండ్ చేసి తన జీవితాన్ని నాశనం చేశారని భయంతో మానసికంగా ఒత్తిడికి లోనవడం వల్ల ఆత్మహత్య చేసుకోవడానికి యాజమాన్యం ప్రేరేపించిందని అన్నారు. అధిక ఫీజులు ఎందుకు చెల్లించాలో విద్యార్థులు అర్థం కాక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ఈ బెస్ట్ యూనివర్సిటీ యాజమాన్యంపై చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేకపోతే భవిష్యత్తులో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వ ర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం సిపిఐ పట్టణ కార్యదర్శి వినోద్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమృత్ సరోవర్ పనులను పరిశీలించిన పీడీ రామాంజనేయులు



లేపాక్షి, ఫిబ్రవరి 11, మనం న్యూస్: లేపాక్షి మండల పరిధిలోని లక్కేపల్లి చెరువులో ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన అమృత్ సరోవర్ పనులను( డి డబ్ల్యు ఎం ఏ) పి. డి. రామాంజనేయులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన ఎంత పని జరిగింది అని స్థానిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.10000 క్యూబిక్ మీటర్లు లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటికి 2300 క్యూబిక్ మీటర్లు పూర్తి చేశామని మిగిలిన పని రెండు నెలలలో పూర్తి చేస్తామని స్థానిక సిబ్బంది పి డి కి వివరించారు.తదనంతరం కూలీలతో పి డి రామాంజనేయులు మాట్లాడటం జరిగింది.మీకు రోజువారీ కూలి 257 రూపాయలు తగ్గకుండా పని కల్పిస్తున్నారా అలాగే బిల్లులు సకాలంలో పడుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.దీనికి బిల్లులు సకాలంలో పడటం లేదని పెండింగ్ పడుతున్నాయని సమాధానం ఇచ్చారు.పెండింగ్ బిల్లులు పూర్తి ఆయ్యేల చర్యలు తీసుకుంటామని పి డి రమానాజినేయులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో (డి డబ్ల్యు ఎం ఏ ).పి. డి వెంట ఏ పి డి శివానంద నాయక్ మరియు స్థానిక ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు .

## వైసీపీలోకి భారీగా వలసలు



మడకశిర, పిబ్రవరి 11, మనం న్యూస్: అధికార పక్షం వైసిపి లోకి టిడిపి,కాంగ్రెస్ పార్టీల నుంచి భారీగా వలసలు ప్రారంభ మ య్యాయి. మడక శిర మండలంలోని గౌరిపురం గ్రామానికి చెందిన సుమారుగా 50 కుటుంబాలు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి సమక్షంలో ఆ కుటుంబాలు వైసిపిలో చేరారు.వలసలు వచ్చిన నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వైసిపి తీర్థం తీసుకున్న వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తాము ఎంపీపీ కవిత సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి మరింత బలోపేతం చేసేం దుకు అధికార పార్టీలో చేరడం జరిగిందన్నారు.జగనన్నను మరొక్క సారి సిఎం చేసుకునే దిశగా తమవంతు పాటుపడుతమని వారు ప్రతిన భూనారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ ఎస్.జయరాజు,జెసిఎస్ కన్వీనర్ నాగేంద్ర, కౌన్సి లర్లు అంజన్ యాదవ్,శ్రీనివాస్,ఎస్సీసెల్ నాయకుడు మంజునాథ్, నాయకులు రంగనాథ్,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ నారాయణ స్వామికి సన్మానం



ధర్మవరం. ఫిబ్రవరి 11, మనం న్యూస్: అనంతపురం జిల్లా నార్పల మండలం బి. పప్పూరు నివాసి మా ల్యవంతం నారాయణ స్వామికి గౌరవ డాక్టరే ట్ లభించడంతో శనివారం ఆయనను ధర్మవరం మండలం తుంపర్థి గ్రామంలో సత్కరించారు. ఆయన హార్మోనిస్టుగా, కళాకారుడిగా వాస్తు జ్యోతిష్య శాస్త్రజ్ఞులు, ఆధ్యాత్మిక గురువుగా అందిస్తున్న సేవలను గుర్తించిన ఆసియా వేదిక్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా సంస్థలు ఇటీవల హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో అవార్డును ప్రధానం చేయడం జరిగింది.తెలంగాణ ఫిలిం ఛాంబర్ అసోషియేషన్ సభ్యులు రామకృష్ణ గౌడ్, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా వ్యవస్థాపకులు ఆకుల రమేష్ ల చేతులమీదుగా నారాయణ స్వామి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. అనంతపురం జిల్లా వ్యక్తికి డాక్టరేట్ లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అనంతపురం జిల్లా కళాకారులు,ఆధ్యాత్మిక గురువులు, శిష్య బృందాలు కలసి ఆయనకు ధర్మవరం మండలం తుంపర్తి గ్రామంలో ఘనంగా సత్కరించారు.

# అనంత ప్లానింగ్‌లో.. ఏటా రూ.100 కోట్లు బొక్కేస్తున్నారు!!

**ఎవరికి వారే బహిరంగ వసూళ్లు**

**పెద్ద మొత్తాల కోసం 14 శాతం పన్ను లేకుండా అనుమతులు**

**ఏ అనుమతులు లేనివి వందల సంఖ్యలో**

**నగరంలో నూటికి 90 శాతం నిబంధనలకు విరుద్ధమే**

**చక్రం తిప్పుతున్న పలువురు జూనియర్ ఎల్‌టీపీలు**



అనంతపురం లీగల్, ఫిబ్రవరి 11, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక లోటు ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు ప్రతి సంక్షేమాన్ని దరిచేస్తున్నారు. అదేవిధంగా ఆయన సైన్యంగా భావించబడే అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి గడపగడపకు తిరుగుతూ జనంలో మంచి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకుంటున్నారు. అయితే అనంతలోని ఆ కొందరు అక్రమ సంపాదనే లక్ష్యంగా, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే పరమావధిగా అనంత నగరపాలక సంస్థలోని ప్లానింగ్ విభాగాన్ని మార్చేస్తున్నారు. ఈ విభాగం లో ఇద్దరు ఏసీపీలు ( అసిస్టెంట్ సిటీ ప్లానర్లు ), ఒక టిపిఎస్, ఇద్దరు బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు ఉన్నారు. వాస్తవంగా ఉండాల్సిన సిబ్బంది కంటే తక్కువే ఉన్నారు అయితే. సిబ్బంది కొరత అని చెప్పడానికి వీల్లేదు. నగరంలోని 70 కి పైగా ఉన్న సచివాలయాల్లో 60 మందికి పైగానే వార్డ్ ప్లానర్స్ కూడా ఉన్నారు. ప్రభుత్వం సైతం ఉడుకు రక్తానికి 'వార్డు ప్లానర్స్' ఉద్యోగులుగా అవకాశం ఇచ్చింది. వారు సైతం ప్రభుత్వం ఇచ్చిన అవకాశానికి తగ్గట్టుగానే విధులు నిర్వహించి అందరి చేత శభాష్ అనిపించుకుందామని మొదట్లో ఎంతో ఆరాటపడ్డారు. అయితే వారి ఆశలు ఆదిలోనే తుంచి వేయబడ్డాయని, ఇక్కడి ధనదాహానికి, అవినీతి ప్రవాహానికి తాళలేక తానా అంటే తందానా అనట్లుగా తయారైపోయింది పాపం వారి వ్యవహారం. నగరపాలక లోని ప్లానింగ్ అధికారులు, ఆ పై అధికారి వ్యవహారం అదేదో సామెత చెప్పినట్లుగా... తిక్కల వాడు తిరునాళ్లకు వెళితే ఎక్కదిగా సరిపోయిందట అన్నట్లు చేయాల్సిన పనులు వదిలిపెట్టి చేయకూడనివి కేవలం సొంత లాభం కోసమే చేస్తున్నారు. వీరి ధన దాహం ఫలితం వెరసి అక్షరాల ఏటా రూ, 100 కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందంటే నమ్మక తప్పదం లేదు. మనం దినపత్రిక ఒక టీం గా చేసిన నిశిత పరిశీలనలో ఎన్నో విషయాలు ఇలా వెలుగులోకి వచ్చాయి...అనంత నగర పాలకలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో అక్రమ వసూళ్ల దందా రోజురోజుకు పెరిగిపోతుంది. ఒక్కో రకమైన నిర్మాణాలకు ఒక రకమైన రేటును ఇక్కడ ఫిక్స్ చేసుకున్నారని అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. అదనపు నిర్మాణాలు, అనధికారిక సెల్లార్లు, అనధికారిక సెల్లార్లో షాపు రూములు, ఏ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే మరో రేటు, 14% పన్ను లేకుండా మినహాయింపు ఇస్తే అందులో సగం ఇలా మొత్తానికే ఎసరెట్టి ప్రభుత్వ ఖజానాకే కన్నం పెడుతున్నారు. అనంతనగరంలోని 50 డివిజన్లో ఏ డివిజన్ తీసుకున్న నూటికి 90 శాతం నిబంధనలకు విరుద్ధంగా ఏర్పడుతున్న నిర్మాణాలే. పక్కా ప్రణాళికతో ఏ ఫైల్ ఎవరికి పోవాలి ఒక భవన నిర్మాణ అనుమతి పొందాలంటే ఇక్కడ చాలా కష్టమే. అది కూడా ఒక ఫైలు ఏ అధికారి అండి ఏ అధికారికి పోవాలన్నది కూడా ముందుగానే ఫిక్స్ చేసుకుంటారని తెలిసింది. అయితే ఒక ప్రముఖ దినపత్రికలో ఓ చిన్నపాటి రెండు కథనాలు వచ్చాయనే కారణంతో సంబంధం లేని అధికారులకు సైతం మెమోలను జారీ చేసి, ప్లానింగ్ డైరెక్టర్ కు ఫిర్యాదు కూడా ఇక్కడి ఓ ముఖ్య అధికారి చేశారని తెలిసింది. ఇక్కడ జరుగుతున్న అవినీతిపై డిఎంఏ స్థాయి అధికారులు దృష్టి పెడితే ఇక్కడి ముఖ్య అధికారిపై కూడా చర్యలు తప్పవన్నది మనం వాదన. అది ఎలా అంటే అనుమతులు లేని భవంతులపై చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేసే ఆ ముఖ్య అధికారి, నోట మాట కాకుండా లిఖితపూర్వకంగా ఆదేశాలిస్తే మేమెందుకు చర్యలు తీసుకోము అంటున్నారు ఇక్కడి పలువురు ప్లానింగ్ అధికారులు.

**ఎవరికి వారే అందిన కాడికి**

అనంత నగరంలో వారు వీరు అనే తేడా లేకుండా కొందరు మినహా పలువురు కార్పొరేటర్లు, ప్లానింగ్ అధికారులు ఎవరికి వారే అందిన కాడికి అనుమతులు లేని భవంతుల వద్ద అక్రమ వసుళ్ళకు పాల్పడుతూ అనధికారిక కట్టడాలను ప్రోత్సహిస్తున్నారన్నది వినికిడి. కొన్ని సందర్భాల్లో ఇక్కడి కొందరు ప్లానింగ్ అధికారులు ఏకంగా పైనుండి కిందిస్థాయి పాలకులు, అధికారుల పేర్లను, దర్యాప్తు సంస్థల అధికారులను సైతం ఈ అక్రమ వసూళ్లకు తెగ వాడేస్తున్నారని తెలిసింది.

**దర్యాప్తు సంస్థల అధికారులకు నెలమాముళ్లంటూ పుకార్లు**

అవినీతి, అక్రమార్కులను గాళం వేసి పట్టే దర్యాప్తు సంస్థల అధికారులపై సైతం నెల మామూళ్ల ఆరోపణలు తప్పడం లేదు. గతంలో ఒక టీం గా దాదాపు 40 మంది ఏసీబీ అధికారులు నగరపాలక ప్లానింగ్ విభాగం పై తనిఖీలు నిర్వహించారు.

ఇదే కాదు సుమీ విజిలెన్స్ పై కూడా ఆరోపణలు తప్పడం లేదు. వారు ఇటువైపు రారని, రాకుండా వారికి అందించాల్సినవి అందిస్తున్నామని కార్యాలయంలో కొందరు చర్చించుకోవడం మనం కట్టబడింది. ఇప్పటికైనా దర్యాప్తు సంస్థలతోపాటు డిఎంఏ స్థాయి అధికారులు ఈ ప్లానింగ్ విభాగంపై దృష్టి పెట్టి ప్రతియేటా రూ,కోట్లు ప్రభుత్వానికి పడుతున్న గండిని పూడ్చాలని పలువురు అనంత ప్రజానీకం, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగనన్న అభిమానులు కోరుతున్నారు.

# బెస్ట్ యూనివర్సిటీ ఎదుట విద్యార్థుల భారీ ఆందోళన

**విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి కారణమైన ప్రోవీసిని సస్పెండ్ చేయాలి**

**వివిధ కారణాలతో సస్పెండ్ చేసిన విద్యార్థులను చేర్చుకోవాలి**

**విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే**

**కళాశాలకు వెళ్ళమంటూ విద్యార్థుల ఆందోళన**

**నాలుగు రోజులు గడువు కావాలని కోరిన రిజిస్టర్ సుబ్రహ్మణ్యం**



గోరంట్ల, ఫిబ్రవరి 11, మనం న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలంలోని కమ్మలవాండ్లపల్లి వద్ద గల భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ టెక్నాలజీ విశ్వవిద్యాలయంలో కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వెంటనే అలాంటి వారిని పాఠశాల నుండి సస్పెండ్ చేసి పంపాలని డిమాండ్ చేస్తూ శనివారం బెస్ట్ కళాశాల ఎదుట పెద్ద ఎత్తున మండుటెండలో విద్యార్థులు బైఠాయించి ధర్నా కార్యక్రమం నిర్వహించారు, అయితే శుక్రవారం కొత్తచెరువు మండలానికి చెందిన మనోహర్ నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని పరీక్ష రాయనివ్వకుండా 5000 అదనంగా ఫైన్ వేస్తూ ఫీజు చెల్లించిన, ఎమ్మెల్యే తోనే ఫోన్ చేయిస్తావా అంటూ అతనిపై దుర్భాషలాడి పరీక్షను రాయినివ్వకుండా అడ్డుకొని సెక్యూరిటీతో గెంటించడంతో విద్యార్థి మనోహర్ పురుగుమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు, ఈ సంఘటన సంచలనం కావడంతో ఆగ్రహించిన విద్యార్థులు మరియు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు అరుణ్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షులు శశిధర్, రాజేష్ తదితరులు బెస్ట్ కళాశాల వద్దకు చేరుకొని విద్యార్థుల సమస్యలు తెలుసుకుని బైఠాయించి వారికి మద్దతు పలికారు, ఈ సందర్భంగా విద్యార్థులతో దురుసుగా ప్రవర్తిస్తున్న ప్రోవిసి ఛత్రఈ సెల్వన్, మరియు రాజన్న, గంగరాజు లను వెంటనే సస్పెండ్ చేయాలని వారిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు, ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒక గంట వరకు కళాశాల ఎదుట బైఠాయించి ఆందోళనకు దిగారు, సంఘటన తెలిసిన వెంటనే సిఐ సుబ్బరాయుడు సిబ్బందితో అక్కడికి చేరుకొని కళాశాల సిబ్బందితో రిజిస్టర్ సుబ్రహ్మణ్యం తో చర్చించి విద్యార్థుల కు న్యాయం చేయాలని కోరారు, పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రిజిస్టార్ తో విద్యార్థులు ప్రోవీసి చేస్తున్న అన్యాయాన్ని వివరించారు, అయితే గురువారం వరకు తమకు గడువు ఇవ్వాలని తప్పనిసరిగా విద్యార్థుల డిమాండ్లను పరిష్కరిస్తామని, వారిపై కూడా చర్యలు తీసుకునేలా బోర్డు సమావేశంలో చర్చిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు తమకు న్యాయం జరిగేంత వరకు పోరాటం సాగిస్తామని, విద్యార్థి మనోహర్ ఆత్మహత్యాయత్నానికి కారణమైన వారిపై వెంటనే కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు, ప్రధానంగా సస్పెండ్ చేసిన విద్యార్థులను వెంటనే కళాశాలలోకి అనుమతించాలన్నారు, యూజీసీ నిబంధనల మేరకు యూనివర్సిటీలో ఫీజులు వసూలు చేయాలన్నారు, ఫైన్స్ సిస్టంను రద్దు చేయాలని, కళాశాలలో పోగొట్టిన సర్టిఫికెట్లను వెంటనే తెప్పించాలన్నారు, హాస్టల్ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, గంగరాజు, అర్చన, చిదంబరం, రాజన్న లను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు, ల్యాబ్ పరికరాలను ఏర్పాటు చేయాలని, యు జి సి నిబంధనలు మేరకే యూనివర్సిటీని నిర్వహించాలని విద్యార్థులు తమ డిమాండ్లను పరిష్కరించాలని లేకుంటే సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు వదిలేది లేదని, రిజిస్టర్ సుబ్రహ్మణ్యం మరియు ఏఐఎస్ఎఫ్ నాయకులకు, సిఐ సుబ్బరాయుడు కు వివరించారు.

## ఘనంగా పండిత్ దీన్ దయల్ ఉపాధ్యాయ వర్ధంతి వేడుకలు



గోరంట్లఫిబ్రవరి 11మనం న్యూస్: భారతీయ జన సంఘ మాజీ అధ్యక్షు డు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, భారతీయ జన సంఘం లో ఏకాత్మత మానవతావాదం సిద్ధాంతకర్త, పండిత్ దీన్ దయల్ ఉపాధ్యాయ వర్ధంతి వేడుకలను పట్టణంలోని జిఎం శేఖర్ స్వగృహంలో భారతీయ జనతా పార్టీ నాయకులు శనివారం నిర్వహించారు, ఈ సందర్భంగా పండిత్ దీన్ దయల్ ఉపాధ్యాయ చిత్రపటానికి మండల బిజెపి అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, పూలమాలవేసి మండల కార్యవర్గ సమావే శాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి బూదిలి సుదర్శన్ పాల్గొని పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గురించి కార్యకర్తలకు వివరించారు, ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి మేదర శ్రీనివాసులు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ రెడ్డి, మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ముంతాజ్, మైనారిటీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నజరుద్దీన్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, మండల ప్రధాన కార్యదర్శి అశోక్, ఓబీసీ మోర్చా సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చిట్టా ఖగేంద్ర, చేనేత సెల్ జిల్లా కో కన్వీనర్ వెంకటాచలం, మండల ఓబీసీ అధ్యక్షులు లక్ష్మీనరసు, ప్రధాన కార్యదర్శి అచ్చు వెంకటేష్, యువ మోర్చా మండల అధ్యక్షుడు నరేష్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కాచర్ల హరీష్, వానవోలు బాలకృష్ణ, బండా శీన, నున్న అరుణ్ మరియు మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గా ఎం.నరసింహ మూర్తి



లేపాక్షి మనం న్యూస్ ఫిబ్రవరి 11: లేపాక్షి మండలంలో గల అర్ జే హెచ్ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మండల అధ్యక్షులు బద్రి అధ్వర్యంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఇంచార్జ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మెడకుర్తి హరి విచ్చేయడం జరిగింది.ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ మండల కమిటీలు మార్పులు చేర్పులు నిర్ణయించారు. అదేవిధంగా గతంలో మండల ఉపాధ్యక్షులుగా పని చేసినటువంటి ఎం. నరసింహమూర్తిని మండల ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కోసం, గతంలో కూడా పార్టీ కోసం పార్టీ అభివృద్ధి కోసం కష్టపడ్డామని ఇప్పుడు మరింత బలంగా పని చేసి మండలంలో పార్టీని బలోపేతం చేస్తామని ఆయన తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్ర అధ్యక్షులు స్వామి వీర్రాజు కి జిల్లా అధ్యక్షులు వజ్ర భాస్కర్ రెడ్డికి, మండల ఇంచార్జ్ మేడకుర్తి హరికి, మండల అధ్యక్షులు బద్రికి ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శివ దత్త,నాయకులు గోవింద్ రెడ్డి,బాబు ప్రసాద్ ,నీరు ఆంజనేయులు,నాగభూషణం, శంకర్ ,నాగేంద్ర మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల అభివృద్ధ్యే లక్ష్యం

## వినాయక ఆటో యూనియన్ ఏర్పాటు

చిలమత్తూరు, ఫిబ్రవరి 11, మనం న్యూస్: మండల పరిధిలోని కొడి కొండ చెక్ పోస్ట్‌లో కార్మికుల అభివృద్ధ్యే లక్ష్యంగా, వినాయక ఆటో యూని యన్ ఏర్పాటు కార్యక్రమాన్ని శనివారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బయన్న హాజరై వారు మాట్లాడుతూ ఆటో యూనియన్ నాయకులు ఒకే తాటిపై ఉండి కష్టనష్టాల్లో కాపాడుకోవడానికి యూనియన్ ఏర్పాటు ముఖ్యమన్నారు పోలీస్ దాడులు, ఆర్టీవో దాడులలో యూనియన్ అండగా ఉంటుందన్నారు, దేశంలో 10,11 లక్షలు పైగా ఆటో డ్రైవర్లు ఉండగా, మన జగన్ ప్రభుత్వం,2.5 లక్షల మందికి మాత్రమే రూ10, వేలు ఇస్తున్నారు, మిగిలిన వారికి లేదు, అంతేకాక ప్రక్కన కర్ణాటక రాష్ట్రంలో, డీజిల్ లీటరు ధర, రూ 10,12, తక్కువ ఉండగా, మన రాష్ట్రంలో డీజిల్ పెట్రోల్ ధరలు పెంచేసి, ప్రతి ఆటో డ్రైవర్ నుండి దాదాపు8 లక్షల మంది ద్వారా రోజు డీజిల్ వేసుకొని రూ 30 వంతున ప్రభుత్వానికి వడ్డీ కడుతూ జగన్ ఖాతాలో జమ చేస్తున్నారన్నారు, మన రాష్ట్ర ప్రభుత్వము ఒక చేతితో రూ 10 వేలు, ఇస్తూ మరో చేతితో కోట్లు రూపాయలు డీజిల్ పెట్రోల్ ద్వారా లాక్కుంటున్నారన్నారు, ప్రజలపై కపట ప్రేమ చూపిస్తూ సొమ్ము సొమ్ము చేసుకుంటుందన్నారు, కావున మీ హక్కులు ఏమేమి ఉన్నాయో తెలుసుకోవడానికి, యూనియన్ అవసరమన్నారు, భవిష్యత్తులో ఏఐటీయూసీ ఆటో కార్మికులకు యూనియన్ అండగా ఉంటూ కార్మికుల జీవన విధానాన్ని మెరుగుపరచుకోవడానికి దోహదపడుతుందన్నారు. ఈ



కార్యక్రమంలో ఏఐటియుసి కదిరి ఆటో కార్మిక నాయకుడు మధు నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శులు జయ చంద్రారెడ్డి, బాలచంద్ర, ఏఐటియుసి నాయకులు నాగిరెడ్డి, దేవరాజు, వెంకటేశులు, నరేష్, సంతోష్ నాయక్, పురుషోత్తం, శ్రీనివాసులు, మంచి నాయక్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏళ్ల కల... నెరవేరిందిలా..!!

**పాతికేళ్ల నిరీక్షణకు తెర... సర్కిల్ ఆఫీస్ రీ ఎంట్రీ**

**ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే**

**త్వరలో ముహూర్తం ఖరారు**



ముదిగుబ్బ, ఫిబ్రవరి 11, మనం న్యూస్: ఎన్నో ఏళ్లుగా ముదిగుబ్బ సర్కిల్ కార్యాలయం కోసం ఎదురుచూస్తున్న వేళ రేపో, మాపో తీరినట్లుంది. పాతికేళ్ల నిరీక్షణకు తెర పడే రోజు దగ్గర పడింది. ఇక్కడ ఉన్న సర్కిల్ కార్యాలయాన్ని అప్పటి ప్రజాప్రతినిధులు నల్లమాడకు తరలించిన విషయం విధితమే. అయితే మళ్లీ ముదిగుబ్బకు సర్కిల్ కార్యాలయం రీ ఎంట్రీ ఇవ్వబోతోంది. ప్రస్తుత ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేసిన కృషి ఎట్ట కేలకు ఫలించింది. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ముదిగుబ్బ సర్కిల్ కార్యాలయాన్ని మంజూరు చేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో సుమారు రెండు నెలల కిందటే సర్కిల్ కార్యాలయానికి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నియమితులైన కంబగిరి రాముడు బాధ్యతలను స్వీకరించిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం ముదిగుబ్బ పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఆఫీస్ నిర్వహించడం కష్టతరంగా మారింది. ఈ నేపథ్యంలో కార్యాలయ భవనం కోసం పోలీసు అధికారులు అన్వేషణ సాగించారు. ఎట్టకేలకు దొరిగల్లు రోడ్డు లోని ఐకెపికి సంబంధించిన పాడుబడ్డ భవనాన్ని ఎంపిక చేసి వాటిని మరమ్మతులు చేయించారు. అంతకు ముందు అక్కడ మందు బాబులకు అడ్డాగా ఉండేది. దీంతో అక్కడ కంపచెట్లు ఏ పుగా పెరిగి భయానక వాతావరణాన్ని కల్పించేది. అలాంటిది నేడు అత్యంత సుందరంగా తీర్చి దిద్దారు. జేసీబీతో భవనం చుట్టూ వున్న కంప చెట్లను తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు. గుంతలను పూడ్చి చదును చేయించారు. భవనంలో విద్యుత్ సౌకర్యం కల్పించి, నీటి సౌకర్యం ఏర్పాటు చేయించారు. రంగులు వేయించడం జరిగింది. కార్యాలయానికి చేరుకునేందుకు తాత్కాలికంగా మట్టి రోడ్డును ఏర్పాటు చేయించారు. ఇలా అన్ని హంగులతో రూపుదిద్దుకుంది. ప్రస్తుతం భవనం కొత్త శోభను సంతరించుకుంది. అన్ని హంగులతో ప్రస్తుతం కార్యాలయం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. అయితే కార్యాలయానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడానికి పోలీసు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. రేపో, మాపో ముహూర్తం ఖరారు కానుంది. కార్యాలయం ప్రారంభించినట్లయితే ముదిగుబ్బ సర్కిల్ పరిధిలోకి ముదిగుబ్బతో పాటు పట్నం, తాడిమర్రి స్టేషన్ లు వస్తాయి. పాలనాపరమైన అంశాలను దృష్టిలో పెట్టుకొని ముదిగుబ్బలో కార్యాలయాన్ని స్థాపించడం హర్షించ దగ్గ విషయం. దీంతో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న సర్కిల్ కార్యాలయం మళ్లీ తిరిగి ప్రారంభం కానున్నది. గతంలో సర్కిల్ ఆఫీస్ కు వెళ్లాలంటే ఇక్కడి నుండి 30 కిలోమీటర్ల దూరంలో వున్న నల్లమాడకు వెళ్లాల్సి ఉండేది. అయితే ఇక నుండి ఆ బాధలు తీరినట్లే.

# ధ్వజారోహణంతో వైభవంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం





చంద్రగిరి, ఫిబ్రవరి 11, మనం న్యూస్ : శ్రీనివాస మంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం ఉదయం 8.40 నుండి 9 గంటల మధ్య మీనలగ్నంలో ధ్వజారోహణ ఘట్టంతో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణ నడుమ ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. అంతకుముందు ఉదయం 6.30 నుండి 8.15 గంటల వరకు స్వామివారి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవం ద్వారా తన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు ఒకమారు ముందుగా పర్య వేక్షిస్తారు. అనంతరం అర్చకులు విష్వక్సేన ఆరాధన, వాస్తుహోమం, గరుడ లింగహోమం, గరుడ ప్రతిష్ఠ, రక్షా బంధనం చేపట్టారు. మీన లగ్నంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి సమక్షంలో ధ్వజారోహణం నిర్వహించారు. ఇందులో వైఖానస శాస్త్రోక్తంగా గరుత్మంతుణ్ణి కొత్త వస్త్రంపై లిఖించి, పూజలు చేసి, ధ్వజస్తంభంపై ప్రతిష్టించారు. 18 గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం దీని లక్ష్యం. ఆలయ ప్రధాన కంకణబట్టార్ బాలాజీ రంగాచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు : జెఈవో వీరబ్రహ్మం జెఈవో వీరబ్రహ్మం మీడియాతో మాట్లాడుతూ, కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఫిబ్రవరి 11 నుండి 19వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు. కొవిడ్ కారణంగా రెండు సంవత్సరాల తర్వాత స్వామివారి వాహన సేవలు బయట జరుగుతున్నాయన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తుల కోసం విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టామన్నారు. శ్రీనివాసమంగాపురంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలను స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఫిబ్రవరి 15న గరుడసేవ, ఫిబ్రవరి 16న స్వర్ణరథోత్సవం, ఫిబ్రవరి 18న రథోత్సవం, ఫిబ్రవరి 19న చక్రస్నానం జరుగనున్నట్టు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 8 నుండి 9 గంటల వరకు, తిరిగి రాత్రి 7 నుండి 8 గంటల వరకు వాహనసేవలు వైభవంగా నిర్వహించనున్నట్లు వివరించారు. శనివారం రాత్రి 7 నుండి 8 గంటల వరకు స్వామివారు పెద్ద శేష వాహనంపై ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, వైఖానస ఆగమ సలహాదా రులు మోహన రంగాచార్యులు, ఏఈఓ గురుమూర్తి, సూపరింటెండెంట్ చెంగల్రాయులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఆలయ అర్చకులు, అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## టీటీడీ ఎస్వీబీసీ అడ్వైజర్ అడపా దుర్గను అభినందించిన వైఎస్ విజయమ్మ



కాట్రేనికోన, ఫిబ్రవరి 11, మనం న్యూస్: ముఖ్యమంత్రి శ్రీవైఎస్ జగన్మోహన్ రెడ్డి మాతృమూర్తి , వైసీపీ మాజీ గౌరవాధ్యక్షురాలు వైఎస్ విజయమ్మను టీటీడీ ఎస్వీబీసీ సలహదారు అడపా దుర్గ శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. హైదరాబాద్ లోని లోటస్ పాండ్ లోని ఆమె నివాసంలో కలిసి ఆశీస్సులు పొందారు. దైవ సన్నిధిలో సేవ చేసుకొనే అదృష్టం రావడం సంతోషమని మరింత కష్టపడి ఉన్నతికి ఎదగాలని ఆమె ఆశీర్వదించారు. కష్టాన్ని నమ్ముకొన్నవారికి దేవుని ఆశీస్సులు ఎల్లవేళా ఉంటాయని సలహదారుగా ఎన్నికైనందుకు అభినందించి నూతనవస్త్రాలతో విజయమ్మ సత్కరించి నట్లు దుర్గ తెలిపారు

## అభివృద్ధిని అడ్డుకోకండి..

**- వీలైతే మాతో సహకరించండి..**

**- లేనిపక్షంలో ప్రజలే మీకు బుద్ధి చెబుతారు...**



తిరుపతి ప్రెస్ క్లబ్, ఫిబ్రవరి 11, మనం న్యూస్ : పెద్ద కాపు లేఅవుట్ , తాతయ్యగుంట గంగమ్మ , ఆలయశీ అభివృద్ధి కోసం.. రోడ్ విస్తరణలో భాగంగా 11 మాస్టర్ ప్లాన్ ల అమలు కోసం పనులు జరుగుతుంటే .. టిడిపి నేతలు ఉద్దేశ పూర్వకంగా... ఈ ప్రాంత వైకాపా నేతలపై బురద జిల్లె ప్రయత్నం చేస్తున్నారని... 11వ డివిజన్ కార్పొరేటర్ భర్త , వైసిపి నేత దొడ్డ రెడ్డి మునిశేఖర్ రెడ్డి , ఆరోపణ చేశారు.. ప్రెస్ క్లబ్లో శనివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ... ఓ ప్రధాన పత్రికలో వచ్చిన వార్త కు తాను స్పందించానన్నారు.. గత పది సంవత్సరాల క్రితం టిడిపి పాలనలో తిరుపతి ని ఎంత అభివృద్ధి చేశారో వివరణ ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ నేతలకు సవాల్ విసిరారు.. తమ నాలుగు సంవత్సరాల కాలంలో భూమన నాయకత్వంలో తిరుపతి మహానగరంగా విస్తరిస్తున్నదని కొనియాడారు... ఏదైనా ఆరోపణ చేయాలనుకుంటే ఆధారాలతో మాట్లాడాలని హెచ్చరించారు... మరోసారి ఇలా ఆరోపణలు చేస్తే న్యాయపరంగా , ఆధారాలతో న్యాయస్థానశీ ముందు టిడిపి నాయకుల్ని నిలబెడతామన్నారు ... ఈ విలేకరుల సమావేశంలో వైసీపీ నేతలు భరణి యాదవ్ , మునికృష్ణారెడ్డి , తులసి యాదవ్ , వంశి , మురళి తదితరులు పాల్గొన్నారు.

## దళితవాడను సందర్శించిన పుణ్యమూర్తి



రేణిగుంట, ఫిబ్రవరి 11, మనం ప్రతినిధి : మామండూరు దళితవాడలో పర్యటించిన అఖిల భారత అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతమాకుల పుణ్యమూర్తి స్మశాన వాటిక కోసం ఏళ్ల తరబడి వాడుకలో ఉన్న దారిలో రోడ్డుకు అడ్డంగా గోడలు కట్టడం దారుణంఅర్ధరాత్రిలో కట్టిన గోడలను తొలగించి పోలీసులకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు విచారించి భాద్యులపై ఎస్సీ ఎస్టీ అట్రా సిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ సిపి ఓబులేసు, ఎంఆర్వో శిరీషల దృష్టికి సమస్యను తీసుకెళ్లాంసర్వే చేసి న్యాయం చేస్తారని ఆశిద్దాం... లేని పక్షంలో ప్రభుత్వ జీవో ల ప్రకారం సమస్యను పరిష్కరించుకుందాం ... చింతమాకుల పుణ్యమూర్తిఈ కార్యక్రమంలో పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను సాంప్రదాయబద్దంగా చూడకండి!

**-ప్రగతి ట్రస్ట్**




రేణిగుంట, ఫిబ్రవరి 11, మనం ప్రతినిధి: శ్రీకాళహస్తి రూరల్ మండలం ఎర్రగుడిపాడు గిరిజన కాలనీలో ప్రజాప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిరోధక చట్టం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రగతి ట్రస్ట్ శ్రీకాళహస్తి డివిజన్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు పేదరికం నిరక్షరాస్యత మేనరికపు వివాహాలు ప్రోత్సహించే పద్ధతిలో అవగాహన లోపంతోనే తల్లిదండ్రుల తమ పిల్లల పెళ్లిళ్ల బాధ్యతను తొందరగా పూర్తి చేసుకోవాలని నిర్ణయించుకోవడమే ఒక కారణమని ఏదేమైనా బాలికలకు వివాహ వయస్సు రాకుండా వివాహం చేయడం చట్టరీత్యా నేరమని ఇందుకు కారణమైన వారిని చట్ట పరిధిలోకి వస్తారని కనుక ఎట్టి పరిస్థితుల్లో బాల్యవాహన నిర్వహించరాదని తెలిపారు. బాల్య వివాహాలు బాలల హక్కులు హరించి వేస్తాయని బాల్యాన్ని చదువును ఆటపాటలను వ్యక్తిగత అభిప్రాయాలు అభిరుచులు వ్యక్తిగత ప్రతిభను చాటేందుకు అడ్డంకులు ఏర్పడతాయని చిన్న వయసులో బాల్యవాహాలు చేసుకోవడం వల్ల బాధ్యతలను పోషిస్తూ శారీరిక మానసిక ఆరోగ్యాన్ని స్వతంత్రతను కోల్పోతారని తెలిపారు అనంతరం ముచ్చువోలు గ్రామ సచివాలయం మహిళా సంరక్షణ కార్యదర్శి అనూష మాట్లాడుతూ విద్యతో పేదరికం జయించవచ్చునని విద్యతోనే అభివృద్ధి సాధించి స్థిరపడిన తర్వాత వివాహం చేసుకోవాలని తెలిపారు. బాల్య వివాహాలు చట్టం 2006 నిబంధనలు 2012 గురించి వివరించారు బాల్య వివాహాలు చట్టం గురించి అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించి బాలికలను వేధిస్తే చైల్ లైన్ 10 98 పోలీస్ హెల్ప్ లైన్ 100 కి సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతారని తెలిపారు. దిశా చట్టం గురించి కూడా వివరించారు అనంతరం నినాదాలతో బాల్యవాహాలు నిరోధించాలని బ్యానర్లతో గిరిజన గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిషోర్ బాలికలు మహిళలు ప్రజా ప్రగతి ట్రస్ట్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించిన జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్



ఉరవకొండ, ఫిబ్రవరి 11 మనం న్యూస్ : జనసేన అధినేత పవన్ కళ్యాణ్,నాదెండ్ల మనోహర్,జిల్లా అధ్యక్షులు వరుణ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉరవకొండ నియోజక వర్గంలో క్రియ శీలాక సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్ ప్రారంభించారు. జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్ మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రవేశ పెట్టిన క్రియ శీలక సభ్యత్వ నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి కార్యకర్త కి భరోసా కల్పించడానికి ప్రమాదవశాత్తు మరణించిన వారికి 5లక్షల భీమా చెక్కు, ప్రమాదంలో గాయపడిటే 50 వేలు హాస్పిటల్ ఖర్చులు పార్టీ నుంచి సహాయం చేసేలా చూస్తారని తెలియచేశారు.క్రియ శీలక సభ్యత్వ కార్యక్రమం ఫిబ్రవరి 10 నుంచి 28వరకు ఉంటుందని సభ్యత్వాా కావలసిన వారు జనసేన పార్టీ ఉరవకొండ నందు సంప్రదించలని తెలియచేశారు.ఈ కార్యక్రమం లో వజ్రకరూరు అధ్యక్షులు కేశవ్, విడపనకల్లు మండల అధ్యక్షులు గోపాల్, బెలుగుప్ప అధ్యక్షులు సుధీర్, జనసేన నాయకులు రాజేష్, హరిశొంకర్ నాయక్, తిలక్, సురేష్, గోపి ,నారాయణ, తిప్పయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.ఉరవకొండ నియోజకవర్గంలో క్రియ శీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం మూడవ విడతజనసేనపార్టీ క్రియాశీలక సభ్యత్వం కోసం కావలసినవిఆధార్ కార్డ్ ,పాస్ ఫోటో, నామిని ఆధార్, 500 సభ్యత్వ రుసుము పర్మినెంట్ ఫోన్ నెంబర్ తో జనసేన పార్టీ కార్యాలయం లో సంప్రదించగలరు.

## కె.ఎ.టి లో సత్తా చాటిన శ్రీచైతన్య



తొట్టంబేడు, ఫిబ్రవరి 11, మనం న్యూస్: స్థానిక శ్రీకాళహస్తి పట్టణంలోని ధర్మరాజులస్వామి గుడి ఎదురుగా ఉన్న శ్రీచైతన్య పాఠశాల బ్రాంచ్ -3 విద్యార్థులు నాలెడ్జి అసెస్ మెంట్ టెస్టు లెవెల్ -2 (కె.ఎ.టి) లో సత్తా చాటారు. మొత్తం 100 మంది విద్యార్థులు పాల్గొనగా 46 మంది ప్రతిభ కనబరిచారు. ఇందులో నలుగురికి క్యాష్ ప్రైజ్ మరియు 40 మందికి గోల్ మెడల్స్ రావడం జరిగింది. ఈ సందర్భంగా ఎ.జి.ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ పోటీ పరీక్షలు ఏవైనా తమ విద్యార్థులు తిరుగులేని విజయాలు సాధించడం ఆనవాయితీగా మారిందని ఇలాంటివి మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.పాఠశాల ప్రిన్సిపాల్ రమణ మాట్లాడుతూ విద్యార్థులు వారి ప్రతిభతో ఎంతో మందికి ఆదర్శంగా ఉంటూ మరెన్నో విజయాలు సాధించాలని తెలిపి విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమం లో డీన్.కేదార్నాధ్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 284 జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్**



అనంతపురం, ఫిబ్రవరి,11 మనం న్యూస్ : సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 284 జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ పిలుపునిచ్చారు.. శనివారం అనంతపురం నగరం లోని రోడ్లు భవనాల అతిథి గృహంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గోడ పత్రికలను ఆయన విడుదల చేశారు.ఈ సందర్భంగా వడిత్య శంకర్ నాయక్ విలేకరులతో మాట్లాడుతూ, ప్రపంచంలో ఉన్న బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 284 జయంతి ఉత్సవాలు ఈనెల 13,14,15 తేదీలలో గుత్తి మండలం చర్లో పల్లి దగ్గర గల సేవఘడ్ లో ఘనంగా జరుగుతాయని తెలిపారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల సందర్భంగా సెలవు ప్రకటించా లన్నారు. ఇది కోట్లాదిమంది బంజారాల ఆకాంక్షయని అన్నారు. కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు మల్లికార్జున నాయక్, జిల్లా అధ్యక్షుడు సాకే ఆనంద్, గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు గోబ్రె నాయక్, గణేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా విడుదల చేసిన ఆర్డీవో తిప్పేనాయక్



ధర్మవరం. ఫిబ్రవరి 11మనం న్యూస్ : ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ను విడుదల చేయడంతో ధర్మవరం నియోజకవర్గం ఓటర్ జాబితాను శనివారం ఆర్ డి ఓ తిప్పేనాయక్ విడుదల చేశారు.మూడు గ్రాడ్యుయేట్, రెండు టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు కడప, అనంతపురం, కర్నూల్ జిల్లాలు కాగా పట్టభద్రుల విభాగం ఎమ్మెల్సీలకు కడప, అనంతపురం, కర్నూలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఆర్డీవో తిప్పే నాయక్ నియోజకవర్గంకు సంబందించిన ఓటర్ల జాబితాను విడుదల చేసి వివరాలు వెల్లడించారు. నియోజకవర్గంలోని ధర్మవరం అర్బన్, రూరల్, బత్తలపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రి మండలాలలో పట్టభద్రుల ఓటర్లు 9,506 కాగా ఉపాధ్యాయ ఓటర్లు 612 ఉన్నాయన్నారు. ఈనెల 16న నోటిఫికేషన్ వెలువడుతుందని, మార్చి 13న పోలింగ్, 16న కౌంటింగ్ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్నికల డి.టి. అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## ధ్వజారోహణంతో వేడుకగా శ్రీకపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



తిరుపతి, ఫిబ్రవరి 11, మనం న్యూస్: శ్రీకపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు శనివారం ఉదయం ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 7 గంటల నుండి ధ్వజారోహణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.అర్చకుల వేదమంత్రోచ్ఛారణ, శంఖనాదాలు, శివనామస్మరణ మధ్య ధ్వజారోహణ ఘట్టం శాస్త్రోక్తంగా జరిగింది. పంచమూర్తులైన శ్రీ సోమస్కంధమూర్తి, శ్రీ కామాక్షి అమ్మవారు, శ్రీ వినాయక స్వామి, శ్రీ చండికేశ్వరస్వామి, శ్రీ వల్లి, దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యస్వామివారి ఉత్సవమూర్తుల సమక్షంలో ఉదయం 8.54 గంటలకు మీన లగ్నంలో నంది చిత్రంతో కూడిన వస్త్రాన్ని ధ్వజపటానికి చుట్టి ధ్వజస్తంభంపైకి అధిరోహింపచేశారు. ఆలయ ప్రధానార్చకులు శ్రీమణిస్వామి, కంకణభట్టర్ శ్రీ ఉదయస్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది.

**ఏడాదికోసారి ధ్వజస్తంభానికి విశేష అభిషేకం :**

ధ్వజారోహణంలో భాగంగా మొదట ధ్వజపటం అధిరోహణ, ఆ తరువాత ధ్వజస్తంభానికి అభిషేకం, బలి, నివేదన, దీపారాధన, ఉపచారాలు నిర్వహించారు. ఏడాదికోసారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ధ్వజారోహణం రోజున మాత్రమే ధ్వజస్తంభానికి విశేషంగా అభిషేకం చేస్తారు. పెరుగు, చందనం, విభూది, పన్నీరు, పలురకాల పండ్లరసాలతో వేడుకగా ధ్వజస్తంభానికి అభిషేకం జరిగింది. దీపారాధనలో భాగంగా రథహారతి, నక్షత్రహారతి, సద్యజాతాది దీపారాధన, కుంభహారతి నిర్వహించారు. ఆ తరువాత ఛత్రం, చామరాలు, అద్దం, సూర్యచంద్రులు, వినసకర్ర ధ్వజంతో ఉపచారాలు చేశారు. అదేవిధంగా రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అథర్వణవేదాల్లోని మంత్రాలను పఠించారు. అనంతరం శ్రీ కపిలేశ్వరస్వామివారికి, శ్రీ కామాక్షి అమ్మవారికి పల్లకీ ఉత్సవం నిర్వహించారు. పల్లకీపై స్వామి, అమ్మవారు తిరుపతి పురవీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించారు. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు.

## పేదలకు ఉచిత వైద్య సేవలు..

**వాసవి క్లబ్ ఆసుపత్రి చైర్మన్ కోటి లక్ష్మీ వెంకటేశ్వర్లు**



ధర్మవరం. ఫిబ్రవరి 11, మనం న్యూస్ : పేదలకు ఉచితంగా వైద్య సేవలందిస్తే ఎంతో సంతృప్తి కలుగుతుందని స్థానిక వాసవి క్లబ్ ఆసుపత్రి చైర్మన్ కోటి లక్ష్మీ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పట్టణంలోని కాయగూరల మార్కెట్ వద్ద గల వాసవి క్లబ్ ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటి లక్ష్మీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2005 లో ఈ ఆసుపత్రిని ప్రారంభించామన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు దాదాపు లక్ష మంది రోగులకు ఉచితంగా వైద్య చికిత్సలను అందించడం జరిగిందన్నారు. రాబోవు కాలంలో వివిధ రకాల వైద్య నిపుణులతో కూడా శిబిరాలను నిర్వహిస్తామన్నారు. ఈ శిబిరంలో చర్మ వ్యాధి నిపుణులు పి. నజీర్, సర్జన్ డాక్టర్. సంజీవని లు పాల్గొని 75 మంది రోగులకు వైద్య చికిత్సలను అందించారు.ఆరోగ్య విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేసారు. అనంతరం డాక్టర్ నజీర్ ను కమిటీ సభ్యులు సత్కరి ంచారు.కార్యక్రమంలో నిర్వాహకులు రాజేష్, మనోహర్, వాసవి క్లబ్ ఆసు పత్రి కమిటీ సభ్యులు జయంతి నాగానంద, అంబటి బద్రీనాథ్, కల వల రాధాకృష్ణ, పిన్ను ప్రసాద్, దేవతా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి వేడుకలకు తరలిరండి పోస్టర్లు ఆవిష్కరణ



కురబలకోట, ఫిబ్రవరి 11, మనం న్యూస్: మండలంలోని అంగళ్ల మల్లయ్యకొండ శివరాత్రి వేడుకలకు ఊరు వాడ అందరూ హాజరుకావాలని తంబళ్లపల్లె నియోజక వర్గ వైఎస్సార్ సీపీ పార్టీ పరిశీలకులు ఇరగం సుబ్బారెడ్డి కోరారు. శనివారం ఆయన శివరాత్రి వేడుకల పోస్టర్లను ఆలయ కమిటీ చైర్మన్ కాకర్ల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శనివారం కనసానివారిపల్లెలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటలా ఈసారి కూడా కొండపై ఏర్పాట్లు సర్వం సిద్ధమయ్యాయన్నారు. జడ్పీటీసీ బైసాని జ్యోతి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ బి. దస్తగిరి మాట్లాడుతూ 15 నుండి 19 వరకు వైభవంగా వేడుకలు జరుగుతాయన్నారు. మల్లయ్యకొండ అంటేనే గొప్ప ఆధ్యాత్మిక కేంద్రమని అన్నారు. పెద్దమండ్యం రెడ్డిశేఖర్ రెడ్డి, ఎన్వి రమణారెడ్డి, డీ ఆర్ ఉమాపతి రెడ్డి, ఆర్ కె కృష్ణారెడ్డి, పీఆర్ ఓ కులదీప్ రెడ్డి, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పర సమాజం శ్రీజయ మృత్యుంజయ స్వామికి ఘన సన్మానం




బళ్ళారి, ఫిబ్రవరి 11, మనం న్యూస్: రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా ఓబీసీలకు అన్ని రంగాల్లో రిజర్వేషన్ కేటాయించాలని, రాజకీ య పార్టీలు ఉప్పార సమాజానికి విధానసభ ఎన్నికల్లో టికెట్ కేటాయించాలని, పోరాటం చేస్తున్న శ్రీ జయ మృత్యుంజయ స్వామికి, కర్ణాటక రాష్ట్ర ఉప్పార మహాసభ రాష్ట్ర, ఉపాధ్యక్షుడు, సిద్దేశ్ కుమార్ ఊళ్లూరు ఘనంగా సన్మానించారు. బెలగావి జిల్లా అరబావి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆకాంక్షి భీమశి బి హంది గుంద, సైతం ఈ సందర్భంగా స్వామీజీ చేస్తున్న ఓబీసీ పోరాటానికి మద్దతు పలికారు. అలాగే ఉప్పాడ సమాజ ప్రముఖుడు బళ్లారి జిల్లాకు చెందిన, సిద్దేశ్ కుమార్ ఈ సందర్భంగా స్వామీజీని కలిసి శాలువా కప్పి, దండ వేసి ఘనంగా సన్మానించారు. స్వామీజీ మాట్లాడుతూ, ఉప్పార సమాజం, పంచమ సాలి సమాజం, భూమి నీరు లాంటివన్నారు. ఇవి రెండు ఎప్పటికీ విడిపోవని, రాష్ట్రంలో అధిక జనాభా ఉన్న ఉప్పార సమాజానికి రాజకీయసముచిత స్థానం కల్పించేందుకు, తమ సమాజం వారిక విధానసభ ఎన్నికల్లో టికెట్లు కేటాయించాలన్నారు. రాజకీయ పార్టీలలో కొనసాగుతున్న తమ కులం నాయకులు సీట్లను దక్కించుకొని విశేష సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా స్వామీజీ సిద్దేశ్ కుమార్ కు, కండువాన కప్పి ఫల, పుష్పాలను అందించి ఆశీర్వదించారు.

## క్రికెట్ ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్



న్యూఢిల్లీ: క్రికెట్ ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్ : మినీ ఐపీఎల్‌గా పరిగణించబడే సౌతాఫ్రికా టీ20 లీగ్ ఇనాగురల్ ఎడిషన్ (2023) ఫైనల్ మ్యాచ్ వాయిదా పడింది. ఎడతెరిపి లేని వర్షం, ప్రతికూల వాతావరణం కారణంగా జొహన్స్‌బర్గ్ వేదికగా ఇవాళ (ఫిబ్రవరి 11) జరగాల్సిన మ్యాచ్‌ను రిజర్వ్ డే అయిన రేపటికి (ఫిబ్రవరి 12) వాయిదా వేస్తున్నట్లు లీగ్ కమీషనర్ గ్రేమ్ స్మిత్ అధికారికంగా ప్రకటించారు. ఫైనల్ మ్యాచ్ రేపు మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభమవుతుందని స్మిత్ వెల్ల డించారు. స్థానికి వాతావరణ శాఖ ముందస్తు సమాచారం మేరకు రేపు వర్షం కురిసే అవకాశాలు తక్కువగా ఉన్నాయని తెలుస్తోంది. కాగా, ఢిల్లీ క్యాపిటల్స్ (ఐపీఎల్) యాజమాన్యం కొనుగోలు చేసిన ప్రిటోరియా క్యాపిటల్స్.. సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యంలోని సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ ఫ్రాంచైజీలు తొట్టతొలి ఎస్ఏ20 లీగ్ ఫైనల్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. తొలి సెమీఫైనల్లో పార్ల్ రాయల్స్(రాజస్తాన్ రాయల్స్)ను మట్టికరిపించి క్యాపిటల్స్.. రెండో సెమీఫైనల్లో జోబర్గ్ సూపర్ కింగ్స్ (చెన్నై సూపర్ కింగ్స్)పై విజయం సాధించి సన్‌రైజర్స్ తుదిపోరుకు అర్హత సాధించాయి. పలు మార్పులు చేర్పుల తర్వాత సన్‌రైజర్స్, క్యాపిటల్స్ పూర్తి జట్లు ఇలా ఉన్నాయి. సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్: ఆడమ్ రొస్సింగ్టన్ (వికెట్ కీపర్), టెంబా బవుమా, జోర్డాన్ హెర్మన్, ఎయిడెన్ మార్క్రమ్ (కెప్టెన్), ట్రిస్టన్ స్టబ్స్, జోర్డన్ కాక్స్, మార్కో జన్సెన్, బ్రైడన్ కార్స్, బార్ట్‌మన్, రోల్ఫ్ వాన్ డెర్ మెర్వ్, సిసండ మగాలా, జెజె స్మట్స్, జేమ్స్ ఫుల్లర్, అయబెలేల క్వమేన్, మెసన్ క్రేన్, సరల్ ఎర్వీ, మార్కస్ ఆకెర్మెన్, జనైద్ దావూద్ ప్రిటోరియా క్యాపిటల్స్: ఫిలిప్ సాల్ట్, కుశాల్ మెండిస్, థెయునిస్ డి బ్రూన్, రిలీ రొస్సో, కొలిన్ ఇంగ్రామ్, జేమ్స్ నీషమ్, ఈథన్ బోష్, సెనూరన్ ముత్తుస్వామి, మిగేల్ ప్రిటోరియస్, ఆదిల్ రషీద్, అన్రిచ్ నోర్జ్జే, డేరిన్ డుపావిల్లోన్, జాషువ లిటిల్, విల్ జాక్స్, వేన్ పార్నెల్, క్లైడ్ ఫోర్టిన్, కెమరూన్ డెల్పోర్ట్, షాన్ ఓన్ బర్గ్, మార్కో మరియాస్, షేన్ డాడ్స్వెల్

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో

# ‘ఫైనల్’కు దగ్గరైన టీమ్ఇండియా

న్యూఢిల్లీ: ప్రతిష్ఠాత్మక బోర్డర్-గావస్కర్ ట్రోఫీని టీమ్ఇండియా ఘనంగా ఆరంభించింది. తొలి టెస్టులో ఆది నుంచే పట్టుబిగించిన రోహిత్ సేన.. ఆస్ట్రేలియాపై ఇన్నింగ్స్ 132 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించింది. ఈ విజయంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ పోరుకు భారత జట్టు మరింత దగ్గరైంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉన్న టీమిండియా గెలుపు శాతం నాగ్‌పూర్ టెస్టుకు ముందు 58.93గా ఉండగా.. నేటి విజయంతో అది 61.67 శాతానికి పెరిగింది. ఇక ఈ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న ఆసీస్ గెలుపు శాతం 75.56 నుంచి 70.83కు పడిపోయింది. గత డబ్ల్యూటీసీ ఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో ఓడి రన్నరప్‌గా నిలిచిన టీమ్ఇండియా.. ఈసారి ఫైనల్ బెర్తును ఖరారు చేసుకోవాలంటే బోర్డర్ గావస్కర్ ట్రోఫీ సిరీస్‌లోని



మిగతా మూడు మ్యాచ్‌లలో కనీసం రెండింట విజయం సాధించాలి.మరోవైపు ఈ పాయింట్ల పట్టికలో శ్రీలంక (53.33 శాతం), దక్షిణాఫ్రికా (48.72) వరుసగా మూడు, నాలుగు స్థానాల్లో ఉన్నాయి. అయితే ఈ జట్ల ‘ఫైనల్’ అవకాశాలు కూడా బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్ ఫలితంపైనే ఆధారపడి ఉన్నాయి. ఒకవేళ, ఈ సిరీస్‌లో ఆసీస్ జట్టు పుంజుకుని 2-2తో విజయం సాధించి.. అటు న్యూజిలాండ్‌తో సిరీస్‌ను శ్రీలంక 2-0తో గెలిస్తే.. భారత్ ఫైనల్ పోరుకు దూరమయ్యే అవకాశాలున్నాయి. ఇక ఇంగ్లాండ్, వెస్టిండీస్, పాకిస్థాన్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్ జట్లు ఇప్పటికే ఫైనల్ రేసు నుంచి వైదొలిగాయి.నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలి టెస్టులో టీమ్ఇండియా ఆల్రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. కెప్టెన్ రోహిత్ శర్మ శతకానికి తోడు అక్షర్ పటేల్, జడేజా మెరుపులు మెరిపించడంతో తొలి ఇన్నింగ్స్‌లో భారత జట్టు 400 పరుగులు చేసింది. అంతకుముందు భారత స్పిన్నర్ల ధాటికి ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 177 పరుగులు చేయగా.. రెండో ఇన్నింగ్స్‌లో 91 పరుగులకే కుప్పకూలింది. దీంతో ఇన్నింగ్స్ 132 పరుగుల తేడాతో రోహిత్ సేన విజయం సాధించి సిరీస్‌లో 1-0తో ఆధిక్యంతో నిలిచింది.

## టీమ్ఇండియాలో ‘ఆర్ఆర్ఆర్’..

## సచిన్ చెప్పిన ఆ ముగ్గురూ ఎవరంటే..



న్యూఢిల్లీ: బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భాగంగా నాగ్‌పూర్‌లో జరిగిన తొలి టెస్టులో ఆల్రౌండ్ ప్రదర్శనతో టీమ్ఇండియా అదరగొట్టింది. ఇన్నింగ్స్ 132 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. బ్యాటర్లు విజృంభించడంతో తొలి ఇన్నింగ్స్‌లో 400 పరుగులు చేసిన రోహిత్ సేన.. అంతకుముందు స్పిన్నర్ల మాయాజాలంతో ఆసీస్‌ను177 పరుగులకే కుప్ప కూల్చింది. ఈ నేపథ్యంలో దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ టీమ్ఇండియాను మెచ్చుకుంటూ ట్వీట్ చేశాడు. భారత జట్టులో ‘ఆర్ఆర్ఆర్’ ఉన్నారంటూ కొనియాడాడు. ఇంతకీ సచిన్ పేర్కొన్న ఆ ముగ్గురు ఆటగాళ్లు ఎవరంటే..‘కెప్టెన్ రోహిత్ శర్మ, ఆల్రౌండర్లు రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్ తొలి టెస్టులో భారత ఆధిక్యానికి బాటలు వేశారు. రోహిత్ సెంచరీతో ముందుండి నడిపించగా.. అశ్విన్, జడేజా కీలకమైన బ్రేక్‌త్రూ అందించారు’ అని సచిన్ పేర్కొన్నాడు. ఇక తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్‌ను తక్కువ పరుగులకే కట్టడి చేయడంలో స్పిన్నర్లు జడేజా, అశ్విన్ కీలక పాత్ర పోషించారు. జడేజా 5 వికెట్లు తీయడమే కాకుండా.. బ్యాట్‌తోనూ (70 పరుగులు) రాణించాడు. అశ్విన్ మూడు వికెట్లు తీశాడు. ఇక సారథి రోహిత్ శర్మ (120; 212 బంతుల్లో) కెప్టెన్‌గా తొలి టెస్టు శతకంతో చెలరేగాడు. ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో అశ్విన్ 5 వికెట్లు పడగొట్టగా.. జడేజా రెండు వికెట్లు తీశాడు.

## పాక్‌తో కీలకపోరు..

## భారత స్టార్ ఓపెనర్ దూరం



న్యూఢిల్లీ: సౌతాఫ్రికా వేదికగా మహిళల టీ20 వరల్డ్ కప్ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఆదివారం గ్రూప్-బీలో బిగ్‌ఫైట్ జరగనుంది. చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్తాన్‌లు తలపడ నున్నాయి. మెగాటోర్నీలో మ్యాచ్ కావడంతో ఇరుజట్లు మ్యాచ్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. అయితే మ్యాచ్‌కు ముందే భారత్‌కు బిగ్ షాక్ తగిలింది. వేలికి గాయంతో స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన మ్యాచ్ ఆడడం లేదని సమాచారం. ‘‘ప్రాక్టీస్ మ్యాచ్ సందర్భంగా మంధాన గాయపడింది. అయితే.. ఆమె మొత్తానికే వరల్డ్ కప్ టోర్నీకి దూరం కానుందా? అనేది ఇప్పుడే చెప్పలేం. అయితే.. పాకిస్థాన్ మ్యాచ్‌కు మాత్రం తాను అందుబాటులో ఉండదు’’ అని బీసీసీఐ తెలిపింది. గ్రూప్-బీలో ఉన్న పాకిస్థాన్, భారత్ ఆదివారం (ఫిబ్రవరి 12న) వరల్డ్ కప్ తొలి పోరులో తలపడనున్నాయి. ఓపెనర్‌గా శుభారంభం అందించే మంధాన తొలి మ్యాచ్ ఆడకపోవడం భారత్‌ను కలవర పెడుతోంది. అయితే వెస్టిండీస్‌తో ఫిబ్రవరి 15న జరిగే మ్యాచ్‌కు మంధాన అందుబాటులో ఉండనుందని తెలుస్తోంది. ఆస్ట్రేలియాతో సోమవారం జరిగిన వామప్ మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తుండగా మంధాన గాయపడింది. ఆమె ఎడమచేతి మధ్య వేలికి గాయం అయింది. దాంతో, బంగ్లాదేశ్‌తో బుధవారం జరిగిన రెండో వామప్ మ్యాచ్‌కు మంధాన దూరమైంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కూడా ఫిట్‌నెస్ సమస్య ఎదుర్కొంటోంది. ఈమధ్యే దక్షిణాఫ్రికాలో జరిగిన ట్రై సిరీస్ ఫైనల్లో హర్మన్‌ప్రీత్ భుజానికి గాయం అయింది. అయితే.. ‘‘నా శరీరం ఇప్పుడు బాగానే ఉంది. విశ్రాంతి తీసుకోవడం వల్ల ఇబ్బందిగా అనిపించడం’’ లేదు అని హర్మన్ తెలిపింది.

## అశ్విన్ మాయాజాలం..

## టీమ్ఇండియాకు ఇన్నింగ్స్ విజయం



నాగ్‌పూర్: బోర్డర్- గావ స్కర్ ట్రోఫీలో టీమ్ ఇండియాకు అదిరే ఆరంభం లభించింది. నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఆసీస్‌పై భారత్ ఇన్నింగ్స్ 132 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. 321/7 (తొలి ఇన్నింగ్స్) ఓవర్‌నైట్ స్కోరుతో మూడో రోజు ఆటను ప్రారంభించిన భారత్.. మరో 79 పరుగులు జోడించి 400 పరుగులకు ఆలౌటైంది. ఈ క్రమంలో 223 పరుగుల ఆధిక్యాన్ని సంపాదించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన కంగారుల జట్టు భారత స్పిన్నర్ల ధాటికి 91 పరుగులకే తోకముడిచింది. తొలి ఇన్నింగ్స్‌లో (3/42)తో ఆకట్టుకున్న అశ్విన్.. రెండో ఇన్నింగ్స్‌లో (5/37).. తన స్పిన్ మాయాజాలంతో ఆసీస్ బ్యాటర్లను ఉక్కిరిబిక్కిరి చేశాడు. మొదటి ఇన్నింగ్స్‌లో (5/47)తో అదరగొట్టిన జడేజా.. రెండో ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో భారత స్పిన్నర్లు 16 వికెట్లు పడగొట్టారు.

## రవీంద్ర జడేజాకు జరిమానా



నాగ్‌పూర్: టీమ్ఇండియా ఆల్రౌండర్ రవీంద్ర జడేజాకు ఐసీసీ జరిమానా విధించింది. బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆసీస్‌తో జరిగిన తొలి టెస్టులో జడేజా ఐసీసీ ప్రవర్తనా నియమావళిని ఉల్లఘించినందుకు అతడికి మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించడంతో పాటు ఒక పాయింట్‌ను డీమెరిట్ చేశారు. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో జడ్డూ అంపైర్ అనుమతి లేకుండా తన ఎడమ చూపుడు వేలుపై ఉన్న వాపు తగ్గేందుకు అయింట్‌మెంట్ రాసుకున్నాడు. అయితే, మొదట్లో ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. బాల్ ట్యాంపరింగ్ కోసం జడేజా ఇలా చేసి ఉంటాడని కొంతమంది అనుమానం వ్యక్తం చేశారు. వేలికి ఉన్న వాపు కోసం అయింట్‌మెంట్‌ని రాసుకున్నాడని భారత జట్టు యాజమాన్యం స్పష్టతనిచ్చింది. దీనిపై విచారణ చేసిన మ్యాచ్ రిఫరీ.. అయింట్‌మెంట్‌ని చేతి వేలి ఉన్న వాపు తగ్గేందుకు ఉపయోగించాడని, బంతి ఆకారాన్ని (బాల్ ట్యాంపరింగ్) మార్చడానికి ప్రయత్నించలేదని నిర్ధారణకు వచ్చారు. తొలి టెస్టులో జడేజా ఆల్రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. అతడు మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టడంతోపాటు 70 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లు పడగొట్టాడు.

## ఆదిపురుష్‌కి కొత్త కష్టం..

## ఓవర్సీస్‌లో కష్టమే..



బాహుబలి సినిమాతో పాన్ ఇండియా హీరోగా ఎదిగిన ప్రభాస్ ఏ సమయంలో ఆది పురుష్ సినిమాని ఒప్పుకున్నాడో తెలియదు కానీ అప్పటినుంచి ఈ మూవీకి అన్ని కష్టాలే.వందల కోట్ల బడ్జెట్ పెట్టినా సరిగ్గా రాని విజువల్ ఎఫెక్ట్స్, ప్రభాస్ లుక్‌పైన నెగటివ్ కామెంట్స్, సైఫ్ అలీ ఖాన్ లుక్‌పైన ట్రోలింగ్ ఇలా ఒకటేంటి ఆది పురుష్ విషయంలో ఎన్నో జరిగాయి. ప్రభాస్ అభిమానులు కూడా డిజప్పాయింట్ అయ్యి సోషల్ మీడియాలో కామెంట్స్ చెయ్యడంతో మేకర్స్ ఆది పురుష్ రిలీజ్ డేట్‌ని వాయిదా వేసి రిపేర్లు చేసే పనిలో పడ్డారు. రిపేర్లు అయిపోతున్నాయి.. జూలై 16న మా సినిమాని విడుదల చేస్తున్నాం అని మేకర్స్ ఇటివలే అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. ఈసారి అయినా ఆదిపురుష్ చెప్పిన డేట్, క్వాలిటీ కంటెంట్‌తో రిలీజ్ అవుతుందా అని ప్రభాస్ ఫాన్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. ఇలాంటి సమయంలో ప్రభాస్ సినిమాకి కొత్త కష్టం వచ్చి పడింది. పాన్ వరల్డ్ అంత పెద్దగా ఉన్న ఆ కష్టం పేరు ‘ది ఫ్లాష్’. డీసీ కామిక్స్ నుంచి వస్తున్న ఈ మూవీపై హాలీవుడ్ సినీ అభిమానుల్లో మంచి ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి. ది ఫ్లాష్ మూవీ డిస్నీకి మంచి కలెక్షన్స్ తెస్తుంది అనే హోప్‌లో సూపర్ హీరో ఫిల్మ్ లవర్స్ ఉన్నారు. త్వరలో ట్రైలర్ రిలీజ్ అవ్వనున్న ది ఫ్లాష్ మూవీని కూడా మేకర్స్ జూలై 16న విడుదల చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. ఆది పురుష్ రిలీజ్ అయ్యే రోజునే ది ఫ్లాష్ కూడా రిలీజ్ అవుతుంది అంటే బాక్సాఫీస్ దగ్గర మంచి క్లాష్ చూసే ఛాన్స్ ఉంది. ఓవర్సీస్ లో ది ఫ్లాష్ సినిమా కారణంగా ప్రభాస్ మూవీకి కష్టాలు తప్పేలా లేవు. ఇండియాలో కూడా ఆది పురుష్ సినిమాకి అ సెంటర్స్‌లో ది ఫ్లాష్ మూవీ నుంచి గట్టి పోటీ ఎదురయ్యే అవకాశం ఉంది. ప్రభాస్ సినిమా వస్తుంది అంటే ఇండియాలో ఇంకో పెద్ద సినిమా రిలీజ్ అయ్యే సాహసం చెయ్యదు కాబట్టి ఈసారి ప్రభాస్ వార్ హాలీవుడ్ సినిమాతో జరగనుంది. మరి ఈ బాక్సాఫీస్ వార్‌లో ఎవరు గెలుస్తారో చూడాలి.

మనం సినిమా

## మంచుకొండల్లో అగ్నిపర్వతం..



విక్రమ్ సినిమాతో పాన్ ఇండి యా బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేశాడు లోకేష్ కనగరాజ్. కమల్, కార్తీ, సూర్య, ఫాహాద్, సేతుపతిలని ఒక సినిమాలోకి తెచ్చి ఒక యూనివర్స్‌ని క్రియేట్ చేశాడు లోకేష్. ఇండియాలోనే హైయెస్ట్ డిమాండ్ ఉన్న ఈ లోకేష్ సినిమాటిక్ యూనివర్స్‌లోకి దళపతి విజయ్ చేరుతున్నాడు అనే వార్తాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఇందుకు కారణం లోకేష్, దళపతి విజయ్‌తో సినిమా మొదలుపెట్టడమే. మాస్టర్ కాంబినేషన్‌ని రిపీట్ చేస్తూ లోకేష్ కనగరాజ్ విజయ్‌తో సినిమా చేస్తున్నాడు. దళపతి 67 అనే వర్కింగ్ టైటిల్‌తో సెట్స్‌పైకి వెళ్లిన ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రస్తుతం కాశ్మీర్‌లో జరుగుతుంది. కాశ్మీర్ షెడ్యూల్ కూడా అయిపోకుండానే దళపతి 67 సినిమాకి సంబంధించిన అనౌన్స్‌మెంట్ వీడియోని మేకర్స్ రిలీజ్ చేసి నేషనల్ వైడ్ హాట్ టాపిక్ అయ్యారు. ఇందులో దళపతి 67 సినిమాకి లియో అనే టైటిల్‌ని ఫిక్స్ చేస్తున్నట్లు అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. ఇప్పుడు లియో షూటింగ్ స్పాట్ నుంచి క్యాంప్ ఫైర్‌ని పెట్టుకోని కాస్ట్ అండ్ క్రూ ఎంజాయ్ చేస్తున్న మరో ఫోటోని రిలీజ్ చేసి సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నారు. ఈ ఫోటోలో విజయ్, లోకేష్‌తో పాటు గౌతమ్ వాసుదేవ్ మీనన్ కూడా ఉన్నాడు. ప్రస్తుతం ట్విట్టర్ లో ఈ ఫోటో ట్రెండ్ అవుతుంది. 2020 ఫిబ్రవరి 10న మాస్టర్ సినిమా సెట్స్ నుంచి విజయ్ ఒక ఫోటో పోస్ట్ చేశాడు. సరిగ్గా మూడేళ్ల తర్వాత మళ్లీ విజయ్-లోకేష్‌తో కలిసి సినిమా చేస్తూ అదే ఫిబ్రవరి 10న ఫోటో బయటకి వదిలారు. ఇదిలా ఉంటే విజయ్‌తో లోకేష్ చేస్తున్న లియో మూవీ లోకేష్ కనగరాజ్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా ఉంటుందా? లేక ఇది కూడా మాస్టర్ తరహాలో స్టాండ్ అలోన్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతుందా అనేది చూడాలి.

# అందరికీ అభిమానులు ఉంటారు..

# పవన్‌కు భక్తులున్నారు: చిరంజీవి



సినీ నటులు అందరికీ అభిమానులు ఉంటారని, కానీ, తన సోదరుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు భక్తులు ఉన్నారని అగ్ర కథానాయకుడు చిరంజీవి అన్నారు. ప్రముఖ గాయని స్మిత వ్యాఖ్యాతగా వ్యవహరిస్తోన్న ‘నిజం’ కార్యక్రమంలో పాల్గొన్న చిరు పలు విశేషాలను పంచుకున్నారు.నటుడిగా, రాజకీయనాయకుడిగా పవన్ మీకెలా ఇష్టం? అని ప్రశ్నించగా, ‘‘పవన్‌కల్యాణ్ సహజ శైలిని బట్టి చూస్తే రాజకీయ నాయకుడిగానే నాకు ఇష్టం. బాధలకు స్పందించే తీరు, సాయం చేయాలన్న గుణం చిన్నప్పటి నుంచే అతనిలో ఉంది. ఒకానొక సందర్భంలో నక్సల్స్‌లోకి వెళ్లిపోతాడేమోననిపించింది. తుపాకులతో ఆడుకునేవాడు. నేను సింగపూర్ షూటింగ్స్‌కు వెళ్లేటప్పుడు ‘అక్కడి నుంచి ఏం తీసుకురాను’ అని అడిగితే, ‘ఇక్కడ మంచి గన్స్ దొరకడం లేదు. అక్కడి నుంచి తీసుకురా అన్నయ్యా’ అని చెప్పేవాడు. డమ్మీ గన్స్ అయినా, అవి సెమీ ఆటోమేటిక్. ఆ తుపాకులు పట్టుకుని తిరుగుతుంటే రైల్వేస్టేషన్‌లో ఆపేశారు. డమ్మీ తుపాకులని తెలిసి వదిలేశారు. అతడికి ఉన్న కల్ట్ ఇమేజ్ పూర్తిగా భిన్నమైనది. అందరికీ అభిమానులు ఉంటారు. పవన్‌కు భక్తులున్నారు’ అని చెప్పుకొచ్చారు. ఇక తనతో కలిసి నటించిన హీరోయిన్స్‌లో ఫేవరెట్ ఎవరు? అని అడగ్గా, రాధ, రాధిక, విజయశాంతి, శ్రీదేవి పేర్లను చెప్పారు. ‘‘ప్రతి ఒక్కరికీ వారికి సొంతమైన క్వాలిటీ ఉంది. అందుకే ఒకరి పేరు చెప్పమంటే చెప్పలేకపోతున్నా. సహజంగా నటిస్తూ, చెప్పింది చెప్పినట్లు చేసుకుంటూ వెళ్లే తత్వం రాధికకు ఉంది. డ్యాన్స్‌లో రాధ బెస్ట్. నువ్వా-నేనా అన్నట్లు చేస్తారు. ఆ విషయంలో గట్టి పోటీ ఇచ్చేవారు. ఇక విజయశాంతి సినిమాలో పాత్ర కోసం తనని తాను మలుచుకుంటారు. తెరపై మరింత పవర్‌ఫుల్‌గా కనిపించేలా నటిస్తారు. అంతేకాదు, ఏ పాత్రనైనా సులభంగా చేయగలరు. వీళ్లందరినీ పక్కన పెడితే, శ్రీదేవి డ్యాన్స్ చూస్తే వావ్ అనాల్సిందే. ఇతర హీరోయిన్స్‌తో పోలిస్తే శ్రీదేవితో కలిసి నటించడాన్ని నేను ఎక్కువ ఆస్వాదించా’’ అని చిరంజీవి చెప్పుకొచ్చారు.

### ఆయన ప్రకాశ్ రాజ్ కాదు.. అంధకార్ రాజ్..

## దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి



విలక్షణ నటుడు ప్రకాశ్‌రాజ్‌పై ‘ది కశ్మీర్ ఫైల్స్’ దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి మండిపడ్డారు. ఆయన ప్రకాశ్రాజ్ కాదని, ‘అంధకార్ రాజ్’అంటూ తీవ్రంగా స్పందించారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. వివేక్ తెరకెక్కించిన ‘ది కశ్మీర్ ఫైల్స్’ చెత్త సినిమా అంటూ ఇటీవల నటుడు ప్రకాశ్ రాజ్ తీవ్ర విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. ఆ చిత్ర దర్శకుడికి భాస్కర్ అవార్డు కూడా రాదని విమర్శించారు. ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలపై మండిపడటమే కాదు, ఆయనను అర్బన్ నక్సల్ అంటూ విమర్శించారు. ‘‘ది కశ్మీర్ ఫైల్స్ అనే చిన్న సినిమా కొందరు ‘అర్బన్ నక్సల్స్’ను రాత్రిపూట కూడా నిద్రపోనీయడం లేదు. ఏడాది అయినా కూడా ఆ సినిమా వాళ్లు మర్చిపోలేకపోతున్నారు. అవన్నీ మొరిగే కుక్కలు. మిస్టర్ అంధకార్ రాజ్ భాస్కర్ అవార్డులన్నీ మీకే వస్తుంటే ఇక మాకు అవకాశం ఎక్కడ ఉంటుంది’’ అంటూ ఘాటూగా స్పందించారు. ఇటీవల కేరళలో నిర్వహించిన ‘మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ ఇన్ కేరళ’ కార్యక్రమంలో పాల్గొన్న ప్రకాశ్‌రాజ్ మాట్లాడుతూ ‘‘ది కశ్మీర్ ఫైల్స్’ ఒక చెత్త సినిమా. దాన్ని ఎవరు నిర్మించారో మాకు తెలుసు. సిగ్గులేనితనం. ఇంటర్నేషనల్ జ్యూరీ కూడా ఈ చిత్రాన్ని అస్సలు పట్టించుకోలేదు. ఇంత జరిగినా వాళ్లకు ఇంకా సిగ్గురాలేదు. ఆ చిత్ర దర్శకుడు ఇప్పటికీ.. ‘‘నాకు ఎందుకు ఆస్కార్ రాలేదు?’’ అని మాట్లాడుతున్నాడు. అతడికి ఆస్కార్ కాదు కదా.. భాస్కర్ కూడా రాదు. ఇలాంటి ప్రచార చిత్రాలు తీయడానికి కొంతమంది రూ.2000 కోట్లు పెట్టుబడి పెడుతున్నారని తెలిసిన వాళ్లు చెప్పారు’’ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.కశ్మీర్ పం డిట్‌లపై జరిగిన అకృత్యాల నేపథ్యంలో వివేక్ అగ్నిహోత్రి ‘ది కశ్మీర్ ఫైల్స్’ చిత్రాన్ని తెరకెక్కించారు. గతేడాది మార్చి నెలలో విడుదలైన ఈ సినిమా అంతటా మంచి టాక్ సొంతం చేసుకుంది. అనుపమ్ ఖేర్, దర్శన్ కుమార్, మిథున్ చక్రవర్తి, పల్లవి జోషీ తదితరులు కీలక పాత్ర పోషించారు.

## ఆ సీన్లు చూపించి ఉంటే.. ‘18 పేజెస్’ అత్యద్భుతంగా ఉండేది

### ప్రముఖ సినీ రచయిత పరుచూరి

నిఖిల్-అనుపమ పరమేశ్వరన్ నటించిన ‘18 పేజెస్’పై తన అభిప్రాయాన్ని వెల్లడించారు ప్రముఖ సినీ రచయిత పరుచూరి గోపాలకృష్ణ. ఈ సినిమా ఫస్టాఫ్ అద్భుతంగా ఉందని తెలిపారు. సెకండాఫ్‌లో కొన్ని మార్పులు చేసి ఉంటే ఇంకా బాగుండేదని అన్నారు.‘‘18 పేజెస్.. టైటిల్ విన్నప్పుడు కాస్త కొత్తగా అనిపించింది. దీని అర్థం ఒక అమ్మాయి రాసుకున్న డైరీలోని 18 పేజీలు అనే విషయం సినిమా చూసేదాకా ప్రేక్షకులకు తెలియదు. ‘ఏ ఫ్రెండ్ ఇన్ నీడ్ ఈజ్ ఏ ఫ్రెండ్ ఇన్ డీడ్’ అనే అంశాన్ని ఈ సినిమాతో మరోసారి తెలియజేశారు దర్శకుడు. ఒక వ్యక్తికి తన ఊహా సుందరి కళ్ల ముందు కనపడితే ఎలా ఉంటుంది అనేది ఈ సినిమా కథాబీజం’’‘‘దర్శకుడు సూర్యప్రతాప్ దీన్ని ఛాలెంజింగ్ తెరకెక్కించారు. ఒక అమ్మాయి వల్ల మోసపోయిన హీరో.. అదే సమయంలో నందిని(అనుపమ పరమేశ్వరన్) అనే అమ్మాయి రాసిన డైరీ చదవడం.. చూడకుండానే ఆమెతో ప్రేమలో పడటం అనే అంశాలతో ఫస్టాఫ్ చూడచక్కగా తెరకెక్కించారు. ఫస్టాఫ్ అని చెబుతున్నందుకు క్షమించాలి. ప్రథమార్థంలో ప్రేమను చూపించి.. ద్వితీయార్థానికి వచ్చేసరికి సాంఘిక కోణంలో సినిమాని చూపించారు. అయితే, ప్రీ క్లైమాక్స్, హీరో, హీరోయిన్స్ ఎప్పుడు? ఎక్కడ కలిశారు? అనే సీన్స్‌ను మరి ఇంకాస్త



వివరణాత్మకంగా చూపించి ఉంటే సినిమా అత్యద్భుతంగా ఉండేది. ఇదే విషయాన్ని దర్శకుడితోనూ చెప్పాను. సమయం లేకపోవడం వల్ల కొన్ని సీన్స్‌ను తొలగించినట్లు ఆయన తెలిపారు. ఒకవేళ అలా కాకుండా ఉండి ఉంటే బాగుండేది’’ అని పరుచూరి గోపాలకృష్ణ పేర్కొన్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidu pet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.